LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ఎడిటర్: చిలకమర్రి రంరెడ్డి

ద్విభాషా దినపత్రిక

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ :, తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,232 | పేజీలు -12 | గురువారం - 17 - సెప్టెంబర్ - 2026 | వెల రూ.2/-

## లొంగేది లేదు.. సుప్రీం లీడర్ బతికే ఉన్నారు

- అమెరికా, ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తేల్చిచెప్పారు.
- అదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ బతికే ఉన్నారని, ఆయన తన విధులను కొనసాగిస్తున్నారని సంచలన ప్రకటన చేశారు.



అమెరికా, ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు తలొగ్గే ప్రసక్తే లేదని ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తేల్చిచెప్పారు. అదే సమయంలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ బతికే ఉన్నారని, మిగతా 2లో

## రూ. 12,300 కోట్ల సీఎం విజయ్ డీల్ : 9 వేల ఉద్యోగాలు

- తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ బ్రిటన్ పర్యటన: రూ. 12,300 కోట్ల పెట్టుబడులు
- తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పర్యటనలో భాగంగా నాలుగు కీలక పెట్టుబడి ఒప్పందాలపై సంతకం చేశారు.




చెన్నై: తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే) పర్యటనలో భాగంగా నాలుగు కీలక పెట్టుబడి ఒప్పందాలపై సంతకం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ సమాచారం ప్రకారం, ఈ ఒప్పందాల విలువ దాదాపు మిగతా 2లో

### చిన్న శ్రీను రాకతో ఉత్తరాంధ్రలో

## టీడీపీ మరింత బలపడింది




- ఇటీవల టీడీపీలో చేరిన బొత్స మేనల్లుడు చిన్న శ్రీను
- మంత్రి కొండపల్లిని మర్యాదపూర్వకంగా కలిసిన శ్రీను
- స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ గెలుపే లక్ష్యంగా పని చేస్తానన్న శ్రీను
- వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) చేరికతో ఉత్తరాంధ్ర జిల్లాలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరిందని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

వైసీపీ సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మేనల్లుడు మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) చేరికతో ఉత్తరాంధ్ర జిల్లాలో తెలుగుదేశం పార్టీకి మరింత బలం చేకూరిందని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ స్పష్టం చేశారు. కొండపల్లిని మజ్జి శ్రీనివాసరావు ఈరోజు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గంటేడ శ్రీదేవి, ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు సాదర స్వాగతం పలికారు. మిగతా 2లో

### ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌తో సీఎం రేవంత్ భేటీ..

## మూసీపై కీలక చర్చలు

**మూసీ నది పునరుజ్జీవం కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం**

- అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
- మంగళవారం తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు.
- 'మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది.
- అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం.
- అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది' అని తెలిపారు.
- మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు.
- మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారు.



అగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎతో సీఎం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. 'మా వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో అగా ఖాన్ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది. అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే మా శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నాం. అగా ఖాన్ ఫౌండేషన్ కుతుబ్ షాహీ టూంబ్స్‌ను పునరుద్ధరించింది' అని తెలిపారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నట్లు తెలిపారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని సీఎం అన్నారు. ప్రస్తుతం ఉన్న మిగతా 2లో

## 22ఏ భూముల సమస్య తీవ్ర రూపం దాల్చింది



- లక్షలాది మంది ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక ఇబ్బంది పడుతున్నారన్న రఘునందన్ రావు
- అసెంబ్లీలో మంత్రి పొంగులేటి సమాధానం దాటవేశారని విమర్శ
- కాంగ్రెస్ ప్రభుత్వం బురద చల్లే రాజకీయాలు చేస్తోందని మండిపాటు

తెలంగాణలో 22ఏ నిషేధిత జాబితా భూముల సమస్య తీవ్ర రూపం దాల్చిందని, దీనివల్ల లక్షలాది మంది సామాన్య ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మెదక్ బీజేపీ ఎంపీ రఘునందన్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మిగతా 2లో

### డీఎస్సీ అక్రమాలపై చంద్రబాబుకు

## వైఎస్ జగన్ మరోసారి ప్రశ్నలు

**దేశ భవిష్యత్తును నిర్మించేది ఇంజనీర్లే: వైఎస్ జగన్**

- ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లందరికీ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.
- ఇంజనీరింగ్ అంటే కేవలం భవనాలు, రహదారులు, వంతెనలు నిర్మించడం మాత్రమే కాదని.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ దేశ భవిష్యత్తును నిర్మించడమని అన్నారాయన.



ఇంజనీర్స్ డే సందర్భంగా ఇంజనీర్లందరికీ వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇంజనీరింగ్ అంటే కేవలం భవనాలు, రహదారులు, మిగతా 2లో

## నా పీఆర్‌ఓ, పీఏపై 15 మంది గూండాలు దాడి చేశారు



కాంగ్రెస్ కార్యకర్తల కంటే ఎక్కువ చేస్తున్నారు..

పోలీసులపై కేటీఆర్ ఫైర్

సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ముసుగులు ధరించిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారన్న కేటీఆర్

పీఎస్ బయట, లోపల ఉన్న సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని డిమాండ్

హైదరాబాద్ లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్‌ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై మిగతా 2లో

### ఈ అద్భుత విజయం ఆంధ్రప్రదేశ్ క్రీడా ఖ్యాతిని

## ప్రపంచస్థాయికి తీసుకెళ్లింది

**దేశ కీర్తిని మరింత పెంచాలి**

- జర్మనీ నుంచి స్విట్జర్లాండ్ వరకూ విస్తరించిన బోడెన్సీ సరస్సులో ఏకంగా 12 కిలోమీటర్ల దూరాన్ని వెట్‌సూట్ లేకుండా ఈదుతూ ప్రపంచ రికార్డు సృష్టించారు.
- ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన పారా స్విమ్మర్‌గా అనితర సాధ్యమైన రికార్డును నమోదు చేసిన గణేష్ మాస్టర్‌కు ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు.



పారా స్విమ్మింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన బలగ గణేష్ మాస్టర్ అరుదైన ఘనత సాధించారు. జర్మనీ నుంచి స్విట్జర్లాండ్ వరకూ విస్తరించిన బోడెన్సీ సరస్సులో ఏకంగా 12 కిలోమీటర్ల దూరాన్ని వెట్‌సూట్ లేకుండా ఈదుతూ ప్రపంచ రికార్డు సృష్టించారు. ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన పారా స్విమ్మర్‌గా అనితర సాధ్యమైన రికార్డును నమోదు చేసిన గణేష్ మాస్టర్‌కు మిగతా 2లో

## దేశ నిర్మాణంలో ఆయన సేవలు చిరస్మరణీయం



- సర్ ఎం. విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఘన నివాళి
- విశ్వేశ్వరయ్య జీవితం స్ఫూర్తిదాయకం
- ఇంజినీర్ల సేవలు దేశ ప్రగతికి కీలకం
- మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్

భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి మిగతా 2లో

### ప్రభుత్వంపై బురద జల్లేందుకు

## అభ్యర్థులను రెచ్చగొడుతున్నాయి

**జీవో నెం.9 మార్గదర్శకాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

- ప్రైవేటు కోచింగ్ సెంటర్లపై చంద్రబాబు సీరియస్
- నిరుద్యోగులకు గుడ్ న్యూస్.. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో సర్కార్ కీలక నిర్ణయం
- రాజకీయ ప్రయోజనాల కోసమేనని ప్రభుత్వ నిర్ధారణ
- జీవో నెం.9 నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని వెల్లడి
- రాజకీయ కుట్రల్లో భాగస్వాములను చేస్తే సహించేది లేదని స్పష్టీకరణ
- పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.
- ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను ఆందోళనలకు ఉసిగొల్పుతున్నారని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది.



పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను ప్రభుత్వానికి వ్యతిరేకంగా రెచ్చగొడుతున్న ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ప్రభుత్వంపై బురదజల్లే లక్ష్యంతో విద్యార్థులను ఆందోళనలకు ఉసిగొల్పుతున్నారని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ మేరకు నిబంధనలకు మిగతా 2లో

## మాజీ మంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం



- ఏపీ రాజకీయాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మాజీ మంత్రి ఆళ్ల నాని(57) గుండెపోటుతో మంగళవారం విశాఖ నివాసంలో కన్నుమూశారు.
- ఏలూరు నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా నెగ్గిన ఆయన.. వైఎస్సార్‌సీపీ హయాంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా పని చేసిన సంగతి తెలిసిందే.

ఏపీ రాజకీయాల్లో తీవ్ర విషాదం నెలకొంది. మాజీ మంత్రి ఆళ్ల నాని(57) గుండెపోటుతో మంగళవారం మిగతా 2లో

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
www.localguidenews.com

జనరల్ న్యూస్

గురువారం -17 - సెప్టెంబర్ - 2026

## లొంగేది లేదు.. సుప్రీం లీడర్ బతికే ఉన్నారు

ఆయన తన విధులను కొనసాగిస్తున్నారని సంచలన ప్రకటన చేశారు. ఖమేనీ ఆచూకీపై వస్తున్న ఊహాగానాలన్నీ అమెరికా, ఇజ్రాయెల్ సృష్టిస్తున్న సమాచార యుద్ధంలో భాగమేనని ఆరోపించారు. ప్రస్తుతం భారత్‌లో జరుగుతున్న బ్రిక్స్ సదస్సుకు హాజరైన పెజెష్కియాన్.. ప్రత్యేక ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి.'దేవుడి దయవల్ల మా సుప్రీం లీడర్ బతికే ఉన్నారు. ఆయన తన విధులను కొనసాగిస్తున్నారు' అని పెజెష్కియాన్ స్పష్టం చేశారు. అయితే, మొజ్తబా ఖమేనీ ప్రస్తుతం ఎక్కడ ఉన్నారన్న విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. ఆరు నెలల క్రితం అమెరికా-ఇజ్రాయెల్ వైమానిక దాడుల్లో గాయపడినప్పటి నుంచి ఖమేనీ బహిరంగంగా కనిపించకపోవడంతో ఆయన ఆరోగ్యం, పాలనా సామర్థ్యంపై తీవ్ర ఊహాగానాలు మొదలయ్యాయి. ఆ తండ్రి, మాజీ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ ఆ దాడుల్లో మరణించిన తర్వాత కూడా మొజ్తబా ఖమేనీ బహిరంగ కార్యక్రమాలకు దూరంగా ఉండటం ఈ అనుమానాలకు మరింత కారణమైంది.అయితే, ఖమేనీ ఎక్కడున్నారో గుర్తించలేకపోవడంతో అమెరికా, ఇజ్రాయెల్ ఆయనపై ఊహాగానాలు వ్యాప్తి చేస్తున్నాయని పెజెష్కియాన్ ఆరోపించారు. ఇరాన్ నాయకులు, సైనిక కమాండర్లు, శాస్త్రవేత్తలు లక్ష్యంగా చేసుకుని దాడులు జరిగాయని.. అందుకే సుప్రీం లీడర్ ఖమేనీ భద్రతా కారణాలతో గోప్యంగా ఉంచుతున్నామని తెలిపారు. ఇరాన్‌లో తుది నిర్ణయాధికారం మాత్రం సుప్రీం లీడర్‌దేనని స్పష్టం చేశారు. మరోవైపు అమెరికా, ఇజ్రాయెల్ ఒత్తిళ్లకు ఇరాన్ ఎట్టి పరిస్థితుల్లోనూ లొంగిపోదని పెజెష్కియాన్ స్పష్టం చేశారు. ఇరాన్ సైనిక బలగాలను ఎదుర్కొనే బదులు పౌర మౌలిక వసతులు, ఆహార సరఫరాలు, ప్రజల జీవనోపాధులపై దాడులు చేస్తున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ప్రజలను బెదిరించి ఇరాన్‌ను లొంగదీసుకోలేరని, తమ దేశం ఎప్పటికీ లొంగిపోదని ఎక్స్ వేదికగా తేల్చిచెప్పారు.ఇరాన్ అణు కార్యక్రమంపై అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న ఆరోపణలను కూడా పెజెష్కియాన్ కొట్టిపారేశారు. తమ అణు కార్యక్రమం అంతర్జాతీయ నిబంధనలకు అనుగుణంగానే సాగిందని, అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందం (ఎన్‌పీటీ) పరిధిలోనే పనిచేస్తున్నామని చెప్పారు. ఇరాన్ అణు కార్యకలాపాలను అంతర్జాతీయ సంస్థల నిరంతర పర్యవేక్షించాయని పేర్కొన్నారు. అణ్వాయుధాల కోసం ప్రయత్నిస్తున్నామన్న ఆరోపణలకు ఆధారాలు ఏమిటని ప్రశ్నించారు..

## రూ. 12,300 కోట్ల సీఎం విజయ్ డీల్ : 9 వేల ఉద్యోగాలు

రూ. 12,300 కోట్లు కాగా, దీనివల్ల సుమారు 9,000 ఉద్యోగాలు లభించే అవకాశం ఉందని అంచనా. టీవీకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి 100 రోజుల్లోనే రూ. 1 లక్ష కోట్లకు పైగా విలువైన పెట్టుబడి అవగాహన ఒప్పందాలపై సంతకాలు జరిగాయని ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో భాగంగా చెన్నైలో 'గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్' (+జఐ) ఏర్పాటు కోసం ఎర్నస్ట్ & యంగ్ (జాతీయ & శిఖవల్ప) ద్వారా ఒక బ్రిటిష్ కంపెనీతో రూ. 1,000 కోట్ల ఒప్పందం కూడా విజయ్ సంతకం చేశారు. వీటిలో అతిపెద్ద ఒప్పందం 'సంవర్ధన మదర్‌సన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్'తో జరిగింది. ఈ ఒప్పందంగా రూ. 11,000 కోట్ల పెట్టుబడితో కుదిరింది. దీని ద్వారా డిజైన్, ఇంజినీరింగ్, తయారీ, అసెంబ్లీ రంగాల్లో దాదాపు 7వేల ఉద్యోగాలు వస్తాయి.గ్లోబల్ కెపబిలిటీ సెంటర్ (చెన్నై): బ్రిటన్ కంపెనీతో ఎర్నస్ట్ అండ్ యంగ్ (జాతీయ డ్ శిఖవల్ప) ద్వారా రూ. 1,000 కోట్ల ఒప్పందం కుదిరింది. దీని ద్వారా 2,000 ఉన్నత స్థాయి ఉద్యోగాలు లభించనున్నాయి. సిగ్మా టెక్నాలజీ గ్రూప్: స్వీడన్‌కు చెందిన ఈ సంస్థ చెన్నై, తిరుచిరాపల్లిలో తమ కేంద్రాలను విస్తరించడానికి ఒప్పందం కుదుర్చుకుంది. దీని వల్ల 600 ఉద్యోగాలు రానున్నాయి. విల్సన్ పవర్ సొల్యూషన్స్: తిరువల్లూర్ జిల్లాలో రూ. 300 కోట్ల పెట్టుబడితో మరో ఒప్పందం కుదిరింది. దీని ద్వారా దాదాపు 400 ఉద్యోగాలు లభిస్తాయి.ఫోకస్ రంగాలు: అధునాతన తయారీ (అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్), ఆటోమొబైల్స్, ఎలక్ట్రిక్ వెహికల్స్, ఎలక్ట్రానిక్స్, మరియు గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లపై ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించింది. యూకే పర్యటనలో మోటార్ స్పోర్ట్స్ మరో ముఖ్యమైన అంశం తమిళనాడులో ప్రపంచ స్థాయి మోటార్ స్పోర్ట్స్ నగరాన్ని అభివృద్ధి చేయడం, రేసింగ్‌కు సంబంధించిన తయారీ మరియు అనుబంధ పరిశ్రమలలో అవకాశాలను సృష్టించడం వంటి ప్రభుత్వ ప్రణాళికలతో కూడా ఈ పర్యటనకు సంబంధం ఉన్నట్లు తెలుస్తోంది.ఈ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి విజయ్ సిల్వర్‌స్టోన్ రేసింగ్ సర్క్యూట్‌ను సందర్శించి, ప్రముఖ నటుడు, రేసర్ అజిత్ కుమార్ పాల్గొన్న రేసును జెండా ఊపి ప్రారంభించారు. తమిళనాడులో ప్రపంచ స్థాయి మోటార్ స్పోర్ట్స్ సిటీని అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ ప్రణాళికలో ఇది భాగం.

## చిన్న శ్రీను రాకతో ఉత్తరాంధ్రలో టీడీపీ మరింత బలపడింది

ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడుతూ, స్థానికంగా పార్టీని మరింత క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లేందుకు ఆయా నియోజకవర్గాల వారీగా శాసనసభ్యులు, ద్వితీయ శ్రేణి నాయకులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని వెల్లడించారు. కూటమి భవిష్యత్తు కోసం కష్టపడి పనిచేసే ప్రతి కేడర్‌ను భాగస్వామ్యం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం చిన్న శ్రీను మాట్లాడుతూ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని, విజయనగరం జిల్లాలో 100 శాతం స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఇతర కూటమి పెద్దల ఆశీస్సులు తీసుకున్నానని... తనతో వచ్చే శ్రేణులను కలుపుకొని కూటమి నాయకత్వాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తానని స్పష్టం చేశారు.మజ్జి శ్రీనివాసరావు రాకతో టీడీపీకి మరింత బలం చేకూరిందని ఏపీ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వ్యాఖ్యానించారు. మంత్రిని ఈరోజు (మంగళవారం) మర్యాద పూర్వకంగా మజ్జి శ్రీనివాసరావు కలిశారు. ఈ సమావేశంలో పలు కీలక విషయాలపై చర్చించారు. చిన్న శ్రీనుకు మంత్రి కొండపల్లి, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు గంటేడ శ్రీదేవి, ఎమ్మెల్యే గాదె శ్రీనివాసులు నాయుడు సాదర స్వాగతం పలికారు.ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి మాట్లాడారు. ఆయా నియోజకవర్గాల వారీగా, ఎమ్మెల్యేలు, ద్వితీయ శ్రేణి నేతలతో సమావేశాలు ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ భవిష్యత్తు కోసం కేడర్ అంతా కలిసి పనిచేస్తామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ వెల్లడించారు.కూటమి నాయకత్వ కార్యాచరణతో స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేస్తామని మజ్జి శ్రీనివాసరావు తెలిపారు. సూచిత నూతనంగా కూటమి అభ్యర్థులను గెలిపించుకుంటామని చెప్పుకొచ్చారు. ఇప్పటికే సీఎం చంద్రబాబు, టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ అధ్యక్షులను కలిసి, వారి సూచనలను తీసుకున్నామని వెల్లడించారు. తనతో పాటు నడిచే వచ్చే వారితో కలిసి కూటమి పార్టీల నాయకత్వాన్ని బలపరుస్తామని మజ్జి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

## 22ఏ భూముల సమస్య తీవ్ర రూపం దాల్చింది

విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో 22ఏ భూములపై స్పష్టమైన చారిత్రాత్మక నిర్ణయం వస్తుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.ఈ అంశంపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కనీస సమాధానం లేకుండా సభకు వచ్చి అరకొర సమాచారంతో సమాధానం చెప్పడం ప్రభుత్వం చేతగాని తనానికి నిదర్శనమని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో కోటి ఎకరాలకు పైగా భూములను అడ్డగోలుగా 22ఏ జాబితాలో చేర్చిన అధికారులపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి ప్రతిపాదిస్తున్నట్లు, ఇప్పటివరకు తెలంగాణలోని 47,440 ఎకరాల వివరాలు ఏ గ్రామంలో ఎక్కడున్నాయో బహిర్గతం చేయాలని, మిగిలిన భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కూడిన ప్రత్యేక కమిటీని నియమించి ధరణి, భూభారతి లొసుగుల వల్ల నష్టపోయిన పేదలకు న్యాయం చేయాలని రఘునందన్ రావు కోరారు. ప్రజా సమస్యలపై నిలదీస్తే బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనంటూ రేవంత్ సర్కార్ బురదజల్లే రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మొదటి కేబినెట్ సమావేశంలోనే భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని ఎంపీ స్పష్టం చేశారు.

## దేశ నిర్మాణంలో ఆయన సేవలు చిరస్మరణీయం

శ్రీ సత్యకుమార్ యాదవ్ ఘన నివాళులర్పించారు. ఇంజినీరింగ్ రంగానికి, దేశ నిర్మాణానికి ఆయన చేసిన విశిష్ట సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.ఇంజినీర్ల విజ్ఞానం, కొత్త ఆలోచనలు, అంకితభావం దేశ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయని మంత్రి అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో ఇంజినీర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.సర్ ఎం. విశ్వేశ్వరయ్య చూపిన దూరదృష్టి, క్రమశిక్షణ, అంకితభావం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని మంత్రి తెలిపారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకుని దేశ పురోగతికి ఇంజినీర్లు మరింతగా సేవలందించాలని ఆకాంక్షించారు.

## మాజీ మంత్రి ఆళ్ల నాని హఠాన్మరణం

విశాఖ నివాసంలో కన్నుమూశారు. ఏలూరు నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా నెగ్గిన ఆయన.. వైఎస్సార్సీపీ హయాంలో వైద్యారోగ్య శాఖ మంత్రిగా పని చేసిన సంగతి తెలిసిందే. ఏలూరు రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్న నేత ఆళ్ల నాని(ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్). కాంగ్రెస్ నుంచి రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన ఆయన.. 2004, 2009 ఎన్నికల్లో ఏలూరు నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. అనంతరం వైఎస్సార్సీపీలో చేరి 2019లో మళ్లీ ఏలూరు నుంచి విజయం సాధించారు. వైఎస్ జగన్ ప్రభుత్వంలో డిప్యూటీ సీఎంతో పాటు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రిగా కీలక బాధ్యతలు చేపట్టారు. కోవిడ్ సమయంలో ఆరోగ్యశాఖ మంత్రిగా ఆయన పాత్ర కూడా చర్చనీయాంశమైంది. ఏలూరు రాజకీయాల్లో ఆళ్ల నాని రాజకీయ ప్రస్థానం ఓ ప్రత్యేక అధ్యాయంగా నిలిచింది. ఆయన మృతి పట్ల పలువురు వైఎస్సార్సీపీ నేతలు, పలువురు రాజకీయ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.ఏపీ మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్(ఆళ్ల నాని) కన్నుమూశారు. అలాగే వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. 2024లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బడేటి చంటి(బడేటి రాధాకృష్ణ) చేతిలో ఓటమి పాలయ్యారు. . 1994లో ఏలూరు నియోజకవర్గం నుండి మొదటిసారి కాంగ్రెస్ అభ్యర్థిగా అసెంబ్లీ ఎన్నికల బరిలో దిగి ఓటమిపాలయ్యారు. 2004లో టీడీపీ అభ్యర్థి అంబికా కృష్ణపై 33,053ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యే అయ్యారు.2009లోనూ కాంగ్రెస్ పార్టీ నుంచి విజయం సాధించారు. తదనంతరం 2013లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైఎస్సార్సీపీలో చేరారు. 2019లో మరోసారి ఏలూరు నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచి, ఉప ముఖ్యమంత్రిగా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఏలూరు నియోజకవర్గంలో, వైసీపీలో కీలక నేతగా వ్యవహరించిన నాని మరణంతో ఇటు నియోజకవర్గంలో, అటు పార్టీలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌తో సీఎం రేవంత్ భేటీ.. మూసీపై కీలక చర్చలు

ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నామని చెప్పారు. మూసీ నదిని నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతామని వెల్లడించారు. తప్పకుండా గ్లోబల్ సమ్మిట్‌కు హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-ఎను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు.డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. 100కు పైగా దేశాల ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరవుతారన్నారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని.. నెట్-జీరో సిటీగా ఫ్యూచర్ సిటీ ఉండబోతుందని అన్నారు. ఎయిర్‌పోర్టుకు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామన్నారు. సింగపూర్‌కు చెందిన కంపెనీ ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తోందని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీలో అమెజాన్ లాంటి సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని చారిత్రాత్మక తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్-తో సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ఉదయం భేటీ అయ్యారు. ఈ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, వారసత్వ సంపద పరిరక్షణ, భవిష్యత్ ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి పలు కీలక విషయాలను పంచుకున్నారు. ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై తమకు అత్యంత గౌరవం ఉందని, తెలంగాణ వారసత్వ సంపదను పునరుద్ధరించడంలో ఈ ఫౌండేషన్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోందని కొనియాడారు. ఫౌండేషన్ సహకారంతోనే ఇటీవలే శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నామని, కుతుబ్ షాహీ టూంబ్స్‌ను కూడా వారు విజయవంతంగా పునరుద్ధరించారని గుర్తుచేశారు.ప్రస్తుతం మూసీ నది పునరుజ్జీవం కోసం సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని సీఎం తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో ఆగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాన్ని గోషామహల్‌లో నిర్మిస్తున్నామని, ప్రస్తుతం ఉన్న పురాతన భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు వెల్లడించారు. అంతేకాకుండా మూసీ నది ప్రాంతాన్ని నైట్ ఎకానమీకి కేంద్రంగా తీర్చిదిద్దుతామని చెప్పారు.డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న "తెలంగాణ గ్లోబల్ సమ్మిట్" కు తప్పక హాజరుకావాలని ప్రిన్స్ రహీమ్ ఆగా ఖాన్-ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. ఈ సమ్మిట్‌కు 100కు పైగా దేశాల ప్రతినిధులు హాజరవుతారని తెలిపారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న స్పష్టమైన లక్ష్యంతో పనిచేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన వివరించారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి కేవలం 20 నిమిషాల దూరంలో, 30 వేల ఎకరాల విస్తీర్ణంలో "ఫ్యూచర్ సిటీ"ని నిర్మిస్తున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు. సింగపూర్‌కు చెందిన ప్రముఖ కంపెనీ రూపొందిస్తున్న మాస్టర్ ప్లాన్‌తో, దీనిని సంపూర్ణ 'నెట్-జీరో సిటీ'గా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఫ్యూచర్ సిటీలోని 30 వేల ఎకరాల్లో 15 వేల ఎకరాలను ప్రత్యేకంగా 'గ్రీన్ జోన్'గా కేటాయిస్తున్నామని, ఇప్పటికే అమెజాన్ వంటి దిగ్గజ సంస్థలు ఇక్కడ తమ కార్యకలాపాలను ప్రారంభించాయని వివరించారు.శాసనసభ సమావేశాల నేపథ్యంలో అందుబాటులో ఉన్న మంత్రులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించనున్నారు. రేపు(బుధవారం) అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలు, ప్రతిపక్షాల విమర్శలను తిప్పికొట్టే కార్యాచరణపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించారు. ముఖ్యంగా రిజిస్ట్రేషన్ చట్టంలోని 22ఏ (నిషేధిత భూముల జాబితా) అంశంపై సభ్యుల విమర్శలు, ఆరోపణలకు దీటుగా బదులిచ్చేలా కౌంటర్ పెట్టేలా అసెంబ్లీ వేదికగా సవివర వివరణ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.గత ప్రభుత్వ హయాంలో 22ఏ పేరుతో, ధరణి పోర్టల్ మాటున జరిగిన అక్రమాలు, దోపిడీని సీఎం రేవంత్ రెడ్డి సభ దృష్టికి తీసుకురానున్నారు.భారతదేశ గర్వించదగిన గొప్పతనం ఇంజనీర్, భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళులర్పిస్తూ.. 'జాతీయ ఇంజినీర్స్ డే'ను పురస్కరించుకుని రాష్ట్రంలోని, దేశంలోని ఇంజినీర్లందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అసాధారణ ప్రతిభ, క్రమశిక్షణ, అంకితభావం, దూరదృష్టితో దేశ అభివృద్ధికి విశ్వేశ్వరయ్య అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఆయన చూపిన బాటలోనే నేటి ఇంజినీర్లు సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజా సంక్షేమంతో మేళవిస్తూ దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. భవనాలు, రహదారులు, సాగునీటి ప్రాజెక్టులు, పారిశ్రామిక రంగం నుంచి ఆధునిక సాంకేతికత వరకు ప్రతి రంగంలోనూ ఇంజినీర్ల నిరంతర కృషి దేశ అభివృద్ధికి వెన్నెముకగా నిలుస్తోందని సీఎం పేర్కొన్నారు.

## ప్రభుత్వంపై బురద జల్లేందుకు అభ్యర్థులను రెచ్చగొడుతున్నాయి

విరుద్ధంగా వ్యవహరించే సంస్థలపై చట్టప్రకారం ముందుకెళ్లాలని స్పష్టం చేశారు.కొన్ని ప్రైవేటు కోచింగ్ కేంద్రాల యాజమాన్యాలు తమ స్వార్థ, రాజకీయ ప్రయోజనాల కోసం అభ్యర్థుల భవిష్యత్తుతో ఆడుకుంటున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. పోటీ పరీక్షల కోసం తమ వద్ద శిక్షణ పొందుతున్న యువతపై ఒత్తిడి తెచ్చి, వారిని రాజకీయ ప్రేరేపిత నిరసనలు, ధర్నాల్లో పాల్గొనేలా చేస్తున్నట్లు తేలిందని అధికారులు పేర్కొన్నారు. దురుద్దేశంతోనే అభ్యర్థులను ఈ ఆందోళనల వైపు మళ్లిస్తున్నారని ముఖ్యమంత్రికి వివరించారు.వాస్తవానికి, ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణ నిబంధనలు 2026, జీవో నెంబర్ 9 ప్రకారం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు నిర్దేశిత మార్గదర్శకాలకు లోబడి పనిచేయాల్సి ఉంటుంది. అయితే, ఈ నిబంధనలను పక్కనపెట్టి కొన్ని సంస్థలు రాజకీయ కార్యకలాపాలు నడుపుతున్నాయని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ నేపథ్యంలో, అభ్యర్థులను రాజకీయ కుట్రలోకి లాగాలని చూస్తే కఠిన పరిణామాలు తప్పవని ప్రభుత్వం హెచ్చరించింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే ఏ కోచింగ్ సెంటర్‌పైనా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడంలో వెనుకాడేది లేదని స్పష్టం చేసింది.ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర ప్రభుత్వం ఏపీపీఎస్సీ, రిక్రూట్‌మెంట్ ఏజెన్సీలు చేసే నియామకాలకు గరిష్ఠ వయోపరిమితిని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. నాన్ యూనిఫాం ఉద్యోగాల వయోపరిమితి 44ఏళ్లకు పెంచింది. ఇది వరకు నాన్ యూనిఫాం ఉద్యోగాల వయోపరిమితి 34ఏళ్ల ఉండగా, ఇప్పుడు పదేళ్లు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. మరోవైపు యూనిఫాం సర్వీసులకు జనరల్ కేటగిరిలో రెండేళ్ల వయోపరిమితిని పెంచింది.వయోపరిమితి పెంపు వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 వరకు ఉండనుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నిరుద్యోగులకు శుభవార్త అనే చెప్పాలి. ఇది వరకు నాన్ యూనిఫాం ఉద్యోగాల వయోపరిమితి 34ఏళ్లే ఉండగా ఆ తరవాత ప్రభుత్వం ఉద్యోగం సాధించాలనే కోరిక ఉన్నా అవకాశం ఉండేది కాదు. వయోపరిమితి సడలింపుతో నిరుద్యోగులు ఎక్కువ కాలం ప్రభుత్వ ఉద్యోగానికి అర్హులుగా ఉండే అవకాశం ఉంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర నిరుద్యోగులకు తీపి కబురు తెలిపింది. ఉద్యోగ నియామకాల గరిష్ఠ వయోపరిమితిని 34 నుంచి 44 ఏళ్లకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ జీఓ జారీ చేశారు. అలాగే, సాధారణ పరిపాలన శాఖ జీఓ ఎంఎస్ నంబర్ - 187ను విడుదల చేసింది. నాన్-యూనిఫాం సర్వీస్ పోస్టులన్నింటికీ వయోపరిమితి సడలింపు వర్తిస్తుందని సాయిప్రసాద్ స్పష్టం చేశారు.ఈ సడలింపు సెప్టెంబర్ 30, 2027 వరకు అమల్లో ఉంటుందని సాయిప్రసాద్ తెలిపారు. ఏపీపీఎస్సీ, ఇతర రిక్రూట్‌మెంట్ ఏజెన్సీల ద్వారా జరిగే డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌కు ఉత్తర్వులు వర్తిస్తాయని చెప్పారు. గతంలో ఉన్న 42 ఏళ్ల గరిష్ఠ వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచుతూ తుది నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టం చేశారు. పోలీస్, ఎక్సైజ్, ఫైర్, ఫారెస్ట్, ట్రాన్స్‌పోర్ట్ వంటి యూనిఫాం సర్వీసుల పోస్టులకు ఈ పెంపు వర్తించదని తేల్చిచెప్పారు. రూల్ నంబర్ - 12 ప్రకారం కల్పించే ఇతర అదనపు వయో పరిమితి సడలింపులు యథావిధిగా వర్తిస్తాయని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ పేర్కొన్నారు.రాష్ట్రంలోని ప్రైవేట్ కోచింగ్ కేంద్రాలు రాజకీయ కార్యకలాపాలకు, రాజకీయ ప్రేరేపిత ఆందోళనలకు, నిరసనలకు వేదికలుగా మారకూడదని ప్రభుత్వం స్పష్టం చేసింది.పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులను సిద్ధం చేయాల్సిన కోచింగ్ కేంద్రాలు తమ పరిధిని దాటి వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ అంశంపై అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. ప్రైవేటు కోచింగ్ కేంద్రాల నిర్వహణపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.ఇటీవల రాష్ట్రంలో చోటుచేసుకున్న కొన్ని పరిణామాల నేపథ్యంలో ప్రైవేటు కోచింగ్ కేంద్రాల వ్యవహారశైలిపై ప్రభుత్వం దృష్టి సారించింది. కొన్ని కోచింగ్ సంస్థలు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చినట్లు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వంపై రాజకీయంగా బురదజల్లే ఉద్దేశంతో కొందరు ప్రైవేటు కోచింగ్ కేంద్రాలపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు కూడా వివరించినట్లు ప్రభుత్వం తెలిపింది.పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులను కొన్ని సంస్థల నిర్వాహకులు రాజకీయ పరమైన ఆందోళనలు, నిరసనల్లో పాల్గొనేలా ప్రేరేపిస్తున్నట్లు అధికారులు గుర్తించినట్లు ప్రభుత్వం పేర్కొంది. తమ స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు కోచింగ్ సంస్థల యజమానులు అభ్యర్థులను రాజకీయ కార్యక్రమాల్లోకి తీసుకెళ్లడం సరికాదని స్పష్టం చేసింది. చదువుపై, పోటీ పరీక్షలపై దృష్టి పెట్టాల్సిన అభ్యర్థులను రాజకీయ కార్యకలాపాలకు ఉపయోగించడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోంది. ఈ నేపథ్యంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న కోచింగ్ కేంద్రాలపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి, అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా కోచింగ్ సంస్థలు తమ వద్ద శిక్షణ పొందుతున్న అభ్యర్థులపై ఎలాంటి రాజకీయ ఒత్తిడి తీసుకురాకూడదని సూచించారు. అభ్యర్థులను రాజకీయ కుట్రలు, ఆందోళనలు, నిరసనల్లో భాగస్వాములను చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణ నిబంధనలు-2026 ప్రకారం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు జీవో నెంబర్ 9లో పేర్కొన్న మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేయాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. నిబంధనలను ఉల్లంఘించే సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. అన్ని జిల్లాల్లో అధికారులు కోచింగ్ కేంద్రాల నిర్వహణ తీరును పరిశీలించి, నిబంధనల పాటించేలా చర్యలు చేపట్టాలని సూచించారు.మరోవైపు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఎలాంటి ఒత్తిళ్లకు, ప్రలోభాలకు గురికాకుండా తమ భవిష్యత్తు, లక్ష్యాలపై దృష్టి పెట్టాలని ప్రభుత్వం సూచించింది.

## డీఎస్సీ అక్రమాలపై చంద్రబాబుకు వైఎస్ జగన్ మరోసారి ప్రశ్నలు

వంతెనలు నిర్మించడం మాత్రమే కాదని.. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తూ దేశ భవిష్యత్తును నిర్మించడమని అన్నారాయన.ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వైఎస్ జగన్ ప్రత్యేకంగా ట్వీట్ చేశారు. భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అసాధారణ ప్రతిభను స్మరిస్తూ పేర్కొంటూ.. దేశ ప్రగతిలో ఇంజినీర్ల పాత్రను గుర్తు చేశారు. ఇంజినీరింగ్ రంగం అభివృద్ధి, ఆవిష్కరణలకే పరిమితం కాకుండా.. సమాజ పురోగతికి, ప్రజల జీవన ప్రమాణాల పెంపునకు కీలకంగా నిలుస్తోందని జగన్ పేర్కొన్నారు."ఇంజినీరింగ్ అంటే కేవలం నిర్మాణాలు కాదు.. ప్రజల జీవన ప్రమాణాలను పెంచుతూ దేశ భవిష్యత్తును నిర్మించడం" అని ఆయన తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఇలాంటి అసాధారణ ప్రతిభతో భారతదేశ అభివృద్ధికి బాటలు వేసిన మహనీయుడు భారతరత్న మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని కొనియాడారు. దేశ మౌలిక వసతుల అభివృద్ధి నుంచి ఆధునిక సాంకేతికత వరకు ఇంజినీర్ల సేవలు ఎంతో కీలకమని జగన్ అన్నారు. దేశ ప్రగతిలో భాగస్వాములవుతున్న ప్రతి ఇంజనీర్‌కు ఇంజినీర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు.మోక్షగుండం విశ్వేశ్వరయ్య భారతదేశం గర్వించదగ్గ ఇంజనీర్, రాజనీతిజ్ఞుడు. 1861 సెప్టెంబర్ 15న కర్ణాటకలోని ముద్దేనహళ్లిలో జన్మించిన ఆయన ఇంజనీరింగ్ రంగంలో విశేష సేవలందించారు. నీటి పారుదల, జలవనరుల నిర్వహణ, వరద నియంత్రణ వంటి రంగాల్లో ఆయన చేసిన కృషి విశేష గుర్తింపు పొందింది. మైసూరు దివాన్‌గా పనిచేసిన సమయంలో పారిశ్రామిక, విద్యా, ఆర్థిక రంగాల అభివృద్ధికి కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1955లో దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించింది. ఆయన జన్మదినమైన సెప్టెంబర్ 15ను ఏటా ఇంజనీర్స్ డేగా నిర్వహిస్తున్నారు. డీఎస్సీ అక్రమాలపై చంద్రబాబును వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మరోసారి ప్రశ్నల వర్షం కురిపించారు. నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవడం ఆపాలంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పరీక్షల మీద విశ్వసనీయత పోతే.. నిరుద్యోగుల కలల రెక్కలు విరిగిపోతాయంటూ సోమవారం వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. "లక్షలాది మంది అభ్యర్థులు తమ జీవితాన్ని... కుటుంబాల కష్టార్జితాన్ని ఉద్యోగ పరీక్షల కోసం ఖర్చు చేస్తున్నారు. వారికి కావాల్సింది ఒక్కటే.. నిష్పక్షపాతంగా, పారదర్శకంగా.. తమ ప్రతిభను నిరూపించుకునే అవకాశం. వ్యవస్థే విఫలమైతే దెబ్బతినేది కేవలం పరీక్ష ఫలితాలు కాదు.. మొత్తం నియామక ప్రక్రియపై యువత పెట్టుకున్న నమ్మకం.చంద్రబాబూ.. న్యాయం చేయడం మీకు ఒక ఆప్షన్ కాదు.. ప్రభుత్వపరంగా మీ బాధ్యత. కష్టపడి చదివిన అభ్యర్థుల శ్రమకు న్యాయం చేయాల్సిన బాధ్యత మీపైన లేదా?.వారి భవిష్యత్తుకు జవాబుదారీగా ఉండాల్సిన అవసరం మీకు లేదా? డీఎస్సీలో బయటపడిన స్కాంకు మీరు బాధ్యత వహిస్తారా? లేదా? నిరుద్యోగుల కలలతో ఆడుకోవడం కాదు..వారి కష్టానికి న్యాయం చేయండి" అని వైఎస్ జగన్ పేర్కొన్నారు.ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్టు పెట్టారు. అద్భుతమైన సంయమనం, కచ్చితత్వం, పట్టుదలతో, ధీరజ్ ఉత్కంఠభరితమైన షూట్-ఆఫ్‌లో జపాన్‌కు చెందిన జున్యా నకానిషిని ఓడించి, పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణం సాధించారని ప్రశంసించారు. తద్వారా ప్రపంచ కప్ ఫైనల్‌లో స్వర్ణం గెలిచిన మొట్టమొదటి భారతీయ పురుష రికర్వ్ ఆర్చర్‌గా నిలిచారని పేర్కొన్నారు.అతని ప్రయాణం, అంకితభావం ప్రత్యేకంగా స్ఫూర్తిదాయకమని డిప్యూటీ సీఎం కొనియాడారు.

## ఈ అద్భుత విజయం ఆంధ్రప్రదేశ్ క్రీడా ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లింది

ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. జర్మనీకి చెందిన స్వెన్ ఎకార్ట్ పేరిట ఉన్న 5 గంటల 33 నిమిషాల రికార్డును అధిగమిస్తూ.. గణేష్ మాస్టర్ కేవలం 5 గంటల 14 నిమిషాల 13 సెకన్లలో 12 కిలోమీటర్ల ఈతను పూర్తి చేసి సరికొత్త ప్రపంచ రికార్డును నెలకొల్పారు.గణేష్ మాస్టర్ సాధించిన ఈ అద్భుత విజయం ఆంధ్రప్రదేశ్ క్రీడా ఖ్యాతిని ప్రపంచస్థాయికి తీసుకెళ్లిందని మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ-2025లో టీచర్‌గా ఎంపికైన గణేష్ మాస్టర్.. మరోవైపు పారా స్విమ్మింగ్‌లో ప్రపంచ రికార్డు సాధించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని అన్నారు. ప్రతికూల పరిస్థితులను అధిగమిస్తూ, అపారమైన పట్టుదల, కఠోర సాధనతో గణేష్ మాస్టర్ సాధించిన ఈ ఘనత ఎంతోమందికి స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. క్రీడల్లో ప్రతిభను చాటుతూ రాష్ట్రానికి, దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. మెక్సికోలోని సాల్టిల్లో వేదికగా జరిగిన ఆర్చరీ ప్రపంచ కప్ ఫైనల్ 2026లో చారిత్రాత్మక విజయం సాధించిన భారత ఆర్చర్ ధీరజ్ బొమ్మదేవరను ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ అభినందించారు. పురుషుల రికర్వ్ వ్యక్తిగత విభాగంలో స్వర్ణ పతకం సాధించిన తొలి భారతీయ ఆర్చర్‌గా ధీరజ్ రికార్డు సృష్టించడం దేశానికి గర్వకారణమని పేర్కొన్నారు. ముఖ్యంగా ధీరజ్ విజయంతో ఆంధ్రప్రదేశ్ క్రీడా కీర్తి మరింత ఇనుమడించిందని అన్నారు. అంకితభావం, పట్టుదల, క్రమశిక్షణతో పాటు కఠోర సాధన ఫలితంగానే ఈ అద్భుతమైన విజయం సాధ్యమైందని కొనియాడారు. భవిష్యత్తులో ధీరజ్ మరెన్నో అంతర్జాతీయ విజయాలు సాధించి దేశ కీర్తిని మరింత పెంచాలని నారా లోకేశ్ ఆకాంక్షించారు.అదేవిధంగా 2026 వరల్డ్ ఉమెన్స్ ఆసియా కప్ (టీ20) టైటిల్‌ను కైవసం చేసుకున్న భారత మహిళల క్రికెట్ జట్టుకు నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. ఫైనల్‌లో అద్భుతమైన ఆటతీరుతో విజయం సాధించి ఎనిమిదోసారి విజేతగా నిలవడం భారత మహిళల క్రికెట్ జట్టు ప్రతిభకు నిదర్శనమన్నారు. ఈ విజయానికి ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ చరణి కీలకంగా నిలిచారని, అద్భుతమైన బౌలింగ్‌తో నాలుగు వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో తనవంతు పాత్ర పోషించారని ప్రశంసించారు. ట్రాంపియన్స్‌కు, సమిష్టి కృషితో భారత జట్టు సాధించిన ఈ విజయం దేశంలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తినిస్తుందని నారా లోకేశ్ పేర్కొన్నారు.ఈ పవిత్ర పర్వదినాన్ని రాష్ట్ర ప్రజలంతా భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. వినాయకుడి ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని వైఎస్ జగన్ కోరుకున్నారు. ఈ మేరకు ఈ ఉదయం ఎక్స్ ఖాతాలో ఓ ట్వీట్ చేశారాయన. అంతకు ముందు.. ఓ సందేశంలో రాష్ట్ర ప్రజలందరికీ ముందుగానే వైఎస్ జగన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. గణనాథుని ఆశీస్సులు ఉండాలని, క్షేమం, స్థైర్యం, ఆయురారోగ్యాలు, సకల సంపదలు సిద్ధించాలని, సకల శుభాలు కలగాలని ఆకాంక్షించారు. ఏ కార్యం తలపెట్టినా మహాగణనాథుడిని ముందుగా పూజిస్తామని, అలా ఆ విఘ్నేశ్వరుడి అనుగ్రహంతో మంచి పనులకు విఘ్నాలు తొలగిపోవాలని గుర్తు చేశారు. ఈ వినాయకచవితి సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ సకల శుభాలు కలగాలని, విజయాలు సిద్ధించాలని, ఇంకా గణనాథుని కరుణా కటాక్షాలతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో విరాజిల్లాలని చెందాలని వైఎస్ జగన్ అభిలషించారు.భారత క్రీడారంగానికి ఈ వారం స్వర్ణమయమైనదని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## నా పీఆర్ఓ, పీఏపై 15 మంది గూండాలు దాడి చేశారు

దాడి చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. యూనిఫాంలో ఉన్న పోలీసు అధికారుల సమక్షంలోనే ముసుగులు ధరించిన 15 మంది గూండాలు లోపలికి చొరబడి పక్కా ప్రణాళికతో ఈ దాడికి పాల్పడ్డారని... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యానికి ఇది నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రౌడీ రాజ్యంగా మారిందని, అణచివేతకు తల్లిగాని ప్రతీ పౌరుడికీ భయబ్రాంతులకు గురిచేసే పరిస్థితి ఉందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అసెంబ్లీ గేటు ఘటనకు సంబంధించి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నప్పటికీ, రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే పేరుతో ఉద్దేశపూర్వకంగా స్టేషన్‌కు పిలిపించి దీక్షలు పడే వరకు కాలయాపన చేసి ఈ కుట్రకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ గూండాలు ఈ దాడికి పాల్పడ్డారా? లేక పోలీసులే మఫ్టీలో ముసుగులు వేసుకుని వచ్చారా? అనే దానిపై నిజాలు బయటకు రావాలంటే తక్షణమే సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్టేషన్ లోపల, బయట ఉన్న సీసీటీవీ ఫుటేజీని వెంటనే భద్రపరచాలని, గాయపడిన తన సిబ్బందికి రక్షణ కల్పించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని 'ఎక్స్' వేదికగా ట్యాగ్ చేస్తూ 'వెల్‌డన్ కాంగ్రెస్' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.తెలంగాణలో శాంతిభద్రతల పరిస్థితిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రభుత్వ వ్యవస్థల తీరుపై మండిపడుతూ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.ఆ ట్వీట్‌లో "కొన్నిసార్లు దాడులు, హత్యలు నేరుగా ప్రాణం తీయడంతో మొదలవ్వవు, పూర్తి భద్రత ఉండాల్సిన పోలీస్ స్టేషన్‌లోనే, యూనిఫాం ధరించిన అధికారుల కళ్ల ముందే, అత్యంత పక్కాగా ప్లాన్ చేసిన దాడితో మొదలవుతాయని అన్నారు. భద్రత వ్యవస్థలే ఈ గూండాగిరిని ప్రోత్సహిస్తూ అండగా నిలుస్తున్నాయని, ఇదే తీరు కొనసాగితే త్వరలోనే రోడ్లపై దాడులు, మూకదాడులు, హింస మరింత పెరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.పోలీస్ స్టేషన్ లోపల తన పీఆర్ఓ మహేష్ మాణిక్యం, పీఏ మహేందర్ రెడ్డిలపై జరిగిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వ అణచివేతకు తలవంచని తెలంగాణలోని ఏ సామాన్య పౌరుడైనా రేపు ఈ పరిస్థితి రావచ్చని హెచ్చరించారు. ప్రస్తుతం తెలంగాణ పూర్తి అరాచకత్వం అంచున నిలిచిందని విమర్శిస్తూ..'వెల్ డన్ కాంగ్రెస్'.. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై మేము అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కాంగ్రెస్ తమపై దాడులకు తెగబడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన కంచర్ల భూపాల్ రెడ్డి





**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్:** 25వ డివిజన్‌కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన ఇక్బాల్ హుస్సేన్‌కు షుగర్ తీవ్రం కావడంతో కుడి కాలు తొలగించే పరిస్థితి ఏర్పడింది . ఇక్బాల్ హుస్సేన్ పెట్రోల్ బంక్‌లో ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు .సర్జరీకి అయ్యే ఖర్చును కుటుంబం భరించే స్థోమత లేక ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. 30వ డివిజన్‌కు చెందిన జహంగీర్ బాబా సహకారంతో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిని కుటుంబ సభ్యులు సంప్రదించారు.కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఇక్బాల్ హుస్సేన్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం నింపారు.డిశ్చార్జ్ అయ్యే వరకు వైద్యానికి అయ్యే ఖర్చును తానే భరిస్తానని భరోసా ఇచ్చారు.

## ప్రజలకు సమర్థవంతంగా ఆదర్శవంతంగా ఉండే భూ చట్టాన్ని తీసుకురావాలని ఉద్దేశంతో భూభారతి చట్టాన్ని తీసుకు వచ్చాము

ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** ప్రజలకు సమగ్రంగా, ఆదర్శవంతంగా ఉండే భూ చట్టాన్ని తీసుకురావాలనే ఉద్దేశంతోనే భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి చట్టంపై రాజకీయ లబ్ధి కోసం కొంతమంది అసత్య ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, గతంలో తీసుకొచ్చిన ధరణి వ్యవస్థను ప్రజలకు ఉపయోగపడే విధంగా అమలు చేయకుండా నిర్వీర్యం చేశారన్నారు.ఆనాడు నోట్ల మార్పిడి నిర్ణయంతో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారో, అదే విధంగా ధరణి వ్యవస్థ కూడా సామాన్య ప్రజలకు, రైతులకు అనేక సమస్యలకు కారణమైందని,భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఏర్పడిందన్నారు.భూ భారతి చట్టం రైతులకు, భూ యజమానులకు భరోసా కల్పించే చట్టమని, ప్రజల్లో నమ్మకాన్ని కల్పించడమే భూ భారతి ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ రాజ్యం అంటేనే పేదల ప్రభుత్వం, రైతుల ప్రభుత్వమని, ప్రజల సమస్యలను పరిష్కరించడం, రైతుల భూ హక్కులను కాపాడటం, వారికి న్యాయం చేయడం ప్రజా ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు.గతంలో ప్రజలు, రైతులు తమ భూ సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన దరఖాస్తులను పట్టించుకోలేదని, ప్రజల సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు.భూ భారతి ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తూ, రైతులకు ప్రజలకు భరోసా కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే వేముల వీరేశం గ స్పష్టం చేశారు.

## పల్లె గుండెల్లో మిషన్ వాక్ సేవా బాట

ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్‌ను కలిసిన డాక్టర్ బాదావత్ రవి



**కారేపల్లి (సింగరేణి ), సెప్టెంబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్ ) :** వైద్య సేవలు అందని మారుమూల పల్లెలు, గిరిజన తండాల వైపు మిషన్ వాక్ ఫౌండేషన్ సేవా దృష్టి సారించింది. వైద్యానికి దూరంగా ఉన్న పేదలు, గిరిజనులు, వికలాంగులు, పక్షవాతం, బ్రెయిన్ స్ట్రోక్ బాధితులను గుర్తించి వారికి అవసరమైన వైద్య, ఫిజియోథెరపీ, పునరావాస సేవలు అందించేందుకు ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ బాదావత్ రవి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు.ఈ నేపథ్యంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్‌ను డాక్టర్ బాదావత్ రవి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలు, తండాల్లో మిషన్ వాక్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు, వైద్య అవగాహన కార్యక్రమాలు, బాధితుల గుర్తింపు, వారికి అందిస్తున్న సహాయంపై వివరించారు.గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో వైద్య సదుపాయాల కొరతతో అనేక మంది బాధితులు చికిత్స కోసం దూర ప్రాంతాలను ఆశ్రయించాల్సి వస్తోందని డాక్టర్ రవి తెలిపారు. ముఖ్యంగా బ్రెయిన్ స్ట్రోక్, పక్షవాతం, వికలాంగత్వం, ప్రమాదాల కారణంగా కదలికలు కోల్పోయిన వారికి నిరంతర పునరావాస సేవలు అవసరమన్నారు.ఈ సమస్యకు పరిష్కారం చూపే దిశగా ఖమ్మంలో మిషన్ వాక్ ఆధ్వర్యంలో ఫిజియోథెరపీ, రిహాబిలిటేషన్ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని డాక్టర్ రవి తెలిపారు. ఇల్లందు నియోజకవర్గంలోని ప్రతి మారుమూల గ్రామం, తండాలో సేవలు అవసరమైన బాధితులను గుర్తించి మిషన్ వాక్ సేవలను వారికి చేరువ చేస్తామని పేర్కొన్నారు.వైద్యం పట్టణాలకే పరిమితం కాకుండా పల్లె ప్రజల చెంతకు చేరాలన్నదే మిషన్ వాక్ లక్ష్యమని డాక్టర్ రవి స్పష్టం చేశారు. బాధితులను గుర్తించడం నుంచి అవసరమైన వైద్య, ఫిజియోథెరపీ, పునరావాస సేవలు అందించే వరకు తమ బృందం అండగా నిలుస్తుందని తెలిపారు.మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో వైద్య సేవలకు నోచుకోని పేదలు, గిరిజనులు, వికలాంగులకు మిషన్ వాక్ అండగా నిలవడం అభినందనీయమన్నారు. ప్రజల వద్దకే వెళ్లి వారి సమస్యలను గుర్తించి పునరావాస సేవలు అందించేందుకు డాక్టర్ బాదావత్ రవి చేస్తున్న కృషి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు తమవంతు సహకారం అందిస్తామని తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో గణపయ్యకు ఇమ్మడి పూజలు



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్) :** కారేపల్లి గౌడ బజార్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద జిల్లా కాంగ్రెస్ నాయకులు ఇమ్మడి తిరుపతిరావు భక్తిశ్రద్ధలతో గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండపానికి చేరుకున్న ఇమ్మడి తిరుపతిరావుకు ఉత్సవ కమిటీ సభ్యులు స్వాగతం పలికారు. అనంతరం గణపయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఇమ్మడి తిరుపతిరావు మాట్లాడుతూ భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గణేశ్ ఉత్సవాలు విజయవంతంగా, ప్రశాంత వాతావరణంలో కొనసాగాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో సింగరేణి మండల ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. వినాయక ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందించేలా సాగాలని అన్నారు.నిమజ్జనం సందర్భంగా భక్తులు అప్రమత్తంగా వ్యవహరించాలని, పోలీసుల సూచనలు, సలహాలను పాటిస్తూ శాంతియుత వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని కోరారు. ఉత్సవ కమిటీలు, భక్తులు సమన్వయంతో వ్యవహరించి వినాయక నిమజ్జనాన్ని విజయవంతంగా పూర్తి చేయాలని ఇమ్మడి తిరుపతిరావు పిలుపునిచ్చారు.

### ధరణి అక్రమాలపై యాక్షన్ ఏది
### రూ.వేల కోట్ల భూములు స్వాహా
### 22 ఏ సమస్యకు పరిష్కార మార్గాలేవీ

# రెండున్నరేళ్లుగా ప్రకటనలే!

**ఆదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 16 :** ధరణి పోర్టల్, లోపభూయిష్టమైన సాఫ్ట్ వేర్ను అడ్డం పెట్టుకొని భూ దందాలు చేశారు. వేలాది ఎకరాలు మాయం చేశారు. ఈ దందాల వెనుక అప్పటి పాలకులే ఉన్నారని, సమగ్ర దర్యాప్తు చేస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. తాజాగా 22ఏ ఇష్యూ కూడా వారి పాపమేనంటూ ప్రభుత్వం చెప్పింది. ధరణిని అడ్డం పెట్టుకొని ఎవరెవరు, ఏమేం చేశారో అసెంబ్లీ వేదికగా రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సుదీర్ఘ ఉపన్యాసం చేశారు. అయితే, అక్రమార్కులపై ఎలాంటి యాక్షన్ తీసుకుంటున్నారో మాత్రం ప్రకటించలేదు. స్పెషల్ ఎంక్వయిరీ టీమేకే వదిలేశారు. ధరణి సాఫ్ట్వేర్నే వినియోగిస్తుండడం వల్ల భూ భారతిలోనూ అక్రమార్కులు చొరబడేందుకు ప్రయత్నిస్తున్నారని వెల్లడించారు. అక్రమాలు వాస్తవమని తేలినప్పుడు చట్ట పరంగా చర్యలు తీసుకునే అధికారం ఉంది. మరో కమిటీ రిపోర్ట్ కోసం వేచి చూడాల్సిన అవసరం ఏం ఉందన్న చర్చ జోరుగా నడుస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాటి నుంచి ఏ ఒక్క అక్రమార్కుడిపైనా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. రెండున్నరేళ్లుగా ప్రకటనలే తప్పా.. అక్రమార్కులపై ఎలంటి యాక్షన్ లేదు. ఏ ఒక్క బ్యాండ్ పార్కుల్ను స్వాధీనం చేసుకొని బోర్డు పెట్టింది లేదు. 22ఏ ఇస్యపై పరిష్కార మార్గాలు చూపకుండా కాలయాపన చేస్తుండడంపైనా చర్చ నడుస్తు న్నది. అసెంబ్లీలో ఐరవారం సీవం 230 కష్యూ, భూ దందాలపై ఫైనల్ టచ్ ఇస్తారన్న ప్రచారం ఉత్కంఠతను కలిగిస్తున్నది.. తహసీల్దార్లు తిరస్కరించినా గ్రూప్ రాష్ట్రంలో ధరణి, భూ భారతి పోర్టల్ ద్వారా అనేక అక్రమాలు జరిగాయి. వీటిలో ప్రభుత్వ భూములకు ఎన్వోసీలు, పాసు పుస్తకాల జారీ, భూ కేటాయింపులు ఉన్నాయి. అక్రమంగా పొందిన ఎన్వోసీలను రద్దు చేసి ల్యాండ్ రెవెన్యూ యాక్ట్ సిర్లన్ 166-బీ ప్రకారం తిరిగి ఆ భూములను స్వాధీనం చేసుకోవచ్చని నిపుణులు అంటున్నా 5. శేరిలింగంపల్లి, గండిపేట, కూకట్ పల్లి, నిజాంపేట కుత్బుల్లాపూర్, శంషాబాద్, రాజేంద్రనగర్, మహేశ్వరం, బాలాపూర్ ముండటాలపై దృష్టి పెడితే చాలు. అక్షమాల పుట్టలు పగిలిపోతాయి అవి ఎవరి కోసం చేశారు? ఎప్పుడు చేశారు? చేశారు? అసలు స్పీడింగ్ ఆర్డర్ లేకుంగా చేసినవి ఎన్ని? తహసీల్దార్లు నెగిటివ్ రిపోర్ట్ ఇచ్చినా కలెక్టర్లు ఆప్రూన్ చేసిన ఫైళ్లు ఎన్ని? ఇలాంటి అనేకాంశాలను నెలుగులోకి తీసుకొస్తే యాక్షన్ తీసుకునే వెనులుబాటు ఉన్నది. రంగా రెడ్డి జిల్లాలోని ముండలంలో దరఖాస్తు పెట్టుమన్న ఒక్క రోజులోనే క్లియర్ చేసిన ఉదంతాలు ఉన్నాయి. ఏ అప్లికేషన్ ఎప్పుడు పెట్టారు. ఎప్పుడు ఆమోదించారు? ఈ చెక్క తీస్తే చాలు. విదరి కోసం? కోసం? ఎవరు పని చేశారు? అనేది ఈజీగానే బయటపడుతుంది. ధరణి పోర్టల్ లో తహసీల్దార్ రిపోర్ట్ అనుకూలంగా ఇస్తేనే ఆర్డీవో ఆర్టీవో వికమండ్ చేస్తేనే అదనపు రిలెక్టర్, ఆయన క్లియర్ చేస్తేనే కలెక్టర్ ఎన్నోదీ ఇవ్వాలన్నా రూల్ ఏం లేదు, ఇదే ధరణి పోర్టల్ లో అప్లోడ్ చేసే ఫైళు కావు. అందుకే నామ్ కే వాస్తే రిపోర్టులతోనే ఎన్నోవీలు, పీనోబీ క్లియరెన్స్ లు ఇచ్చాదన్న అనుమానాలు కలుగు తున్నాయి. అందుకే కొందరు కలెక్టర్ల హయాంలో పని చేసిన తహ సీల్దార్లు ఆర్టీవోలు, ఆదరపు కలెక్టర్లు సేఫ్ ఉన్నారు.

**అర్ధరాత్రి కన్వెయెన్స్ డీడ్స్**

రంగారెడ్డి, మేడ్చల్, హైదరాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో చెక్క లేనన్ని ఖాళీ స్థలాలను జీవో 59 కింద నామమాత్రపు దేట్లడే డెస్కులు చేశారు. అర్ధరాత కన్నియెన్స్ ఇచ్చాడన్న వాస్తవా లు వెలుగులోకి వచ్చాయి. గుట్టల బేగంపేట, మియాపూర్, కొండా పూడి, కోకాపేట, వట్టినాగులపల్లి, గచ్చిబౌలి ప్రాంతాల్లో ఖాళీ స్థలాలకు ఎలాంటి నిర్మాణాలను లేకుండా జీవో 59 ఉల్లంఘిస్తూ రెగ్యులరైజ్ చేశారు. ఒక కుటుంబ సభ్యులకు 1000 నుంచి 2000 గజాల వంతున లెక్క లేనన్ని బ్యాండ్ పార్శిళ్లను ధమ బద్ధీకరించారు. ఇల్లీగల్ జారీ చేసిన ఎన్వోసీలపై కాంగ్రెస్ ప్రభు త్వం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. ఆ స్థలాలను హస్తగతం చేసు కున్ననంతా సంపన్న వర్గాలే. వర్గాలే రాజకీయ వర్గాలతో సత్సంబంధాలు కలిగిన వారే వారి బినామీ కంపెనీలేనన్న ఆరోప ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఇలాంటి తరుణంలో అక్రమార్కులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటుందా? సద్దురుపోతారా? ఏం నిర్ణయం తీసుకుంటుందో చూడాలి. ఇప్పటికీ తిరస్కరించిన దరఖాస్తుకోని స్థలాన్ని రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోలేదు.

**తప్పు చేస్తే క్రిమినల్ యాక్షన్**

మా భారతి చట్టం సెక్షన్ 19, 20 ల కింద మోసపూరితంగా ప్రభుత్వ భూములకు పాసు పుస్తకాలు జార్జ్ చేసినప్పుడు సీసీఎల్ స్వయంగా చర్యలు తీసుకోవచ్చు. పాసు పుస్తకాన్ని రద్దు చేసి స్వాధీనం చేసుకోవచ్చు. కార్డులను ట్యాంపర్ చేసినా, మోసపూరిత ఉత్తర్వులు జారీ చేసిన అధికారులపై క్రమశిక్షణా చర్యలతోపాటు క్రిమినల్ చర్యలు తీసుకోవచ్చు. సర్వీసు నుంచి తొలగించొర్చు 20182 ముందు, తర్వాత 1. తర్వాత పరిశీలిస్తే ప్రభుత్వ మాముల చెక్క తేటతె ల్లదుపుతుంది. ప్రధానంగా రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, భవన గిరి, వికారాబాద్ జిల్లాల డేటా తీసుకుంటే చాలు ఏ స్థాయిలో అక్రమాలు ఉన్నాయో తెలుస్తుంది. గండిపేట, శేరిలింగంపల్లి. రాజేంద్రనగర్, శంషాబాద్, మహేశ్వరం, కందుకూరు, బాలాపూర్, ఇబ్రహింపట్నం, మండాల మండలాల్లో కింది నుంచి రిజెక్ట్ చేస్తూ సమర్పించిన ఫైళ్లను ఉన్నతాధికారులు నేరుగా ఇప్పూన్ చేశారని. తెలిసింది అందుకే ఇప్పుడు అక్రమార్కులపై చట్ట ప్రకారం చర్యలు ... స

**22కి చిక్కకుండా పట్టాలు జారీ**

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలంలోని ఓ గ్రామంలో 1300 ఎకరాలు విరాదాలలా భూములను టీబ్జనీకి కేటాయిం దగా.. కొంత విస్తీర్ణం ఖాళీగా ఉన్నది బిలాచాలలా భూముల్లో కొన సాగిన వారికి పట్టాలు కాలేదు. ఇప్పుడేమో వాళ్లకు పట్టాలు జారీ అయ్యాయి. మదునేది రోజే నాలా కన్వర్టన్ చేశాడు. ఇదంతా భూ భారతీ మాయాజాలమే. నిజానికి సర్వే నంబరు లోని మొత్తం విస్తీర్ణం చిలాదాఖల చిలాదాఖలా పేరిట రిజిస్ట్రేషన్లు నిషేసించారు. అయితే అంద కుముందు పహానీల్లో ఉన్న వారితో మిస్సింగ్ సర్వే నంబరు పేరిట అప్లయ్ చేయించి ఓ సరికొత్త సర్వే నంబరును సృష్టించారు. సర్వే 1 అంటూ కొత్తది రూపొందించి. పీదోబీ నుంచి తప్పించుకునే చాన్స్ ఇచ్చారు. ఎకరం రూ. 10 కోట్లు విలువజేసే స్థలాన్ని చేస్తున్నారు. ఐతే ఇది తహశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్, సీసీఎల్ .. ఏ ఆఫీసు నుంచి నడిచిందో అంతు చిక్కని కొత్త ప్రయోగం

**22ఏ ప్రభుత్వం ఏం చేయాలి?"**

ఎన్ని సంవత్సరాల నుంచి పట్టాగా కొనసాగుతుందో చూడాలి. ఆర్వోబర్ 1976 ప్రామాణికంగా తీసుకోవాలి. సేర్వర్, బాసా పహానీల ప్రకారమే అంటే ఇక్కట్లే సేల్ డీన్ తో కొనుగోలు చేసిన వాటిని ఎన్నో ఏండ్ల నుంచి పొషిషన్ లో ఉన్న వాటిని పీవోబీ మంచి తొలగించాలి. ప్రభుత్వ అనుమతులతో నిర్మించిన అపార్ట్మెంట్లపై నిషేధం ఎత్తేయ్యాలి. హెచ్ఎండీఏ, హుడా, టీజీ-అనుమతులు పొందిన ప్రాజెక్టులను 22వ వర్తింపజేయొద్దు.. ఒకవేళ అది ప్రభుత్వ భూమి అనుకుంటే అనుమతులు జారీ వారపై చర్యలు తీసుకోవాలి. జిల్లా స్థాయిలలో ప్రత్యేక 22ఏఈ భూములు ఏమయ్యాయి?మియాపూర్ సర్వే నం. 100లో రూ.వేల కోట్ల విలువైన ల్యాండ్ కి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులకు హక్కులు కల్పించారు. వెంటనే ఆధార్, ఈ కేవైసీ పూర్తి చేసే పట్టాదారు పాసు పుస్తకం జారీ దేశారు. పైగా ఈ సర్వే వంబరులోని ల్యాండ్ పై తయ విక్రయాలు చెల్లవని, పీనోటీలో పేర్కొన్నారు. కానీ ఈ అదృశ్య శక్తికి ఎలా కట్టబె జ్ఞారన్నది ప్రశ్న? ఈ విషయాన్ని శేరిలింగంపల్లి మండల తేనెన్యూ అధికారులను అడిగితే తమకేం తెలియడం బున్నారు. సర్వేను 100, 101 లోని 550 ఎకరా భూమి ఎంతో కాలంగా వివాదాస్పదంగానే కొనసాగు తుప్పది అందరూ అందినంత కబ్జా చేస్తూనే ఉన్నాడు.శేరిలింగంపల్లి మండలం బాజాగూడ సర్వే నం 27 లోని ప్రభుత్వ భూమి ఎంత? ఇప్పుడు ఎవరి పేరిట ఎంత విస్తీర్ణంఉండి?" అనే చెక్క తీస్తే వాస్తవాలు వెలుగులోకి వస్తాయి.. కలెక్టర్ ప్లన్ చేస్తే సీసీఎల్ హోల్లో పెట్టారు. తర్వాత ఏమైంది? క్లియరెన్స్ ఇచ్చారా? దశాబ్దాలుగా పట్టా భూమిగా మార్చాలన్న విజ్ఞప్తులకు ఏ ఐసిఎస్ అధికారి ఆర్టివో, ఏ తహశీల్దార్ నిర్ణయం తీసుకోలేదు. కానీ మూరేండ్ల క్రితం ఎలా, ఎవరి ఒత్తిడి మేరకు చేశారు. ఎవరి.. బాగిన్ నుంచి చేశారు?గండిపేట మండలం గంధంగూడ సర్వే సం. 51లో 9.36 ఏకరాల భూమిపై కలెక్టర్ తీసుకున్న నిర్ణయం వివాదా స్పదంగా మారింది. కనీసం అంతకు ముందు వరి చేసిన రఘునందన్ రావు వంటి సీనియర్ ఐసిఎస్ అధికారులు ఎందుకు తిరస్కరించారని కూడా స్టడీ చేయకుండానే గ్రీన్స్ సిగ్నల్ ఇచ్చారు. గండి పీట ర్ పంపిన రిపోర్టు మేరకు ట్రిబ్యునల్ ఆర్డర్ అంటూ జారీ చేసి దారరతం" చేసేవారు. ఇలాంటివి ఎన్నో ఉన్నాయి.

## పాలిటెక్నిక్ విద్యను విలీనం చేయొద్దు.

ప్రత్యేక సాంకేతిక విద్యను కొనసాగించాలి..



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** పాలిటెక్నిక్ విద్యను ఇతర విద్యా వ్యవస్థలో విలీనం చేయాలనే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని బెల్లంపల్లి పాలిటెక్నిక్ విద్యార్థులు డిమాండ్ చేసారు.ఈ సందర్భంగా పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో బుధవారం విద్యార్థులు ప్లకార్డులతో పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు సాంకేతిక విద్యలో పాలిటెక్నిక్ కోర్సులకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని,వాటి స్వతంత్రతను కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు.పాలిటెక్నిక్ విద్య ద్వారా డిప్లొమా పూర్తిచేసిన విద్యార్థులకు సాంకేతిక రంగంలో ఉపాధి అవకాశాలతో పాటు ఉన్నత విద్యకు వెళ్లే మార్గాలు కూడా ఉన్నాయని,పరిశ్రమలకు అవసరమైన ప్రాక్టికల్ పరిజ్ఞానం,సాంకేతిక నైపుణ్యాలను అందించడంలో పాలిటెక్నిక్ కళాశాలలు కీలక పాత్ర పోషిస్తున్నాయని వారు పేర్కొన్నారు.ఇలాంటి ప్రత్యేకత కలిగిన విద్యను మరో విద్యా వ్యవస్థలో విలీనం చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేసారు.పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన మౌలిక వసతులు,ప్రయోగశాలలు,సాంకేతిక బోధన,పరిశ్రమలతో అనుసంధానం వంటి అంశాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సరైన నిర్ణయం తీసుకోవాలని,పాలిటెక్నిక్ విద్యను యథాతథంగా కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.విలీన నిర్ణయంపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వడంతో పాటు విద్యార్థులు,అధ్యాపకులు,విద్యా నిపుణులతో చర్చించి తుది నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేసారు.పాలిటెక్నిక్ విద్యను పరిరక్షించేందుకు అవసరమైతే మరిన్ని దశల్లో ఆందోళనలు చేపడతామని,తమ సమస్యను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి,సాంకేతిక విద్యకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో తాండవ కృష్ణ ప్రతిభ

జడ్‌పీఎస్ఎస్ పాఠశాలలో ఘనంగా అభినందన...




**బెల్లంపల్లి (లోకల్ గైడ్) :** రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి పాఠశాలకు,ప్రాంతానికి గుర్తింపు తీసుకొచ్చిన తాండవ కృష్ణను జడ్‌పిఎస్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి రఘుబాబు,పిఈటి కిన్నెర పద్మ,పలువురు ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు.ఈ సందర్భంగా బుధవారం పాఠశాలలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఘనంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈనెల11నుండి13వరకు బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో తాండవ కృష్ణ తన క్రీడా నైపుణ్యాన్ని ప్రదర్శించి జట్టు ప్రథమ స్థానంలో నిలిచేందుకు చేసిన కృషి,పట్టుదల,క్రమశిక్షణతో చేసిన సాధన అభినందనీయమని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని,క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు ఆత్మవిశ్వాసం,క్రమశిక్షణను పెంపొందిస్తాయని ఆయన అన్నారు.తాండవ కృష్ణ భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో పాల్గొని పతకాలు సాధించి ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.పాఠశాల స్థాయి నుండే విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని వారు తెలిపారు.రాష్ట్ర సాయి పోటీల్లో రాణించి పాఠశాలకు కీర్తి గడించిన తాండవ కృష్ణను ఉపాధ్యాయులు తోటి విద్యార్థులు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి,రాజేశ్వరి,వెంకటేశ్వర్, సునీత,సత్యనారాయణ,శివ,వసంత్, రత్నం,శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## చందన పెల్లి గ్రామం మాజీ వార్డు 09సభ్యులు కాశి మల్ల విజయ్ కుమార్ టిఆర్ఎస్ లో చేరిక.




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. :** చందన పల్లి గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యులు కాశీ మల్ల విజయ్ కుమార్ కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో చందన పల్లి మాజీ సర్పంచ్ సురిగి రమేష్ గౌడ్,రెడ్డి కాలనీ మాజీ సర్పంచ్ ఎలుక శ్రీనివాస్ రెడ్డి,సీనియర్ నాయకులు తంతనపల్లి సాయిలు తంతనపల్లి శంకర్ చింత ఇంద్రయ్య దోమల పెల్లి ఎల్లయ్య పొడిచేటి గోపాల్ పాల్గొన్నారు

## భద్రాచలం మిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే





**భద్రాచలం, సెప్టెంబర్ 16 (రన్ న్యూస్):** భద్రాచలం అంబేద్కర్ సెంటర్‌లోని మిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం సేవల ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మిమ్స్ హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆది మోహన్‌రావు, సీనియర్ వైద్యులు డాక్టర్ కోటిరెడ్డి నేతృత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి భద్రాచలం నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు రిబ్బన్ కట్ చేసి రాజీవ్ ఆరోగ్యశ్రీ సేవలను ప్రారంభించారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు నగదు రహితంగా వివిధ రకాల వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. గుండె సంబంధిత వ్యాధులు, జనరల్ మెడిసిన్, న్యూరాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, పల్మనాలజీ, యూరాలజీ, కిడ్నీ సంబంధిత సమస్యలు, ఆర్థోపెడిక్, జాయింట్ సమస్యలు, కార్డియాలజీ, కార్డియోథొరాసిక్ సేవలతో పాటు లాపరోస్కోపిక్ శస్త్రచికిత్సలు వంటి వైద్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యమే అత్యంత ప్రాధాన్యమని అన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గించేలా ప్రభుత్వం ఆరోగ్య సేవలను మరింత అందుబాటులోకి తీసుకువస్తోందని పేర్కొన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు నగదు రహిత వైద్య చికిత్స అందించడం అభినందనీయమన్నారు. ప్రజలు ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా అవసరమైన సమయంలో వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని ఎమ్మెల్యే సూచించారు. మిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో ఆధునిక వైద్య సదుపాయాలు, అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల సేవలు అందుబాటులోకి రావడం వల్ల భద్రాచలం పరిసర ప్రాంత ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని సందర్శించిన జిల్లా కలెక్టర్




**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 16 లోకల్ గైడ్ :** కామారెడ్డి జిల్లా వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సందర్శించారు. ఈ సందర్భంగా వినాయకునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నైవేద్యం సమర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వినాయక చవితి వేడుకలను ప్రజలు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా పోలీసు అధికారులు చేపడుతున్న చర్యలను ఆయన అభినందించారు. ప్రజలు పోలీసు శాఖకు సహకరిస్తూ పండుగను ఆనందోత్సాహాలతో, ప్రశాంతంగా జరుపుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, ట్రాఫిక్ పోలీసు అధికారులు, సిబ్బంది, ఇతర పోలీసు అధికారులు, భక్తులు పాల్గొన్నారు. గణేష్ నిమజ్జనం రూట్ మ్యాప్‌ను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ గణేష్ నిమజ్జనం సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిమజ్జనం కోసం రూపొందించిన రూట్ మ్యాప్‌ను ప్రత్యేక బస్సులో ప్రయాణిస్తూ పరిశీలించారు. నిమజ్జనం సందర్భంగా గణేష్ విగ్రహాల ఊరేగింపుకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేపట్టాల్సిన చర్యలు, ట్రాఫిక్ మళ్లింపులు, భద్రతా ఏర్పాట్లపై అధికారులు సమీక్షించారు. ప్రధాన మార్గాల్లో భక్తులు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జన కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేలా పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు. నిమజ్జనం సందర్భంగా ప్రజలకు అవసరమైన సౌకర్యాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలను పటిష్టంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు పోలీసు, రెవెన్యూ, మున్సిపల్ తదితర శాఖల అధికారులకు సహకరించి గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి, మున్సిపల్ కమిషనర్ పర్వతాలు, తహసిల్దార్ హిమబిందు, సీఐ నరహరి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# వ్యాధి ముదరకముందే వైద్యం!

విశ్వనాథపల్లిలో ప్రత్యేక పశువైద్య శిబిరం.. రైతులకు కీలక సూచనలు చేసిన డాక్టర్ క్రాంతికుమార్





**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్) :** పశువులకు సోకే వ్యాధులను తొలిదశలోనే గుర్తించి సకాలంలో వైద్యం అందిస్తే వ్యాధి తీవ్రతను అరికట్టవచ్చని మండల పశువైద్యాధికారి డాక్టర్ క్రాంతికుమార్ అన్నారు. పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బుధవారం విశ్వనాథపల్లిలో ప్రత్యేక పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరాన్ని సర్పంచ్ ఇస్లావత్ రాజు, ఉప సర్పంచ్ బొమ్మల ధనమ్మ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ క్రాంతికుమార్ మాట్లాడుతూ పశువుల్లో గర్భకోశ వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స చేయించాలని సూచించారు. వ్యాధి ముదిరిన తర్వాత చికిత్స చేయడం కంటే ముందుగానే గుర్తించడం ద్వారా పశువుల ఆరోగ్యాన్ని కాపాడటంతో పాటు రైతులకు కలిగే ఆర్థిక నష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. పశువులకు సమతుల్య పోషకాహారం, అవసరమైన ఖనిజ లవణాలు అందించడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపరచవచ్చన్నారు. ఎద లక్షణాలను సకాలంలో గుర్తించి సరైన సమయంలో కృత్రిమ గర్భధారణ చేయించడం ద్వారా సంతానోత్పత్తి సామర్థ్యాన్ని పెంచవచ్చని వివరించారు. సెక్స్ సార్టెడ్ సీమెన్ వినియోగం, దాని ప్రయోజనాలపై రైతులకు అవగాహన కల్పించారు. పశువుల ఆరోగ్య పరిరక్షణ, సంతానోత్పత్తి మెరుగుదల లక్ష్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు పశువుల్లో కనిపించే అనారోగ్య లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పశువైద్యులను సంప్రదించాలని సూచించారు.కార్యక్రమంలో వార్డు సభ్యులు బొగ్గారపు ముఖర్జీ, గోపాలమిత్ర సూపర్వైజర్ వెంకటేష్, గోపాలమిత్రులు రేగళ్ల మంగయ్య, సురభి శ్రీకాంత్, సమ్మయ్య, మోత్కూరి రామారావు, రవి, గ్రామ పెద్దలు వల్లభినేని ప్రభాకర్, వడ్డె వెంకటేశ్వర్లు, తాతా అచ్చారావు, వడ్డె రమేష్, తమ్మినేని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చర్లలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** చర్ల మండల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ దొడ్డి తాతారావు అధ్యక్షతన ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భద్రాచలం నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి రావులపల్లి రాంప్రసాద్, మాజీ ఇన్‌చార్జి మనే రామకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలకు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు సూచించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. మండలంలో పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ కార్యక్రమాలను విజయవంతం చేసిన నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. భద్రాచలం, దుమ్ముగూడెం మండలాల్లో ఇసుక లారీల కారణంగా జరుగుతున్న ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని, తాలిపేరు నీటితో కాలువలను నింపాలని, భద్రాచలం నుంచి చర్ల వరకు రహదారి పనులను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలపై పంచాయతీల వారీగా కార్యక్రమాలు నిర్వహించి ప్రజా సమస్యలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కో-కన్వీనర్ ఐనవోలు పవన్, సీనియర్ నాయకులు ఎస్.డి. అజీజ్, యడ్ల రామదాసు, కాకి అనిల్, కుప్పాల నిరంజన్, తోటపల్లి మాధవరావు, గోరింట్ల వెంకటేశ్వరరావు, ఎన్నమూరి సృజన్, గాదంశెట్టి కిషోర్, పాసిగంటి సంతోష్, ఎస్కే షాదిక్, కారం కన్నారావు, అలవాల కృష్ణ, కనుక వీరభద్రం, వేములవాడ కృష్ణతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మానవత్వానికి నిదర్శనం - హర్ష కేతన్ ఫౌండేషన్ ప్రారంభం

మధిర టౌన్ ఎస్ఐ నవిత చేతుల మీదుగా ప్రారంభోత్సవం



**మధిర, సెప్టెంబర్,16: లోకల్ గైడ్:** సమాజ సేవే లక్ష్యంగా హర్ష కేతన్ ఫౌండేషన్ ను మధిరలో ఘనంగా ప్రారంభించారు. మధిర టౌన్ ఎస్ఐ నవిత గారు ముఖ్య అతిథిగా హాజరై ఫౌండేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్ఐ నవిత మాట్లాడుతూ.. హర్ష కేతన్ ఫౌండేషన్ ద్వారా పేద విద్యార్థులకు విద్య, నిరుపేదలకు అండగా నిలవడం అభినందనీయమని అన్నారు. సమాజంలో అందరూ ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, సేవా భావంతో ముందుకు సాగాలని సూచించారు. ఫౌండేషన్ నిర్వాహకులు మాట్లాడుతూ.. తమ ఫౌండేషన్ ద్వారా పేదలకు నిత్యావసర సరుకులు, విద్యార్థులకు పుస్తకాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. ఎస్ఐ నవిత గారు తమ ఫౌండేషన్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లంకా కొండయ్య గారు, సర్పంచ్ సిద్ది పోగు ప్రసాద్ గారు, పుతుంపాక కృష్ణ ప్రసాద్ గారు ఎమ్మార్పీఎస్ నాయకులు దాస్ గారు ఫౌండేషన్ సభ్యులు, స్థానిక ప్రజలు, స్థానిక ప్రజాప్రతినిధులు ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చలో ఐటీడీఏ ఆదివాసీ మార్చ్‌ను జయప్రదం చేయండి



**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** సెప్టెంబర్ 21న భద్రాచలంలో నిర్వహించనున్న చలో ఐటీడీఏ ఆదివాసీ మార్చ్‌ను జయప్రదం చేయాలని తుడుందెబ్బ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు తుడుందెబ్బ ఆధ్వర్యంలో బుధవారం చర్లలోని కార్యాలయ ఆవరణలో ఆదివాసీ ఉద్యమ వీరుడు కొమరం భీమ్ విగ్రహం ఎదుట చర్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పూజారి సామ్రాజ్యం చేతుల మీదుగా పోస్టర్, కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా తుడుందెబ్బ రాష్ట్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు వాసం మునలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆదివాసీల జీవితాలు మరింత ఇబ్బందులకు గురవుతున్నాయని ఆరోపించారు. ఐటీడీఏలను నిర్వీర్యం చేసి ఆదివాసీల ఉద్యోగాలను మైదాన ప్రాంతాలకు తరలిస్తున్నారని విమర్శించారు. ఇటీవల విడుదలైన పోలీసు నియామక ప్రక్రియలోనూ ఆదివాసీ నిరుద్యోగ యువతకు అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. ప్రభుత్వం తమకు కేటాయించిన వాటాను జీవో 109 ప్రకారం అందించాలని డిమాండ్ చేశారు. 1960 వడ్డీ వ్యాపార నిషేధ చట్టం అమల్లో ఉన్న ఏజెన్సీ ప్రాంతాల్లో వలస గిరిజనేతరులు వడ్డీ వ్యాపారం చేస్తూ ఆదివాసీల జీవితాలను ఇబ్బందులకు గురిచేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సెప్టెంబర్ 21న నిర్వహించనున్న ఐటీడీఏ ఆదివాసీ మార్చ్‌కు ఆదివాసీ ప్రజలు, యువత, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని వాసం మునలయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు వాల్లే శ్రీకాంత్, జిల్లా సీనియర్ నాయకుడు పూనెం వరప్రసాద్, మండల అధ్యక్షుడు తాటి రామకృష్ణ, మండల కార్యనిర్వాహక అధ్యక్షుడు పూనెం రవికిరణ్, కోశాధికారి కలం శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సోడి రవీంద్ర, సహాయ కార్యదర్శి తుర్రం ఆదినారాయణ, సంస్థాగత కార్యదర్శి తాటి శ్రీను, మడప అనిల్ కుమార్, సోడి సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ విమోచన, ప్రధాని జన్మదినఉత్సవాలు

బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్



నారాయణపేట సెప్టెంబర్ 16:నారాయణపేట జిల్లా కేంద్రంలో ఈ నెల 17న తెలంగాణ విమోచన దినో త్సవం,ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన వేడుకలు నిర్వహి స్తున్నట్లు జిల్లా బిజెపి అధ్య క్షుడు కొండా సత్యయాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. విమోచన దినోత్సవం సంద ర్భంగా ఉదయం 9 గంటల కు పార్టీ కార్యాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంనిర్వహిస్తున్నట్లు తెలిపారు.అనంతరం ప్రధా ని నరేంద్రమోడీ జన్మదినా న్ని పురస్కరించుకుని గొడు గుగేరి అభయాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అలాగే సాయం త్రం 6గంటల నుంచి7 గంట లవరకు ప్రతి ఇంటా సామూహిక దీపోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపా రు.ఈ కార్యక్రమాల్లో కార్యక ర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఫోటో రైట్ అప్:1.బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్య యాదవ్

# నల్లగొండ పట్టణంలోని సున్నిత ప్రాంతాల్లో గణేష్ మండపాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ .

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్:** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నల్లగొండ పట్టణంలోని కమ్యూనల్‌గా సున్నితమైన, మిశ్రమ జనాభా ఉన్న ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ సందర్శించి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు.మండపాల నిర్వాహకులతో మాట్లాడి ఉత్సవాల నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు.గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో, సోదరభావంతో నిర్వహించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వాహకులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు.మండపాల వద్ద 24 గంటల పాటు వాలంటీర్లను అందుబాటులో ఉంచాలని, నిర్వాహకులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.మండపాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి నిరంతరం పనిచేసేలా చూడాలని, మండపం పరిసరాలు, ప్రవేశ-- నిష్క్రమణ మార్గాలు స్పష్టంగా కనిపించే విధంగా కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రతి గణేష్ మండపాన్ని ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో పాటు జియో ట్యాగింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని నిర్వాహకులకు సూచించారు.అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ సేఫ్టీ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, విద్యుత్ వైర్లు, స్విచ్ బోర్డులు, జనరేటర్లు తదితరాలను సురక్షితంగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. మండపాల వద్ద అవసరమైన అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు.మైనర్ విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు గైర్హాజరై గణేష్ మండపాల వద్ద ఉండకుండా మండపాల నిర్వాహకులు ప్రత్యేక



శ్రద్ధ తీసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించడంతో పాటు విద్యార్థుల చదువులకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్వాహకులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలకు గైర్హాజరై గణేష్ మండపాల వద్ద కనిపించే విద్యార్థులకు వారి తల్లిదండ్రులు, మండపాల నిర్వాహకుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించి, విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించనున్నట్లు తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు తమ పిల్లలు పాఠశాలలు, కళాశాలలకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా, చదువులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా ఎస్పీ కోరారు.మండపాల వద్ద ఏర్పాటు చేసిన సౌండ్ సిస్టమ్‌ను నిబంధనల ప్రకారం మాత్రమే వినియోగించాలని, నిర్ణీత సమయం అనంతరం శబ్ద కాలుష్యాన్ని పూర్తిగా నిలిపివేయాలని ఎస్పీ తెలిపారు. ఇతర మతాల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఎలాంటి పాటలు, నినాదాలు లేదా కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు.మండపాలకు వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా వాహనాల పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.మండపాల వద్ద అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపించినా, ఏదైనా సమస్య లేదా అవాంఛనీయ పరిస్థితి తలెత్తినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే వదంతులు, తప్పుడు ప్రచారాలను నమ్మకుండా, వాటిని ఫార్వర్డ్ చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.సున్నిత ప్రాంతాల్లో పోలీసుల నిరంతర నిఘా, పెట్రోలింగ్, బందోబస్తు చర్యలు కొనసాగుతున్నాయని ఎస్పీ తెలిపారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని పేర్కొన్నారు.గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా, సోదరభావంతో, అన్ని వర్గాల ప్రజల మనోభావాలను గౌరవిస్తూ నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులు, ప్రజలు పోలీస్ శాఖకు పూర్తిగా సహకరించాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట నల్లగొండ డీఎస్పీ శ్రీ కే. శివరాం రెడ్డి, ఎస్బీ సీఐ నాగరాజు, నల్లగొండ 1 టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా నాయి బ్రాహ్మణ దినోత్సవ వేడుకలు

నాయి బ్రాహ్మణ వృద్ధులకు ఘన సన్మానం..

అనంతరం బైక్ ర్యాలీ

**చర్ల : లోకల్ గైడ్ న్యూస్ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో నాయి బ్రాహ్మణ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. చర్ల మండల నాయి బ్రాహ్మణ సేవా సంఘం 500/82 ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు, నాయకులు, మహిళలు, యువత, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా కులదైవం ధన్వంతరి స్వామికి నాయి బ్రాహ్మణ నాయకురాలు పంబి కుమారి జ్యోతి ప్రజ్వలన చేసి పూజా కార్యక్రమాలను ప్రారంభించారు. జిల్లా నాయకులు గోరింట్ల వెంకటేశ్వరరావు కొబ్బరికాయ కొట్టి పూజల్లో పాల్గొన్నారు. రాష్ట్ర నాయకులు తోటపల్లి మాధవరావు నాయి బ్రాహ్మణ జెండాను ఆవిష్కరించారు. సీనియర్ నాయకులు తోటపల్లి రాంబాబు సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తోటపల్లి రమణ మాట్లాడుతూ నాయి బ్రాహ్మణుల కులవృత్తి కేవలం జుట్టు కత్తిరించడం, గడ్డం చేయడం మాత్రమే కాదన్నారు. పూర్వకాలం నుంచి గ్రామీణ సమాజంలో వ్యక్తిగత పరిశుభ్రత, అలంకరణతో పాటు వివాహాలు, నిశ్చితార్థాలు, పండుగలు, ఇతర శుభకార్యాల్లో నాయి బ్రాహ్మణులు కీలక సేవలు అందిస్తున్నారని తెలిపారు. తాతలు, తండ్రుల నుంచి పిల్లలకు వృత్తి నైపుణ్యాలను అందిస్తూ తరతరాలుగా కులవృత్తిని కొనసాగిస్తున్నామని చెప్పారు. నాయి బ్రాహ్మణుల సంప్రదాయ క్షౌరవృత్తిని ప్రభుత్వం గుర్తించి భవిష్యత్ తరాలకు అందేలా ప్రత్యేక పరిరక్షణ చర్యలు





చేపట్టాలని తోటపల్లి రమణ కోరారు. కార్పొరేట్ సెలూన్లకు సంబంధించి తగిన నిబంధనలు తీసుకురావడంతో పాటు నాయి బ్రాహ్మణుల వృత్తికి సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కులవృత్తిని, కులాన్ని కించపరిచేలా మాట్లాడే వారిపై చర్యలు తీసుకునేలా నిబంధనలు రూపొందించాలని కోరారు. వృత్తి నిర్వహణకు ఆర్థిక ప్రోత్సాహం కల్పించాలని, సెలూన్లు ఏర్పాటు చేసుకునేందుకు సబ్సిడీ, తక్కువ వడ్డీ రుణాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక హెయిర్ సెలూన్లు, బ్యూటీ పార్లర్లు తదితర రంగాల్లో యువతకు ఉచిత వృత్తి శిక్షణ అందించాలని కోరారు. నాయి బ్రాహ్మణ యువతకు స్వయం ఉపాధి పథకాలు, ఉపాధి అవకాశాలు కల్పించి కులవృత్తిని కొనసాగించేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నాయి బ్రాహ్మణుల కులవృత్తికి సామాజిక గౌరవం కల్పించడంతో పాటు వృత్తిపై ఆధారపడిన కుటుంబాలకు ఆరోగ్య బీమా, ప్రమాద బీమా, ఇతర సంక్షేమ పథకాలు అందించాలని నాయకులు కోరారు. కులవృత్తి కేవలం ఉపాధి మాత్రమే కాదని, తరతరాలుగా కొనసాగుతున్న సంప్రదాయమని పేర్కొన్నారు. శాసనసభల్లో నాయి బ్రాహ్మణుల సమస్యలపై బలంగా మాట్లాడేలా రాజకీయ ప్రాతినిధ్యానికి అవకాశం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా 60 సంవత్సరాలు దాటిన నాయి బ్రాహ్మణ వృద్ధులను ఘనంగా సన్మానించారు. అనంతరం నాయి బ్రాహ్మణ నినాదాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ గౌరవ సలహాదారు తోటపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కోండ్రు హరీష్, ప్రచార కార్యదర్శి గోరంట్ల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి సుంకర రాజేష్, కోశాధికారులు అయినవిల్లి శ్రీను, నేదునూరి చక్రవర్తి తదితరులతో పాటు నాయి బ్రాహ్మణ నాయకులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# నేడు విశ్వకర్మ జయంతి

వేడుకలను విజయవంతం చేద్దాం



నారాయణ పేట సెప్టెంబర్ 16:మాగనూరు మండల కేంద్రం లో ఉమ్మడి మండ లం ఆధ్వర్యంలో 4 సంవ త్సరము విశ్వ కర్మ జయం తి ని ఘనంగా నిర్వహిస్తు న్నట్లు ఉమ్మడి మండల గౌరవ అధ్యక్షులు కృష్ణయ్య ఆచారి, అధ్యక్షులు మోనేష్ ఆచారి, ప్రధాన కార్యదర్శి కాళప్ప ఆచారి, కోశాధికారి కమ్మరి దేవేంద్రప్ప, కార్యద ర్శి వడ్ల విజయ్ కుమార్ తెలిపారు,ఈ సందర్భంగా గురువారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు స్వామి వారిని ఊరేగింపు కార్యక్రమం ఉన్నట్లు అనం తరం పూజలు, తీర్థ ప్రసాదాలు, అన్న ప్రసాదం కార్యక్రమం నిర్వహిస్తున్న ట్లు తెలిపారు,మాగనూరు కు చెందిన అవుసలి వెంక టేష్ చారి దంపతులు అన్న ప్రసాదం కార్యక్రమం ఏర్పా టు చేసినట్లు నిర్వాహ కులు తెలిపారు, ఈ కార్య క్రమానికి గ్రామ ప్రజాప్రతిని ధులు, గ్రామ పెద్దలు విశ్వ బ్రాహ్మణులు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు,

ఫోటో రైట్ అప్ 2.సమావేశంలో మాట్లాడుతున్న విశ్వకర్మ నాయకులు

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమం



**నారాయణపేట సెప్టెంబర్ 16:** తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మాగనూరు మండల కేంద్రనీకి చెందిన ముష్టి రాజు కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రెండు లక్షల రూపాయల చెక్కును బుధవారం భార్య ముష్టి శిల్పకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా సెక్రెటరీ ఆనంద్ గౌడ్. సర్పంచ్ తనయుడు దండు సత్యనారాయణ మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాకిటి శ్రీనివాసులు సీనియర్ నాయకులు చక్రపాణి రెడ్డి. దండు బసవరాజ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షు లు దండు ఆనంద్. బుక్క మౌలాలి ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఫోటో రైట్ అప్:4.చెక్కు అందజేస్తున్న నాయకులు

## సిఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమం



**నారాయణపేట సెప్టెంబర్ 16:** తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మాగనూరు మండల కేంద్రనీకి చెందిన ముష్టి రాజు కు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రెండు లక్షల రూపాయల చెక్కును బుధవారం భార్య ముష్టి శిల్పకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నారాయణ పేట జిల్లా సెక్రెటరీ ఆనంద్ గౌడ్. సర్పంచ్ తనయుడు దండు సత్యనారాయణ మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాకిటి శ్రీనివాసులు సీనియర్ నాయకులు చక్రపాణి రెడ్డి. దండు బసవరాజ్ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షు లు దండు ఆనంద్. బుక్క మౌలాలి ముఖ్యమంత్రి సహాయ నిధుల చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు

ఫోటో రైట్ అప్:5.చెక్కు అందజేస్తున్న నాయకులు

## దీపం వెలిగిస్తారు..ప్రధానికి ...అండగా నిలబడదాం

కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు





**నారాయణపేట సెప్టెంబర్ 16**: ప్రధాని నరేంద్రమోడీ జన్మదినం సందర్భం గా ఈ నెల 17న ప్రతి ఒక్కరూ దీపం వెలిగించి మోడీకి అండగా నిలబడదాం అని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామా జీ కోరారు.ఆశీస్సుల జ్యోతి వెలి గించి వికాసిత్ భారత్ 2047 లక్ష్యం సాధనకు ప్రధాని నరేంద్ర మోదీకి మరింత శక్తి, ఆయుష్షు కోసం ప్రార్థిద్దామని పిలుపు నిచ్చారు.ప్రజా సేవే దేశ సేవ అని నమ్మిన మన నాయకుడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నిరంతరం గత 25 ఏళ్లుగా ప్రజా సేవ లో అలు పెరుగకుండా సేవలు అంది స్తున్నార న్నారు. కరోనా కష్టకాలంలో కూడా భారత దేశాన్ని ముందుకు నడిపి, ఆత్మ విశ్వాసం తో కరోనా ఎదు ర్కొన్నాం. ఉగ్రవాదం పై ఉక్కు పదం మోపి అణిచి వేస్తూ అరికడు తున్నార న్నారు.నక్సలిజం ముక్త్ భారత్ లక్ష్యంతో నక్సలిజం అంతం చేశారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంతో అడుగులు వేస్తున్న, మన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కోసం సాయంత్రం 6గంటల నుంచి 7గంటల మధ్య ఆశీస్సుల దీపం వెలి గిద్దానన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని, దీర్ఘాయుష్షుతో దేశానికి మరింత సేవ చేయాలనీ భగవంతుడిని ప్రార్థిస్తూ వారికీ మరింత శక్తి, ఆయుష్షు ఇవ్వాలని ప్రతి ఒక్కరు తమ ఇండ్ల ముందు ఆశీస్సుల దీపం వెలిగిద్దామని ఆశీస్సుల దీపం నేను వెలిగిస్తున్న, మీరు వెలిగించండనీ కోరారు.

ఫోటో రైట్ అప్:6.నందు నామాజీ

## రేగళ్ల తండా ఆశ్రమ పాఠశాలలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీ

మెనూ అమలులో నిర్లక్ష్యం.. వార్డెన్‌కు షోకాజ్ నోటీసు



**కొత్తగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :** లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల తండాలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించిన ఆయన, అక్కడ అపరిశుభ్రతతో పాటు చెత్త ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచి విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం పాఠశాలలోని ఎన్‌సీసీ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్.. ఎన్‌సీసీలో ఉన్న విద్యార్థుల సంఖ్య, గత ఏడాది ఉత్తీర్ణత శాతం తదితర వివరాలను ఉపాధ్యాయులు, అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. తదుపరి బాలుర వసతి గృహాన్ని పరిశీలించిన కలెక్టర్, విద్యార్థులకు అందుతున్న వసతి, తాగునీరు, పారిశుద్ధ్యం, భోజనం తదితర సౌకర్యాలను పరిశీలించారు. వంటశాల, నిల్వ గదులను తనిఖీ చేసి అక్కడ నిల్వ ఉంచిన సరుకులు, ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. వంటశాలలోని ఆర్వో నీటి శుద్ధి కేంద్రం పనిచేయకపోవడాన్ని గమనించిన కలెక్టర్, వెంటనే అవసరమైన మరమ్మతులు చేపట్టి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడిన కలెక్టర్, వారికి అందుతున్న సౌకర్యాలు, భోజనం, తాగునీరు తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు వడ్డిస్తున్న ఆహార పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం ప్రతిరోజూ నాణ్యమైన, పౌష్టికాహారం అందేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. బుధవారం మెనూలో చికెన్ అందించాల్సి ఉన్నప్పటికీ విద్యార్థులకు వడ్డించిన భోజనంలో చికెన్ లేకపోవడాన్ని కలెక్టర్ గమనించారు. మెనూ ప్రకారం ఆహారం అందించడంలో నిర్లక్ష్యానికి తావులేదని స్పష్టం చేస్తూ, సంబంధిత వార్డెన్‌కు షోకాజ్ నోటీసు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమం, ఆరోగ్యం విషయంలో అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఈ తనిఖీల్లో లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో సుచిత్ర, ఉపాధ్యాయులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## విద్యార్థులకు ఏకరూప దుస్తులు.. షూస్ పంపిణీ

**సర్పంచ్ హేమలత బాలాజీ చేతుల మీదుగా పంపిణీ..**

**హెడ్‌మాస్టర్ అజ్మీరా వీరు నాయక్ ఆధ్వర్యంలో కార్యక్రమం**



**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్):** మండలంలోని పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మోకాళ్లగుంపు ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, షూస్ పంపిణీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. పోలంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ హేమలత బాలాజీ తన చేతుల మీదుగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు, షూస్ అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు వారి సంక్షేమానికి అవసరమైన సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా కృషి చేయాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్, పోలంపల్లి మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్, సహ ఉపాధ్యాయులు బానోత్ మంగీలాల్, ఆయా ఈసాల కౌసల్య తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలకు ఆత్మీయ పిలుపు





**కుత్బుల్లాపూర్: సెప్టెంబర్ 16 (లోపల గైడ్ ప్రతినిధి) :** గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుని ఆశీస్సులు పొందాలని ఎంసీబీఏ యూత్ అసోసియేషన్ సభ్యులు కోరారు. ఈ మేరకు వారు జాలిగం రాజేష్‌ను కలిసి ఉత్సవాలకు హాజరై విజయవంతం చేయాలని ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గణపతి నవరాత్రి ఉత్సవాల ప్రాధాన్యతను వివరించిన సభ్యులు.. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలను నిర్వహించడంతో పాటు ప్రజలంతా ఐక్యంగా పాల్గొనాలని ఆకాంక్షించారు. గణనాథుని ఆశీస్సులతో ప్రతి ఒక్కరి జీవితంలో సుఖశాంతులు, సంతోషాలు వెల్లివిరియాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంసీబీఏ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బలరాం, ప్రధాన కార్యదర్శి బాలరాజ్, కోశాధికారి పరమేష్, చిన్న చింటూ, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలకు జాలిగం రాకేష్‌కు ఆహ్వానం





**కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** ప్రసూన్‌నగర్ కాలనీలోని శ్రీ కోదండ రామాలయంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలకు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు జాలిగం రాకేష్‌ను ఆలయ కమిటీ సభ్యులు ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు జాలిగం రాకేష్‌ను కలిసి ఉత్సవాలకు కుటుంబ సమేతంగా హాజరై గణనాథునికి నవరాత్రి పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆత్మీయంగా కోరారు. భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు. గణపతి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావంతో పాటు ఐక్యతను పెంపొందించేలా నిర్వహించాలని వారు పేర్కొన్నారు. గణనాథుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



**లోకల్ గైడ్ తెలంగాణ/ రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం :** కేశంపేట మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని షాద్‌నగర్ తాలూకా ధార్మిక సెల్ కన్వీనర్ పసుల నర్సింహ యాదవ్ కోరారు. రేపు తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా కేశంపేట మండల ఎమ్మార్వో , ఎంపీడీవో తో పాటు అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తమ తమ కార్యాలయాల్లో కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడిన వీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, వారి పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రభుత్వ అధికారుల ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించాలని పసుల నర్సింహ యాదవ్ కోరారు.

## యువ ఆపదమిత్రల శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ అంకిత్



**కొత్తగూడెం : లోకల్ గైడ్ న్యూస్ :** విపత్తులు సంభవించిన సమయంలో తక్షణమే స్పందించి ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించడంలో ఆపదమిత్రలు కీలక పాత్ర పోషించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలం చాతకొండలోని 6వ బెటాలియన్ తెలంగాణ ప్రత్యేక పోలీసు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న యువ ఆపదమిత్రల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ అంకిత్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 6వ బెటాలియన్‌కు చేరుకున్న కలెక్టర్‌కు బెటాలియన్ సిబ్బంది గౌరవ వందనం సమర్పించారు. అనంతరం కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ భౌగోళిక, వాతావరణ పరిస్థితుల వైవిధ్యం కారణంగా దేశంలో వివిధ రకాల విపత్తులు సంభవించే అవకాశం ఉందన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గోదావరి వరదలు, ఆకస్మిక వరదలు, పట్టణ ప్రాంతాల్లో నీట మునక, అటవీ అగ్నిప్రమాదాలు, పారిశ్రామిక ప్రమాదాలు తదితర విపత్తులు సంభవించే అవకాశం ఉన్నందున స్థానికంగా శిక్షణ పొందిన యువత అందుబాటులో ఉండటం ఎంతో అవసరమన్నారు. అధికారిక సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకునేలోపు శిక్షణ పొందిన ఆపదమిత్రలు తక్షణ సహాయక చర్యలు చేపట్టడం ద్వారా ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని తెలిపారు. విపత్తుల సమయంలో శారీరక దృఢత్వంతో పాటు మానసిక అప్రమత్తత, సమయస్ఫూర్తి, పరిస్థితిని వేగంగా అంచనా వేసే సామర్థ్యం, సరైన నిర్ణయం తీసుకునే నైపుణ్యం ఎంతో కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. శిక్షణలో భాగంగా ప్రామాణిక నిర్వహణ విధానాలు, సమాచార ప్రసారం, రక్షణ పరికరాల వినియోగం, బృంద సమన్వయం వంటి అంశాలను పూర్తిగా నేర్చుకోవాలని సూచించారు. విపత్తు నిర్వహణ కేవలం తరగతి గదిలో నేర్చుకునే అంశం కాదని, క్షేత్రస్థాయిలో నిరంతర సాధన, కృత్రిమ సాధనల ద్వారా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాల్సి ఉంటుందని అన్నారు. శిక్షణను పూర్తి ఏకాగ్రతతో తీసుకుని, నేర్చుకున్న అంశాలను పదేపదే సాధన చేసి జిల్లాకు ఉపయోగపడేలా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. అవసరమైన రక్షణ పరికరాలు, కిట్లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. 6వ బెటాలియన్ కమాండెంట్ పి.సి.వి. రమణ మాట్లాడుతూ విపత్తులు సంభవించిన తొలి కొన్ని నిమిషాలు అత్యంత కీలకమన్నారు. అధికారిక సహాయక బృందాలు సంఘటనా స్థలానికి చేరుకునేలోపు స్థానికంగా శిక్షణ పొందిన ఆపదమిత్రలు వేగంగా స్పందించి ప్రాథమిక సహాయక చర్యలు చేపట్టగలరని తెలిపారు. శిక్షణలో పడవ నిర్వహణ, తాళ్ల సహాయంతో రక్షణ చర్యలు, పైకి ఎక్కడం, కిందికి దిగడం, కొండలెక్కడం, వివిధ రకాల ముడుల వినియోగం వంటి ప్రాయోగిక అంశాలను పూర్తిగా నేర్చుకోవాలని సూచించారు. అనంతరం ఆపదమిత్రలకు జిల్లా కలెక్టర్ అంకిత్ చేతుల మీదుగా శిక్షణ కిట్లను అందజేశారు. విపత్తుల సమయంలో సహాయక చర్యల్లో స్వచ్ఛందంగా పాల్గొనేందుకు ముందుకు వచ్చిన ఆపదమిత్రలకు ప్రత్యేక శిక్షణ అందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. శిక్షణ పొందుతున్న ప్రతి ఆపదమిత్రకు మూడు సంవత్సరాల కాలానికి రూ.5 లక్షల బీమా సదుపాయం కల్పించనున్నట్లు వెల్లడించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మొత్తం 416 మంది ఆపదమిత్రులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇందులో భాగంగా తొలి విడతగా 120 మందికి శిక్షణ ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ మార్గదర్శకాల మేరకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఈ శిక్షణ అందిస్తున్నారు. నెహ్రూ యువ కేంద్రాలు, జాతీయ సేవా పథకం, మై భారత్, స్కౌట్స్ అండ్ గైడ్స్ తదితర సంస్థల ద్వారా ఎంపికైన యువతకు శిక్షణ ఇస్తున్నారు. సెప్టెంబర్ 16 నుంచి 22వ తేదీ వరకు జరిగే ఈ శిక్షణలో విపత్తుల రకాలు, ప్రకృతి, మానవ తప్పిదాల వల్ల సంభవించే విపత్తులు, ముందస్తు చర్యలు, విపత్తుల సమయంలో స్పందన, అనంతరం చేపట్టాల్సిన సహాయక చర్యలు, ప్రథమ చికిత్స, రక్షణ పరికరాల వినియోగం, పడవను అమర్చడం, విడదీయడం, ప్రారంభించడం, నిర్వహించడం, తాళ్ల సహాయంతో రక్షణ చర్యలు, కొండలెక్కడం, వివిధ రకాల ముడులు తదితర అంశాలపై సైద్ధాంతిక, ప్రాయోగిక శిక్షణ అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ శ్రీధర్ రాజా, సహాయ కమాండెంట్ మరియా దాస్, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ శిరీష, ఎంపీడీవో సుచిత్ర, పోలీసు, రెవెన్యూ, విపత్తు నిర్వహణ శాఖల అధికారులు, శిక్షకులు, ఆపదమిత్రలు తదితరులు పాల్గొన్నారు.



## 22ఏ భూముల పరిరక్షణకు తెలంగాణా టీడీపీనాయకుల వినతి పత్రం

**ప్రభుత్వ భూములపై సమగ్ర వివరాలు వెల్లడించాలని డిమాండ్**



**పెద్దపల్లి, సెప్టెంబర్ 16:(లోకల్ గైడ్ ) :** తెలంగాణలో 22ఏ నిషేధిత భూముల జాబితాలో ఉన్న అసైన్డ్ భూములు, సీలింగ్ భూములు, దేవాదాయ భూములు, ఇతర ప్రభుత్వ భూముల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ తెలంగాణ తెలుగుదేశం పార్టీ నాయకులు బుధవారం పెద్దపల్లి జిల్లా రెవెన్యూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. తెలంగాణ టీడీపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ బి. సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో పాటు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ భూముల విషయంలో తీసుకున్న నిర్ణయాలపై ప్రజలకు స్పష్టమైన సమాచారం అందించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న అసైన్డ్ భూములు, సీలింగ్ భూములు, దేవాదాయ భూములు, ఇతర ప్రభుత్వ భూములను ఏ మేరకు ప్రైవేటు సంస్థలకు, కంపెనీలకు లేదా ఇతర సంస్థలకు బదలాయించారో ప్రభుత్వం సమగ్ర వివరాలను ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములు భవిష్యత్ తరాలకు కూడా ఉపయోగపడేలా వాటి పరిరక్షణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. 22ఏ కింద ఉన్న భూముల రికార్డులను సమగ్రంగా పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా జరిగిన బదలాయింపులు, రిజిస్ట్రేషన్లు ఉంటే వాటిపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. తెలంగాణలో భూముల రికార్డులు, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, ఎండోమెంట్ భూములకు సంబంధించిన వ్యవహారాలు రెవెన్యూ పరిపాలనలో భాగంగా ఉన్నాయి. అలాగే పెద్దపల్లి జిల్లాలో 22ఏ జాబితాలో ఉన్న భూములపై సమగ్ర నివేదిక రూపొందించి, వాటి ప్రస్తుత స్థితి, విస్తీర్ణం, గతంలో జరిగిన లావాదేవీలు, ప్రభుత్వానికి సంబంధించిన వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపెల్లి సత్యనారాయణ, కోటగిరి పాపయ్య, అక్కపాక తిరుపతి, అందే భాస్కర్ చారి, ఎం.డి. వాజీద్, పెరక శ్రీనివాస్, సంఘపు రాజు, కోళ్ల కిషన్, చందర్, ఓదెలు, కీర్తి సత్తయ్య, దేవనపల్లి లక్ష్మణ్, చిటికెల రాజలింగు తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా కృషి: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

**జిల్లా పోలీస్ సిబ్బందికి రెయిన్ కోట్స్ అందజేసిన జిల్లా ఎస్పీ.**




**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ . :** పోలీస్ సిబ్బంది సంక్షేమానికి జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. వర్షాకాలంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సిబ్బందికి రెయిన్ కోట్స్ అందజేశారు. వర్షాలు కురుస్తున్న సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు, పెట్రోలింగ్, ఇతర విధుల్లో సిబ్బంది నిరంతరం విధులు నిర్వహించాల్సి ఉంటుందని, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా వారు సమర్థవంతంగా విధులు నిర్వహించేలా అవసరమైన సౌకర్యాలు కల్పించడం పోలీస్ శాఖ బాధ్యత అని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ వర్షాకాలంలో పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రెయిన్ కోట్స్ అందజేయడం జరిగిందని తెలిపారు. ప్రజల భద్రత కోసం ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో కూడా క్రమశిక్షణతో, అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న ప్రతి ఒక్క పోలీస్ సిబ్బందికి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని అన్నారు. సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహించడంతో పాటు ఆరోగ్యం, సంక్షేమం పట్ల కూడా శ్రద్ధ వహించాలని ఎస్పీ సూచించారు. విధి నిర్వహణలో సిబ్బందికి ఏవైనా సమస్యలు లేదా ఇబ్బందులు ఎదురైతే వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, రక్షణ పరికరాలు తదితరాలను అందుబాటులో ఉంచేందుకు జిల్లా పోలీస్ శాఖ నిరంతరం చర్యలు తీసుకుంటుందని ఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఏ.ఆర్. డీఎస్పీ శ్రీనివాసులు, ఆర్.ఐలు సంతోష్, శ్రీను మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## నల్లగొండను స్మార్ట్ సిటీగా అభివృద్ధి చేస్తా

**మంత్రి కోమటిరెడ్డి సహకారంతో కార్పొరేషన్ మరింత అభివృద్ధి**

**మహిళల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి**

**అర్హులైన వారందరికీ స్మార్ట్ రేషన్ కార్డులు**

**నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి**



**నల్గొండ:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రేషన్ కార్డుల స్థానంలో ప్రతిష్టాత్మకంగా స్మార్ట్ కార్డులను తీసుకువచ్చిందని నగర మేయర్ శ్రీమతి బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి అన్నారు. బుధవారం నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ 1వ డివిజన్ పచ్చల సోమేశ్వరాలయం వద్ద ఏర్పాటు చేసిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన వారందరికీ రేషన్ కార్డును పంపిణీ చేసిందని పేర్కొన్నారు. రేషన్ కార్డుల స్థానంలో స్మార్ట్ కార్డులుగా డిజిటలైజేషన్ చేసి పంపిణీ చేస్తుందని తెలిపారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 48 డివిజన్లో మొత్తం 62,853 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని తెలిపారు. మూడు రోజుల పాటు అన్ని డివిజన్లో వీటిని పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి గారి సహకారంతో స్మార్ట్ రేషన్ కార్డుల విధానం అమలు చేస్తున్నామని, దీనివల్ల రేషన్ పంపిణీలో పారదర్శకత పెరిగి అవకతవకలకు అడ్డుకట్టపడుతుందని వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ రేషన్ షాపులో బియ్యం తీసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హాయంలో రేషన్ కార్డుల ద్వారా దొడ్డు బియ్యం పంపిణీ చేయగా వాటిని ఎవరు సరిగ్గా తినేవారు కారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తుందని పేర్కొన్నారు. ఇది ఎంతో గర్వకారణమని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ప్రత్యేక నిధుల ద్వారా నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ను స్మార్ట్ సిటీగా మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. కార్పొరేషన్ ను అన్ని రంగాలలో మరింత అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే పట్టణంలోని అన్ని డివిజన్లో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్డు పనులు చేపట్టడం జరిగిందని, మిగిలిన పనులు కూడా జరుగుతున్నాయని అన్నారు. పానగల్ పచ్చల సోమేశ్వరాలయం నుంచి బైపాస్ రోడ్డు కూడా వేయడం జరిగిందని తెలిపారు. పట్టణంలోని రూ.100 కోట్లతో చేపడుతున్న బ్రహ్మంగారి గుట్ట, లతీఫ్ సాబ్ గుట్టల ఘాట్ రోడ్డు పనులు చురుకుగా జరుగుతున్నాయని అన్నారు. దీంతో నల్లగొండను పర్యటకంగా మరింత అభివృద్ధి చేయడం జరుగుతుందని వెల్లడించారు. స్థానిక కార్పొరేటర్ ఆలకుంట్ల నాగరాజు (చిట్టి) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమీర్ ,ఆర్డీవో అశోక్ రెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ వంశీకృష్ణ, తహసిల్దార్ పరశురాములు, పలువురు కార్పొరేటర్లు, వార్డ్ ఆఫీసర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు

## ఒకే కుటుంబంలో ముగ్గురు మేధావులు

**వైద్య, ఇంజినీరింగ్ విద్యలో సత్తా చాటిన సాకిబండతండా పిల్లలు**

**తల్లిదండ్రుల శ్రమకు దక్కిన అరుదైన గౌరవం**





**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 16:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు సాకిబండతండాకు చెందిన సభవత్ శారద--నరేష్ దంపతుల ముగ్గురు సంతానం చదువుల్లో ప్రతిభ చాటుతూ ఉన్నత విద్యలో సీట్లు సాధించి అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చిన ఈ ముగ్గురు పిల్లలు వరుసగా ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దంపతుల పెద్ద కుమారుడు కుషాల్ గత ఏడాది జేఈఈ మెయిన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి పుదుచ్చేరిలో ఉన్నత విద్యకు సీటు సాధించాడు. రెండో కుమారుడు విశాల్ ఈ ఏడాది ప్రతిష్ఠాత్మక ఐఐఐటీ కాంచీపురంలో సీటు పొందాడు. తాజాగా వారి కుమార్తె అనూష మంగళవారం విడుదలైన ప్రవేశ పరీక్ష ఫలితాల్లో మంచి ర్యాంకు సాధించి వైద్య విద్యకు ఎంపికైంది. నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి అనుబంధంగా ఉన్న వైద్య కళాశాలలో ఎంబీబీఎస్ సీటు దక్కించుకుంది. చిన్ననాటి నుంచే చదువుపై ఆసక్తి పెంచుకుని, పట్టుదలతో విద్యనభ్యసించిన వైద్య, ఇంజినీరింగ్ విద్యలో సత్తా చాటిన సీటు లు సాధించడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పిల్లలు వరుసగా వైద్య, ఇంజినీరింగ్ విద్యలో సీట్లు సాధించడం సాకిబండతండాకే కాకుండా ఆమనగల్లు ప్రాంతానికి గర్వకారణమని పలువురు ప్రశంసించారు. పిల్లల విజయాల వెనుక తల్లిదండ్రుల ప్రోత్సాహం, క్రమశిక్షణ, విద్యపై ఉన్న నమ్మకం ఎంతో కీలకమని పేర్కొన్నారు.





LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక


# ఈనెల 21న ఉచిత కంటి వైద్య శిబిరం

**లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో నిర్వహణ**

**పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి : పీఆర్ఓ పాషా**



**లోకల్ గైడ్ ఆమనగల్లు, సెప్టెంబర్ 16:** లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో ఈ నెల 21న ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ పీఆర్ఓ ఎం.ఏ. పాషా తెలిపారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న రాంరెడ్డి లయన్ ఐ హాస్పిటల్ విజన్ సెంటర్‌లో ఈ శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. కంటిచూపు మందగించడం, కంటి సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆమనగల్లు మండలంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పాషా కోరారు. అవసరమైన వారికి వైద్యుల సూచనల మేరకు తదుపరి చిక ిత్సకు మార్గనిర్దేశం చేయనున్నట్లు తెలిపారు. శిబిరానికి వచ్చే వారు తప్పనిసరిగా ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫోన్ నంబర్ వివరాలను వెంట తీసుకురావాలని ఆయన సూచించారు. ప్రజలకు కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వారికి ఉచిత వైద్య సేవలు అందించడమే శిబిరం ఉద్దేశమని తెలిపారు.

# విద్యార్థుల సంక్షేమానికి దాతల చేయూత

**విద్యార్థులకు యూనిఫాంలు, క్రీడా దుస్తులు, స్నాక్స్ పంపిణీ.. సేవలను అభినందించిన మండల**

**విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు**





**కారేపల్లి (సింగరేణి), సెప్టెంబర్ 16 (లోకల్ గైడ్ న్యూస్) :** మండలంలోని పోలంపల్లి గేట్ తండా ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత యూనిఫాంలు, షూస్, స్నాక్స్‌తో పాటు క్రీడా దుస్తులు, ఫర్నిచర్ పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించేందుకు దాతలు ముందుకు రావడంతో పాఠశాలలో సేవా స్ఫూర్తి వెల్లివిరిసింది. చంద్రు ఫౌండేషన్ తరఫున ముఖ్య కార్యనిర్వహణ అధికారి భూక్యా వీరన్న సుమారు రూ.7 వేల విలువైన క్రీడా దుస్తులను విద్యార్థులకు అందజేశారు. ఈ క్రీడా దుస్తులను మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తులు, షూస్, స్నాక్స్ అందించారు. పాఠశాలకు దాతలు విద్యార్థుల సౌకర్యార్థం కుర్చీలతో కూడిన బల్లలను అందజేశారు. మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్, రాజకుమార్ కలిసి రూ.15 వేల విలువైన ఫర్నిచర్‌ను పాఠశాలకు అందించారు. విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనలో దాతలు చూపుతున్న చొరవ పట్ల పాఠశాల సిబ్బంది, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి దుగ్గిరాల జయరాజు మాట్లాడుతూ విద్యార్థుల అవసరాలను గుర్తించి చంద్రు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు క్రీడా దుస్తులు, పాఠశాలకు అవసరమైన సామగ్రి అందించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. విద్యతో పాటు క్రీడలకు ప్రాధాన్యం కల్పించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత కొనసాగాలని ఆకాంక్షించారు. చంద్రు ఫౌండేషన్ అందిస్తున్న సహకారాన్ని గ్రామస్థులు, పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. విద్యార్థుల చదువు, క్రీడలు, సౌకర్యాల కోసం దాతలు ముందుకు రావడం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, పోలంపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ హేమలత బాలాజీ, మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్, చంద్రు ఫౌండేషన్ ప్రతినిధులు, గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చుక్కలు చూపిస్తున్న నిత్యావసర సరుకుల ధరల

**న సామాన్యులపై భారం**

**ఇల్లందు, సెప్టెంబర్ 16: లోకల్ గైడ్ తెలంగాణ :** నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కూరగాయలు, పప్పులు, నూనెలు, బియ్యం, పాలు తదితర నిత్యావసర వస్తువుల ధరలు పెరగడంతో కుటుంబ బడ్జెట్‌పై అదనపు భారం పడుతోంది. రోజువారీ కూలీలు, మధ్యతరగతి కుటుంబాలు పెరుగుతున్న ధరలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. ఒకవైపు ఆదాయం అంతంతమాత్రంగానే ఉండగా, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతుండడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ధరల పెరుగుదలను నియంత్రించి సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు సంబంధిత అధికారులను కోరుతున్నారు. ప్రజల డిమాండ్: నిత్యావసర సరుకుల ధరలను నియంత్రించి, అధిక ధరలకు విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిర లో సీఎం కిట్ లో భాగంగా విద్యార్థులకు షూ, సాక్సుల పంపిణీ



**మధిర, సెప్టెంబర్,16: లోకల్ గైడ్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల మధిరలో ప్రిన్సిపాల్ +.శంకర్ ఆధ్వర్యంలో విద్యార్థిని, విద్యార్థులకు షూ మరియు సాక్సుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో, పరిశుభ్రతతో కళాశాలకు హాజరు కావాలని సూచించారు. ప్రభుత్వ స్కూల్స్ ఒ కాలేజిల విద్యార్థుల అవసరాలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వారికి అవసరమైన సౌకర్యాలను అందించడం అభినందనీయమని తెలిపారు. 2వ వార్డ్ కౌన్సిలర్ బానోత్ రమణ నాయక్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఉన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్పిఓతౌరియాలి, కృష్ణ, గురవయ్య,కృష్ణ, విక్రమ్,ఉపేందర్, దేవదాస్,నాగరాజు, లాలయ్య అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈనెల 18, 19వ తేదీల్లో నల్లగొండలో జర్నలిస్టుల దీక్షలను విజయవంతం చేయండి

**నల్లగొండ నగర జర్నలిస్టులంతా దీక్షలలో భాగస్వాములు కావాలి .**

**ఇంటి స్థలాల సాధన కోసం ప్రతి ఒక్కరూ కదలిరండి .**

**ఈ 30 ఏళ్ల పోరాటంలో విజయమే లక్ష్యంగా కలిసి నడుద్దాం**

**టీయూడబ్ల్యూజే ( ఐజేయు) జిల్లా కమిటీ పిలుపు.**

**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ :** టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో ఈనెల 18,19వ తేదీల్లో నల్లగొండ కలెక్టరేట్ ఎదుట జరిగే జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని యూనియన్ జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిమామిడి మహేందర్ రెడ్డి కోరారు. ఈ మేరకు బుధవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. గత 30 సంవత్సరాలుగా నల్లగొండ లో పనిచేసే జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వకపోవడంతో జర్నలిస్టులు తీవ్ర నిరాశ నిస్పృహలతో ఉన్నారని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి చెందిన జర్నలిస్టులు ఇంటి స్థలంతో పాటు ఇల్లు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నల్లగొండ నగరంలో పనిచేస్తున్న జర్నలిస్టుల బాధలను ప్రభుత్వం ఇప్పటికైనా అర్థం చేసుకొని ఇంటి స్థలాలను కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈనెల 18,19వ తేదీల్లో రెండు రోజులపాటు జరిగే రిలే నిరాహార దీక్షలో నల్లగొండ పట్టణంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, ఫోటో జర్నలిస్టులు, వీడియో జర్నలిస్టులు, చిన్న పత్రికల జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. 18వ తేదీన ప్రతిపక్ష పార్టీల నాయకులు దీక్షలకు సంఘీభావం తెలియజేస్తారని, 19వ తేదీన దీక్షా శిబిరాన్ని అధికార పార్టీ నేతలు ప్రజాప్రతిని సందర్శించి మద్దతు పలకనున్నారని తెలిపారు. నల్లగొండలో జరిగే దీక్షలకు జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు పెద్ద ఎత్తున వచ్చి సంఘీభావం తెలియజేయాలని కోరారు.

# చరిత్రకు మతం రంగు పులిమితే ఊరుకోం

**సెప్టెంబర్ 17పై వక్రీకరణలు వీడాలి**

**భారత రాజ్యాంగ రక్షణ వేదిక కన్వీనర్, టీజేఎస్ రాష్ట్ర కార్యదర్శి**

**మల్లెల రామనాథం స్పష్టీకరణ**



**లోకల్ గైడ్ : భద్రాద్రికొత్తగూడెం :** సెప్టెంబర్ 17 చారిత్రక సందర్భాన్ని ఆధారంగా చేసుకుని కొన్ని స్వార్థ రాజకీయ శక్తులు తెలంగాణ వీరగాథకు మతం రంగు పులుముతూ వక్రీకరణలకు పాల్పడుతున్నాయని తెలంగాణ జన సమితి (టీజేఎస్) రాష్ట్ర కార్యదర్శి, భారత రాజ్యాంగ రక్షణ వేదిక కన్వీనర్ మల్లెల రామనాథం తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నాటి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం భూస్వామ్య పీడనపై సాగిన అసలైన ప్రజా విప్లవమని, దీన్ని హిందూ–ముస్లింల మధ్య వైషమ్యంగా చిత్రీకరించే ప్రయత్నాలను ప్రజలు తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. పోరాట సత్యాలు --- ముఖ్యాంశాలు 4 వేల మంది అమరుల త్యాగం, 10 లక్షల ఎకరాల భూపంపిణీ, 3 వేల గ్రామాల విముక్తితో గ్రామ స్వరాజ్యాలను సాధించిన ఘనత కమ్యూనిస్టుల నేతృత్వంలో సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానిది. ఫ్యూడల్ అణచివేతపైనే సమరం నిజాం పాలనలో అణచివేత సాగించింది కేవలం మతం ప్రాతిపదికన కాదని, నిజాం అండతో విసునూర్ రామచంద్రారెడ్డి, జన్నారెడ్డి ప్రతాపరెడ్డి వంటి దేశ్‌ముఖ్‌లు, జాగీర్దార్లు తీవ్రస్థాయిలో దోపిడీ సాగించారని, ఆ దోపిడీకి వ్యతిరేకంగానే పోరాటం జరిగిందన్నారు. మతాలకు అతీతమైన అమరత్వంరజాకార్ల దురాగతాలకు బందగీ బలవగా, నిజాం ఆగడాలను తీవ్రంగా ఎండగట్టిన షోయబుల్లాఖాన్, మఖ్దూం మొహియుద్దీన్‌ల త్యాగాలు ఈ ఉద్యమం లౌకిక స్వభావానికి నిదర్శనాలని తెలిపారు. విమోచన ముసుగులో విద్వేష రాజకీయాలు నిజాం లొంగిపోయిన సెప్టెంబర్ 17ను 'విమోచన' పేరుతో విభజన రాజకీయాలకు వాడుకోవాలని బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లు చూస్తున్నాయని మల్లెల విమర్శించారు. నిజంగా అది ప్రజలకు విమోచన రోజే అయితే, 1950 వరకు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పేరుతో పాలన ఎందుకు సాగిందని, 1956 వరకు ఆయన రాజప్రముఖ్‌గా కొనసాగుతూ రాజభరణాలు ఎందుకు పొందారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. ?కమ్యూనిస్టుల నాయకత్వంలో తెలంగాణ ప్రజలు గెలిచి ఎర్రజెండా ఎగురవేస్తే ఢిల్లీ పీఠానికే ముప్పు వస్తుందన్న భయంతోనే నెహ్రూ సైన్యాలు రంగప్రవేశం చేశాయని, 1948లో నిజాం లొంగిపోయిన తర్వాత కూడా 1951 వరకు భారత సైన్యాలు తెలంగాణలో ఉండి ప్రజలపై, కమ్యూనిస్టులపై తీవ్ర నిర్బంధాన్ని కొనసాగించాయని గుర్తుచేశారు. రాజ్యాంగ పరిరక్షణే నేటి కర్తవ్యం నేడు మతం పేరుతో దేశంలో విభజన శక్తులు పెచ్చరిల్లుతున్నాయని, వ్యక్తిగత మతాన్ని రాజకీయ, ఆర్థిక ప్రయోజనాల కోసం వాడుకుంటూ రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విచ్ఛిన్నకర శక్తులను ఎదుర్కొని భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి దీపస్తంభంలా నిలుస్తుందని రామనాథం స్పష్టం చేశారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలి... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

**అనామిలిస్, మ్యాపింగ్ ఓటర్ల జాబితా వేగవంతం చేయాలి**

**కుల ధృవీకరణ పత్రాలు అవసరమైన వారికి త్వరితగతిన జారీ చేయాలి**

**బిఎల్ఓ లు సరైన ప్రణాళికతో విధులు నిర్వహించాలి**

**ఖమ్మం నగరంలో పాత డిఆర్డీవో కార్యాలయం ఆవరణ జరుగుతున్న ఎస్ఐఆర్ హియరింగ్ ప్రక్రియ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం, సెప్టెంబరు- 16: లోకల్ గైడ్ :** ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ప్రస్తుతం మ్యాపింగ్ కానీ, అనామిలిస్ జాబితాలో ఉన్న వారందరికీ నోటీసుల జారీ, డాక్యుమెంట్స్ అప్లోడ్ ప్రక్రియ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఎన్నికల సిబ్బందిని ఆదేశించారు. బుధవారం స్థానిక బస్ డిపో రోడ్, పాత డిఆర్డీఏ కార్యాలయ పరిధిలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా బూత్ లెవల్ అధికారులు నిర్వహిస్తున్న విధులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనామిలిస్, మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను బిఎల్ఓ లు యాప్ లో నమోదు చేసే విధానాన్ని పరిశీలించారు. ప్రత్యక్షంగా హియరింగ్ కు హాజరైన ఓటర్ల తో ఎదురైన సమస్యలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, నోటీసులు అందుకున్న ఓటర్లు నిర్దేశిత తేదీల్లో హియరింగ్ కు హాజరయి బిఎల్వోలకు అవసరమైన డాక్యుమెంట్లను సమర్పించాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై బిఎల్వోలు సరైన ప్రణాళికతో విధులు నిర్వహించాలని, నోటీసులు అందుకున్న వారిలో ఏ, బి, సి కేటగిరీల వారీగా సంబంధిత ఓటర్లతో అవసరమైన డాక్యుమెంట్లను మాత్రమే తీసుకోవాలని, కుల ధృవీకరణ పత్రాలు అవసరమైన వారికి మంజూరు చేసేలా ఇప్పటికే రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. అర్హులైన ఏ ఒక్కరి ఓటు గల్లంతు కాకుండా తప్పులు లేని, పారదర్శకమైన సమగ్ర ఓటరు జాబితాను రూపొందించాలనే ఉద్దేశంతో ఎన్నికల సంఘం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎస్ఐఆర్ ను జిల్లాలో విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. మ్యాపింగ్ కాని, అనామిలిస్ జాబితాలో ఉన్న వారందరికీ నోటీసులు జారీ చేశాక, నిర్దేశిత తేదీల్లో హియరింగ్ కు హాజరయ్యేలా చూడాలన్నారు. అవసరమైన వారికి కులధృవీకరణ పత్రాలు తీసుకువచ్చే విధంగా అవగాహన కల్పించాలన్నారు. నోటీసుల జారీ, ఓటర్ల హియరింగ్, ఫారాల స్వీకరణ, అప్‌లోడింగ్ ప్రక్రియలను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఓటర్లు సమర్పించే ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వాటిపై తప్పనిసరిగా సంబంధిత ఓటర్ల సంతకాలు తీసుకోవాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రక్రియను నిర్వహించాలని, విధులు కేటాయించిన సిబ్బంది సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ తనిఖీల సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, బిఎల్ఓ లు, ఎన్నికల సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# అక్రమ అరెస్టులు ఖండించండి.

**కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోను అమలు చేయాలి.**

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి.**



**నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్. :** హక్కుల కోసం ఆందోళన చేస్తున్న కార్మికులను ముందస్తు అరెస్టుల పేరుతో అక్రమ అరెస్టులు చేస్తూ నిర్బంధించడాన్ని ప్రజలు ప్రజాతంత్ర వాదులు ఖండించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీం లు పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు అక్రమ అరెస్టులను ఖండిస్తూ కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను అమలు చేయాలని కోరుతూ నల్లగొండ జిల్లా కలెక్టరేట్ ముందు సామూహిక నిరసన దీక్షలు చేయడం జరిగింది .ముఖ్యఅతిథిగా హాజరై దీక్షలను ప్రారంభించిన వీరారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు కార్మికుల పోరాట టెంట్ల వద్దకు వచ్చి మీ యొక్క డిమాండ్స్ కనీసం వేతనం 26,000 ఫిక్స్ వేతనం 18000 వృత్తి రక్షణ ఉద్యోగ బీమా వెల్ఫేర్ బోర్డు మల్టీపర్పస్ విధానం రద్దు. ఈ డిమాండ్స్ అన్ని న్యాయమైనవి మా ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఈ డిమాండ్స్ అన్ని నెరవేరుస్తామని ప్రజల ముందు నిండు బహిరంగ సభల్లో వాగ్దానం చేశారు .కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టారు దవెయ్యి రోజుల కాంగ్రెస్ పాలన సంబర సంబరాలు చేసుకుంటున్నరే తప్ప కార్మికులకు ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలుగానే మిగిలిపోయాయి అన్నారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మూడు సంవత్సరాల కాలంలో అనేక దఫాలుగా కింది స్థాయి నుండి కమిషనర్ వరకు అనేకమార్లు మెమోరాండలు ఇచ్చినప్పటికీ పరిష్కారం కాని సందర్భంలో వారి యొక్క నిరసనను తెలియజేయడానికి ఈనెల 8 ,9 తారీకులలో ఆశా వర్కర్లు అంగన్వాడీలు ఇందిరాపార్కు దగ్గర నిరసనకు బయలు దేరుతుంటే అర్ధ రాత్రి ఉగ్రవాదుల పై దాడి చేసినట్టుగా కార్మికుల ఇండ్లలోకి జొరబడి మహిళలు అనే మానవత్వాన్ని మర్చిపోయి అడ్రస్సు తెలవకుండా నిర్బంధించారు. ఈ విధానం సరి కాదని ఇకనైనా డిమాండ్లు నెరవేర్చకపోతే పోలీసు నిర్బంధాన్ని నిరంకుశత్వాన్ని మానుకోకపోతే రాబోయే కాలంలో మరిన్ని పోరాటాలు ఉధృతం అవుతాయి దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ మధ్యకాలంలో ఈ రంగాల ధర్నాలు ఉన్న పోలీసులు కార్మికుల ఇండ్లపై కార్మిక నాయకుల ఇండ్లపై దాడి చేసి ముందస్తు అరెస్టుల పేరుతో అక్రమ అరెస్టులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. అక్రమ అరెస్టులతో ఉద్యమాలు ఆపలేరని అవి మరింత ఉధృతం అవుతాయని హెచ్చరించారు. నిరసన దీక్షల అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ బి శ్రీనివాస్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిన్నపాక లక్ష్మీనారాయణ, లకపాక రాజు, దండెంపల్లి సత్తయ్య, జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్, ఏర్పుల యాదయ్య అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పొడిశెట్టి నాగమణి, బి పార్వతి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మహేశ్వరి, తవిటి వెంకటమ్మ, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పొన్న అంజయ్య, మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పోలే సత్యనారాయణ, మణెమ్మ వజ్రమ్మ పార్వతమ్మ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మారం దయానంద్ అద్దంకి నరసింహ , సల్వోజు సైదాచారి,సుంకర బోయిన వెంకన్న ,పందుల లింగయ్య గంజి రాజేష్,చెరుకు జానకి అనురాధ నెలగొంద రాసి లింగయ్య ఏ మారయ్య,సల్ల యాదయ్య పజ్జూరి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఇది అంతం కాదు.. సీసీఐ కోసం ఉద్యమం మరింత ఉధృతం చేస్తాం... జోగు రామన్న...

**యువతకు ఉద్యోగాలు కల్పించే సీసీఐ**

**పునఃప్రారంభంపై ఎంపీ, ఎమ్మెల్యే కేంద్రం దృష్టికి తీసుకెళ్లడంలో**

**విఫలం జోగు రామన్న..**



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 16:** ఆదిలాబాద్: సీసీఐ పునఃప్రారంభం కోసం చేపట్టిన ఉద్యమం ఇది అంతం కాదని, రానున్న రోజుల్లో మరింత ఉధృతంగా ఉద్యమాన్ని గ్రామ గ్రామానికీ తీసుకెళ్తామని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. యువతకు వేలాది ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే సీసీఐ పునఃప్రారంభంపై దృష్టి సారించాలని ఆయన బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యేలకు సూచించారు. సీసీఐ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 39 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా, బుధవారం మాజీ మంత్రి జోగు రామన్న దీక్షా శిబిరాన్ని సందర్శించి దీక్షలో పాల్గొన్న వారికి సంఘీభావం తెలిపారు. 39 రోజుల పాటు ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉద్యమాన్ని కొనసాగించిన సాధన కమిటీ నాయకులు, కార్యకర్తలు, గ్రామాలు, పట్టణ ప్రజలను ఆయన అభినందించారు. దీక్షలో పాల్గొన్న పలువురిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా జోగు రామన్న మాట్లాడుతూ.. 2018 నుంచి సీసీఐ పునఃప్రారంభం కోసం సీసీఐ సాధన సమితి ఆధ్వర్యంలో ఉద్యమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సాధన సమితి నిర్వహించిన అనేక కార్యక్రమాల్లో భాగస్వామ్యమై, కేంద్ర మంత్రులను కలిసి సీసీఐ పునఃప్రారంభం కోసం విజ్ఞప్తులు చేసినట్లు పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ నాయకులు, కేంద్ర మంత్రులు హన్స్‌రాజ్ గంగారం, నితిన్ గడ్కరీ తదితరులు సీసీఐ పునఃప్రారంభం అంశాన్ని గతంలో ప్రస్తావించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లామని తెలిపారు. "అసెంబ్లీ సమావేశాల్లో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సీసీఐ పునఃప్రారంభం అంశాన్ని ఎందుకు ప్రస్తావించలేకపోయారు?" అని జోగు రామన్న ప్రశ్నించారు. రాజకీయ విమర్శలకు పరిమితం కాకుండా, ఆదిలాబాద్ యువత భవిష్యత్తుకు ఉపయోగపడే సీసీఐ పునఃప్రారంభంపై ఎంపీ, ఎమ్మెల్యేలు దృష్టి పెట్టాలని అన్నారు.సీసీఐ పునఃప్రారంభం కోసం హరీశ్‌రావు, కేటీఆర్‌లతో కలిసి 20 వేల మందితో భారీ సభ నిర్వహించేలా కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. గ్రామాల్లో కళాకారుల ప్రచార కార్యక్రమాలకు పోలీసులు అనుమతులు ఇవ్వకుండా అడ్డుకున్న సందర్భాలు ఉన్నాయని, అవసరమైన న్యాయపరమైన సూచనలు తీసుకుని అనుమతులు పొంది గ్రామాల్లో ప్రచారం కొనసాగిస్తామని చెప్పారు. 39 రోజులుగా సీసీఐ సాధన సమితి చేపట్టిన దీక్షలతో సీసీఐ పునఃప్రారంభం అంశంపై ప్రజల్లో చర్చ మరింత పెరిగిందని జోగు రామన్న అన్నారు. దీక్షలపై అసత్య ప్రచారం చేసిన బీజేపీ సోషల్ మీడియా కార్యకర్తలకు సీసీఐ పునఃప్రారంభంపై మాట్లాడే నైతిక హక్కు లేదని ఆయన విమర్శించారు. సీసీఐ పునఃప్రారంభంపై స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేల వైఖరి, వారు చేస్తున్న ప్రయత్నాలపై గ్రామాల్లో ప్రజల్లో చర్చ జరిగేలా సాధన సమితి ఉద్యమం విజయవంతమైందని జోగు రామన్న పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేసి గ్రామ గ్రామానికీ తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దర్శనాల మల్లేష్, యాసం నర్సింగ్‌రావు, దాసరి రమేష్, లోకారి పోశెట్టి, వెంకట్ నారాయణ, జయసింగ్, కొండ గంగాధర్, అశోక్ స్వామి, ఈశ్వర్ దాస్, మెట్టు ప్రలాద్, స్వరూప రాణి, బుడగం మమత, మంజుల, సలీమ్, సాజితుద్దీన్, చందాల రాజన్న, ఎజాజ్ తదితరులు పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక




## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు

**జిల్లా స్థాయి ర్యాంకింగ్ పోటీల్లో మూడు పతకాలు**




**పెద్దపల్లిజిల్లా ప్రతినిధి సెప్టెంబరు 16 (లోకల్ గైడ్) :** టేబుల్‌టన్నిస్ పోటీల్లో సుల్తానాబాద్ ఇండియన్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఇటీవల సుల్తానాబాద్‌లోని ఎస్ఎస్ఆర్ స్పోర్ట్స్ అకాడమీలో నిర్వహించిన పెద్దపల్లి జిల్లా స్థాయి ర్యాంకింగ్ టేబుల్ టెన్నిస్ పోటీల్లో ముగ్గురు విద్యార్థులు పతకాలు సాధించి 17న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్రస్థాయి ర్యాంకింగ్ పోటీలకు అర్హత సాధించారు. 15 సంవత్సరాల బాలుర విభాగంలో ఎన్. సహర్ష్ బంగారు పతకం సాధించాడు. 13 సంవత్సరాల బాలుర విభాగంలో పి. కౌశిక్, శ్రీతన్ దీక్షన్ కాంస్య పతకాలు సాధించారు. వీరి ప్రతిభకు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల విజయంపై పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులను పోటీలకు సిద్ధం చేసిన టేబుల్ టెన్నిస్ కోచ్ సత్యనారాయణను అభినందించారు. క్రీడలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని తెలిపారు. క్రీడల్లో విద్యార్థులను ప్రోత్సహించేందుకు పాఠశాల తరఫున పూర్తి సహకారం అందిస్తామని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సునీత, మేనేజర్ శివ, పీఈటీలు సతీష్, జ్యోతి పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలి..

**బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్**



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 16 (నిర్మల్) :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సెప్టెంబర్ 17ను తెలంగాణ విముక్తి దినంగా, ప్రజల నిజమైన స్వాతంత్ర్య దినంగా అధికారికంగా జరపాలని మనం ఉద్యమ సమయంలో ఎన్నోసార్లు కోరుకున్నామని, కానీ గత ప్రభుత్వాలు ఏంఐఎం నాయకులకు లొంగిపోయి, కేవలం ఓట్ల కోసం, బుజ్జగింపు రాజకీయాల కోసం ఆ వేడుకలను జరపలేదని, ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వంసెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ డిమాండ్ చేసారు. బుధవారం నిర్మల్ జిల్లా బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా డిఆర్ఓ రాథోడ్ రమేష్ గారికి బీజేపీ నాయకులతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం విముక్తి పొందితే.. అందులో భాగమైన కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల్లో వేడుకలు జరుపుకుంటున్నా, ఇక్కడ మాత్రం జరపకపోవడం దురదృష్టకరమన్నారు. ఓట్ల కోసం తెలంగాణ ఆత్మగౌరవాన్నే తాకట్టు పెట్టారని అయన ఆవేదన వ్యక్తం చేశారు. అయితే సెప్టెంబర్ 17న విముక్తి దినం జరపాలని డిమాండ్ చేస్తూ లాఠీ దెబ్బలు తిని, రక్తం చిందించిన పార్టీ భారతీయ జనతా పార్టీ. ఆనాడు బీజేపీ చేసిన పోరాటం, డిమాండ్ మేరకు.. ఈరోజు ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ముందుకు వచ్చి ఈ వేడుకలను నిర్వహిస్తోందని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ బావుటాను సగర్వంగా ఎగురవేద్దామని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడిసెమ్మె రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి యాతాళం చిన్నారెడ్డి,బీజేవైఎం జిల్లా అధ్యక్షులు నిరంజన్ రెడ్డి, జిల్లా మీడియా కన్వీనర్ రమేష్ బుర్ర,కౌన్సిలర్ ధర్మాజీ గారి ఈశ్వర్, జిల్లా కౌన్సిల్ మెంబెర్ తోకల అనిల్, నాయకులు విజయ్ కుమార్, దీక్షిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక రుగ్మతలకు చిరుధాన్యాలే ఔషధం: కలెక్టర్ రాజర్షిషా

**సిరికొండలో ఘనంగా 'ఆదివాసీ ఆహార వైభవం'**



**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 16 :** ఆదివాసీల సాంప్రదాయ ఆహార అలవాట్లు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులే సమాజ ఆరోగ్యానికి నిజమైన రక్ష అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. బుధవారం సిరికొండ మండలం నారాయణపూర్‌లో ఆర్‌పీజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆదివాసీ ఆహార వైభవం' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఆదివాసీల సాంప్రదాయ ఆహార అలవాట్లు, ప్రకృతి వ్యవసాయ పద్ధతులే సమాజ ఆరోగ్యానికి నిజమైన రక్ష అని, నేటి ఆధునిక జీవనశైలిలో తలెత్తుతున్న పలు అనారోగ్య సమస్యలను అధిగమించాలంటే మళ్లీ సంప్రదాయ ఆహార విధానాల వైపు మళ్లక తప్పదని అన్నారు. మన పూర్వీకులు అందించిన సహజసిద్ధమైన ఆహార ధాన్యాలు, చిరుధాన్యాల వినియోగంతో రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. సుస్థిర భవిష్యత్తు కోసం పర్యావరణహిత సేంద్రీయ సాగును, మిల్లెట్ల ఉత్పత్తిని పెద్దఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీల విలక్షణ జీవన సంస్కృతిని, బలవర్ధక ఆహారాన్ని బాహ్య ప్రపంచానికి పరిచయం చేస్తూ, గిరిజనుల ఆర్థిక పురోభివృద్ధికి కృషి చేస్తున్న ఆర్‌పీజీ ఫౌండేషన్ బృందాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. మహిళలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని అరికట్టేందుకు మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ఫుడ్ ఫెస్టివల్' స్టాల్ లను కలెక్టర్ సందర్శించి, స్థానిక చిరుధాన్యాలు, ఆకుకూరలు, కూరగాయలతో రూపొందించిన పోషకాలతో కూడిన వంటకాల వివరాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ గ్రామస్తులతో కలిసి సహపంక్తి భోజనం చేసి, మొక్కను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారి మిల్కా, ఉద్యానవన శాఖ అధికారి సందీప్ కుమార్, ఆర్‌పీజీ ఫౌండేషన్ ప్రతినిధి శ్రీకర్‌రెడ్డి, తెలంగాణ ప్రోగ్రామ్ అధికారి జి.రవికుమార్, స్థానిక సర్పంచ్ విమలాబాయి, పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పరిసర గ్రామాల రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర: ఆశిష్ సాంగ్వాన్






**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 16, లోకల్ గైడ్ :** ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమైన కార్యక్రమాలు, ముఖ్యంగా సామాజిక సంక్షేమం, ప్రజా భద్రతకు సంబంధించిన అంశాలపై ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుందని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ు మేజిస్ట్రేట్ శ్రీ ఆశిష్ సాంగ్వాన్, ఐఏఎస్ అన్నారు. కామారెడ్డిలో నిర్వహించిన 'వార్తలాప్' మీడియా వర్క్‌షాప్ ను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ కార్యక్రమాల సమాచారం, అవగాహనా సందేశాలను విస్తృత ప్రజానీకానికి చేరవేయడంలో సమర్థవంతమైన కమ్యూనికేషన్, మీడియా ఔట్‌రీచ్ ఎంతో ముఖ్యమని అన్నారు. ఈ వర్క్‌షాప్‌లో 'నషా ముక్త్ భారత్ అభియాన్', 'సైబర్ సెక్యూరిటీ' అనే రెండు ముఖ్యమైన అంశాలపై చర్చలు జరిగాయి. నషా ముక్త్ భారత్ అభియాన్ పై ఈగల్ ఫోర్స్ డీఎస్పీ శ్రీ సోమనాథం మాట్లాడుతూ, మాదకద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరాన్ని వివరించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పేర్కొన్నారు. యువత, కుటుంబాలు, సమాజంలోని వివిధ వర్గాలకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడంలో మీడియా కీలక పాత్ర పోషించగలదని ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుంద్ రెడ్డి అన్నారు. రెండవ అంశమైన సైబర్ సెక్యూరిటీపై సీ-డాక్ సీనియర్ సైంటిస్ట్ శ్రీ జగదీష్ బాబు మాట్లాడుతూ, సైబర్ ముప్పులు, ఆన్‌లైన్ భద్రత, బాధ్యతాయుతమైన డిజిటల్ వినియోగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లను ఉపయోగించేటప్పుడు సురక్షితమైన పద్ధతులను పాటించాలని సూచించారు. ప్రారంభోపన్యాసంలో పీఐబీ జాయింట్ డైరెక్టర్ డా. మనస్ కృష్ణకాంత్ మాట్లాడుతూ, టియర్-2, టియర్-3 నగరాల్లోని ప్రజలకు చేరువ కావడం, ముఖ్యమైన అంశాలపై ప్రజలను మీడియా ద్వారా చైతన్యపరచడం లక్ష్యంగా సమాచార ు ప్రసార మంత్రిత్వ శాఖ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, పీఐబీ మీడియా ు కమ్యూనికేషన్ ఆఫీసర్ శివచరణ్ రెడ్డి పాల్గొన్నారు. వార్తలాప్' మీడియా వర్క్‌షాప్ లో మీడియా ప్రతినిధులు, సంబంధిత వర్గాలు పాల్గొని ప్రజా ప్రయోజనానికి సంబంధించిన కీలక అంశాలపై చర్చించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, అవగాహనా సందేశాలను సమర్థవంతంగా ప్రజలకు చేరవేసే అంశాలపై కూడా చర్చ జరిగింది.

## ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, సెప్టెంబర్- 16: లోకల్ గైడ్ :** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈవిఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ ప్రతినిధులతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. అలారం, ఫైర్ సేఫ్టీ పరికరాలు పరిశీలించారు. సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ సిబ్బందికి తెలిపారు. ఎన్నికల సామాగ్రి భద్రత అత్యంత ముఖ్యమని, సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎం.ఏ. రాజు, ఆర్ అండ్ బి డిఇ లఖన్ నాయక్, ఎన్నికల డిటి అన్సారీ, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పసుమర్తి శ్రీనివాస్, బహుజన్ సమాజ్ పార్టి ప్రతినిధి వేల్పుల రామయ్య, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి బి. వేణుగోపాల్, బిజెపి పార్టీ ప్రతినిధి వి. రాజేష్, సిపిఐ (ఎం) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, ఐఎన్ సి పార్టీ ప్రతినిధి అన్నెం గోపాల్ రావు, టిడిపి పార్టీ ప్రతినిధి పాలడుగు టిఆర్ కృష్ణప్రసాద్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## తాళంకేరి లో ప్రకృతి వ్యవసాయంపై అవగాహన




**నారాయణపేట, సెప్టెంబర్ 16 :** వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వ ర్యంలో మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ తాళంకేరి గ్రామంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు జీవామృతం తయారీ విధానం, వినియోగ పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు జీవామృతం తయారు చేయడానికి అవసరమైన పదార్థాలు, తయారీ విధానం, పంటలలో దాని వినియోగం మరియు ప్రయోజనాలను వివరించారు. అలాగే ప్రకృతి వ్యవసాయం యొక్క ఆవశ్యకత, నేల ఆరోగ్య పరిరక్షణ, రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి రైతులకు అవగాహన కల్పించారు. రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులను అవలంబించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు నేల సారాన్ని, పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో అపర్ణ, ప్రకృతి వ్యవసాయ రైతు శ్యామ్ సుందర్తో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్: 7. అవగాహన కల్పిస్తున్న అధికారులు

## ఉపాధ్యాయుల సేవలో నిరంతరం పిఆర్టియు

**కృతజ్ఞతలు తెలిపిన ఉపాధ్యాయులు**



**నారాయణపేట సెప్టెంబర్ 16:** ఉపాధ్యాయుల సమస్యల కోసం పి ఆర్ టి యు సంఘం ముందు ఉంటుందనీ పి అర్ టి యు జిల్లా అధ్యక్షులువై. జనార్దన్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి పి. వెంకట్ రెడ్డి అన్నారు. ఎన్ సి ఈ ఆర్ టి నిబంధనల మేరకు ప్రతి ఉపాధ్యాయుడు కచ్చితం గా టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ ఉత్తీర్ణత సాధించాలని నిబంధన రావడం జరిగిం ది. దీనికిగాను పిఆర్టియు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు పుల్గం దామో దర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి సుంకరి బిక్షం గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని, అధికారుల ను ఒప్పించి ఇన్ సర్వీస్ టీచర్ల కోసం ప్రత్యేక టెట్ నిర్వహించడానికి ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహించడం జరిగిందనీ తెలిపారు. వారిఆలోచనలకు అనుగుణంగా నారాయ ణపేట జిల్లా శాఖ ఆధ్వ ర్యంలో అనుభవం గల ఉపాధ్యాయుల చేత ఆన్లైన్లో టెట్ కోచింగ్ను ఇవ్వడంజరిగిందన్నారు. ఈ టెట్ కోచింగ్ లో రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది హాజరై పరీక్షలు రాసి నేడు ఉత్తీర్ణత పొందడం జరిగిందనీ తెలిపారు. వారి ఆనందాన్ని జిల్లా శాఖతో పంచుకోవడం జరుగుతుం ది అన్నారు. ఈ సందర్భంగా ఆన్లైన్లో కోచింగ్ అందజేసిన నాగరాజుకు వారి బృందాని కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఉపాధ్యా యునికి ఎలాంటి కష్టం వచ్చినా పి అర్ టి యు సంఘము ముందుండి కష్టాలనుతీరుస్తుందన్నారు. అందుకుఇది ఒక నిదర్శనం అని పేర్కొన్నారు. ఉపాధ్యా యునికి వారి సర్వీస్ లో వచ్చే ఎలాంటి సవాలనైనా పరిష్కారం చేయడం కోసం పి అర్ టి యు సంఘం ముందుంటుందని స్పష్టం చేశారు. కాగా ఆన్ లైన్ కోచింగ్ ద్వారా టెట్ ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేశారు. టెట్ లో ఉత్తీర్ణులైన ఉపాధ్యాయులు విశ్వనాథ్,శిరీష,సంధ్య,రవికుమార్ పి ఆర్ టి యు కు కృతజ్ఞతలు తెలిపారు.

ఫోటో రైట్ అప్: 8. మాట్లాడుతున్న పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి

## పేట మండల ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షులుగా చెన్నప్ప యాదవ్



**నారాయణపేట సెప్టెంబర్ 16 :** నారాయణపేట మండల ఉప సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడుగా కోటకొండ ఉప సర్పంచ్ చెన్నప్ప యాదవ్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు బోట్ల కార్తీక్ ఆదేశాల మేరకు బుధవారం నారాయణ పేట్ జిల్లా అధ్యక్షులు మ్యాతరి గోపాల్, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నారాయణ పేట మండల కమిటీని ఎన్నుకున్నారు. మండల కమిటీ అధ్యక్షుడు చెన్నప్ప యాదవ్, ఉప అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, సంతోష్ లక్ష్మి, వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి భజరంగ్, కోశాధికారి ఎస్ రమేష్, సలహా దారులు లక్ష్మప్ప, అంజిలమ్మ హన్మంత్ లను ఎన్నుకు న్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు చెన్న ప్ప యాదవ్ మాట్లాడుతూ, మండలంలోని ఉపసర్పం చులకు ఎలాంటి సమస్య లు వచ్చినా ముందుండి పోరాడుతానన్నారు. గ్రామ పంచాయతీ అభివృద్ధి లో , గ్రామానికి సంబంధించిన ప్రతి కార్యక్రమాల్లో క్రియా శీలకంగా ముందుండి పని చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఎల్కోటి చెన్న ప్ప, ఉప అధ్యక్షురాలు అంతరం శిరీష, అధికార ప్రతినిది మాల రాజు మండ లంలోనీ ఉప సర్పంచూలు రమేష్ నాయక్, సూరి, బసు నాయక్ లు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: 9. ఎన్నికలో పాల్గొన్న ఉప సర్పంచ్ లు

## 22 ఏ ను రద్దు చేయాలని టిడిపి నిరసన




**నారాయణపేట సెప్టెంబర్ 16 :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 22 ఏ ను రద్దు చేయాలనీ టి టిడిపి పిలుపుమేరకు బుధవారం టిడిపి నాయకులు నిరసన వ్యక్తం చేశారు. సెక్షన్ 22ఏ నిషేధిత భూములను అదే విధంగా భూదాన భూము లను సీలింగ్ భూములను అసైన్మెంట్ భూములను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం నారాయణపేట జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ హడాక్ కమిటీ సభ్యుడు రాములు యాదవ్, టిడిపి సీనియర్ నాయకుడు ఓం ప్రకాష్ పట్టణ అధ్యక్షుడు గోపాల్ యాదవ్ అప్పిరెడ్డిపల్లి సర్పంచ్ బి మల్లేశ్వరి శ్రీనివాస్ నారాయణ పేట మాజీ కౌన్సిలర్ వేబన్న చౌదరి దామరగిద్ద మండల నాయకులు ఈరన్న గౌడ్ బుగ్గప్ప కనకప్ప నర్సప్ప తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: 10. కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తున్న టిడిపి నాయకులు.

## రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ...




**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీలలో భాగంగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్,సిఐ రమేష్ మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ అధికారులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను క్రమబద్ధంగా ఉంచాలని,వాటికి సంబంధించిన వివరాలు సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. రిసెప్షన్ కేంద్రం సిబ్బందితో మాట్లాడి రికార్డులు పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో 5ఎస్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని,సిబ్బంది బ్యారక్‌ను తనిఖీ చేసి పరిశుభ్రంగా ఉంచాలని,అన్ని రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని సూచించారు. స్టేషన్ రైటర్,సిసిటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,రికార్డుల అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా నమోదవుతున్న నేరాలు,పెండింగ్ కేసులు,దర్యాప్తు పురోగతి,రౌడీషీటర్లు,హిస్టరీషీటర్ల కదలికలు,విజిబుల్ పోలీసింగ్,పెట్రోలింగ్ తదితర అంశాలపై ఎస్ఐని అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతు పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారు,బాధితుడితో మర్యాదపూర్వకంగా,మానవీయ దృక్పథంతో వ్యవహరించాలని సూచించారు. వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని,చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ కీలకమైన ప్రాంతంలో ఉందని,హైవే,రైల్వే స్టేషన్‌తో పాటు కొత్త కాలనీలు అభివృద్ధి చెందుతున్నందున శాంతిభద్రతలు,రహదారి భద్రత,మహిళల భద్రత,మాదకద్రవ్యాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా రైలు, రోడ్డు మార్గాల ద్వారా జరిగే గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు నిఘా,సమాచార వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. ప్రజల భాగస్వామ్యంతో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి,ఆస్తి నేరాల నియంత్రణలో మంచి ఫలితాలు సాధిస్తున్న పోలీస్ సిబ్బందిని అభినందించారు. కొత్త కాలనీల్లో వృద్ధుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తు బ్లూకోట్స్ సిబ్బంది క్రమం తప్పకుండా పర్యటించి భద్రతా పరిస్థితులను పరిశీలించాలని సూచించారు. వృద్ధుల భద్రత కోసం ప్రత్యేక ప్రామాణిక కార్యాచరణ విధానం రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది శారీరక దృఢత్వంతో పాటు పోలీస్ స్టేషన్ నిర్వహణపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిఐ,ఎస్ఐలకు సూచించారు.

## గణపతి నవరాత్రి ఉత్సవాలకు జాలిగం రాకేష్‌కు ఆహ్వానం





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 16 (లోకల్ గైడ్ ప్రతినిధి) :** మెదక్ జిల్లా శివంపేట్ మండలం చిన్న గొట్టిముక్కుల గ్రామంలో నిర్వహించనున్న గణపతి నవరాత్రి ఉత్సవాలకు హాజరై వేడుకల్లో పాల్గొనాలని గ్రామానికి చెందిన బ్రదర్స్ యూత్ సభ్యులు ఉద్యమకారుడు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు జాలిగం రాకేష్‌ను ఆత్మీయంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బ్రదర్స్ యూత్ సభ్యులు జాలిగం రాకేష్‌ను కలిసి ఉత్సవాల వివరాలను తెలియజేసి, గణపతి నవరాత్రి వేడుకల్లో పాల్గొని యువతను ప్రోత్సహించాలని కోరారు. యువతతో ఆత్మీయ సంబంధాలను కొనసాగిస్తూ, ఐక్యతతో సామాజిక కార్యక్రమాల్లో ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి శివ, గుమ్మడి రాకేష్, గూడెం శ్రీకాంత్, గుమ్మడి రఘు, భరత్, విజయ్, సాయితేజ, ప్రవీణ్ కుమార్, రాజు, హేమంత్ తదితర బ్రదర్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు. గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## విద్యార్థి దశ నుంచే నిర్దిష్ట లక్ష్యాలు నిర్దేశించుకోవాలి:కలెక్టర్ రాజర్షిషా

**తిర్పెల్లి పాఠశాలలో ఘనంగా 'హిందీ దివాస్'**




**అదిలాబాద్ లోకల్ గైడ్ సెప్టెంబర్ 16 :** విద్యార్థులు మాతృభాషతో పాటు జాతీయ భాష హిందీపై పట్టు సాధిస్తే జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో విస్తృత అవకాశాలు లభిస్తాయని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం స్థానిక తిర్పెల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 'జాతీయ హిందీ దివాస్' వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసంగిస్తూ, విద్యార్థి దశ నుంచే నిర్దిష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకుని, వాటి సాధన దిశగా క్రమశిక్షణతో ముందడుగు వేయాలని, నేటి పోటీ ప్రపంచంలో నిలదొక్కుకోవాలంటే పాఠ్యపుస్తకాల జ్ఞానంతో పాటు భాషా పరిజ్ఞానం, సంభాషణ నైపుణ్యాలు ఎంతో అవసరమన్నారు. దేశంలో అత్యధికులు మాట్లాడే హిందీ భాషను నేర్చుకోవడం వల్ల ఇతర రాష్ట్రాల సంస్కృతి, జీవన విధానాలను సులభంగా అర్థం చేసుకోవచ్చాన్నారు. . ప్రభుత్వ పాఠశాలల్లోని వనరులను, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి" అని దిశానిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థులకు కలెక్టర్ నోట్‌బుక్కులు, విద్యా సామగ్రిని అందజేశారు. హిందీ దివస్ సందర్భంగా అంకితభావంతో పనిచేస్తున్న పాఠశాల ఉపాధ్యాయులను, పులువురు ప్రముఖులను కలెక్టర్ శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో సోమయ్య, జిల్లా గిరిజన క్రీడా శాఖ అధికారి పార్థసారధి, ప్రధానోపాధ్యాయులు లాచిరం, పట్టణ ప్రముఖులు బహిరంగ్ లాల్ అగర్వాల్, ప్రమోద్ కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక

## లోధా/లోధి సామాజిక వర్గంపై బీసీ కమిషన్ విచారణ





**కామారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 16 లోకల్ గైడ్ :** కమిషనర్, బీసీ సంక్షేమ శాఖ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ , సభ్యులు రాపోలు జయప్రకాష్ , తురుమలగిరి సురేందర్, శ్రీమతి డా. బాలలక్ష్మి, పిట్లం మండలాన్ని సందర్శించి లోధా/లోధి సామాజిక వర్గానికి సంబంధించిన అంశాలపై విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరవ చైర్మన్ , సభ్యులు, బీసీ సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి, బీసీ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్‌తో కలిసి ఉదయం సుమారు 11:00 గంటలకు పిట్లం చేరుకున్నారు. అనంతరం పిట్లంలోని సాయి గార్డెన్స్‌లో విచారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 350 మంది లోధా/లోధి సామాజిక వర్గ సభ్యులు హాజరై తమ సమస్యలు, అభ్యర్థనలు వివిధ అంశాలను బీసీ కమిషన్ చైర్మన్, సభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా గౌరవ చైర్మన్, సభ్యులు లోధా/లోధి సామాజిక వర్గ సభ్యులతో పాటు ఇతర సామాజిక వర్గాల సభ్యులతో కూడా మాట్లాడి, కమిషన్‌కు సమర్పించిన వినతులు సంబంధిత అంశాలపై వివరాలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, పీఏసీఎస్ చైర్మన్, పిట్లం సర్పంచ్, బాన్సువాడ ఆర్డీవో, పిట్లం తహసీల్దార్, పిట్లం ఎంపీఓ, బీసీ నాయకులు, డీబీసీడీఓ, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనం స్వాధీనం



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) :** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ పరిధిలోని మందమర్రి ప్రాంతంలో అక్రమంగా పశువులను తరలిస్తున్న వాహనాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం టోల్ గేట్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా 12పశువులతో పాటు మహీంద్రా క్యాంపర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు,టాస్క్‌ఫోర్స్ ఎసిపి శ్రీనివాస్ రావు నేతృత్వంలో విశ్వసనీయ సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ లచ్చన్న,సిబ్బంది మందమర్రి టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో ఆసిఫాబాద్ జిల్లా నుంచి జగిత్యాల జిల్లాలోని రాజారాంపల్లె మార్కెట్‌కు పశువులను అక్రమంగా తరలిస్తున్న మహీంద్రా క్యాంపర్ వాహనాన్ని పోలీసులు ఆపి తనిఖీ చేశారు. ఈ వాహనంలో 8ఆవులు,4దూడలు మొత్తం12పశువులు ఉన్నట్లు గుర్తించి,పశువులతో పాటు మహీంద్రా క్యాంపర్ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు వాహనానం ఆపిన సమయంలో డ్రైవర్ పోలీసులను గమనించి పరారయ్యాడు. పరారీలో ఉన్న డ్రైవర్‌ను పట్టుకునేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. స్వాధీనం చేసుకున్న12 పశువులు,వాహనాన్ని మందమర్రి పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓకు అప్పగించారు.

# పల్లె దవాఖానను పరిశీలించిన

### మున్సిపల్ చైర్ పర్సన్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (లోకల్ గైడ్) :** సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో పెద్దలు ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆశీస్సులతో ఏడవ వార్డు లో ఏర్పడినటువంటి పల్లె దవాఖానను అవార్డు కౌన్సిలర్ వర ప్రదీప్ తో కలిసి అక్కడికి వెళ్లి పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ బిరుదు కృష్ణ అనంతరం. డాక్టర్ సింధుజ తో వారి సిబ్బందితో అలాగే అక్కడికి చికిత్స కోసం వచ్చినటువంటి ప్రజలతో కూడా మాట్లాడి ఇక్కడ వైద్య సేవలు ఎలా ఉన్నాయని తెలుసుకోవడం జరిగినది. అనంతరం బిపి షుగర్ టెస్టులు చేయించుకున్న కౌన్సిలర్లు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు. ఒకటో వార్డ్ కౌన్సిలర్ ఈర్ల స్వరూప శేఖర్ గారు. 15వ వార్డు కౌన్సిలర్ గాదాసు మంజుల రవీందర్ వైద్య సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## 77 వ రోజు కొనసాగిన లయన్స్ క్లబ్ 'అన్న దానం'



**నారాయణపేట సెప్టెంబర్ 16:** మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణపే ట ఆధ్వర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా బుధవారం 77వ రోజు క్లబ్ అధ్యక్షులు రవి కుమార్ గౌడ్ ఆధ్వ ర్యంలో కొనసాగింది. కాంగ్రెస్ నాయకులు కే. శివకుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా లయన్ హరినారయన భట్టాడ్ అన్నదానాన్ని స్పాన్సర్చేశారు. సత్యనారాయణ స్వామి కమాన్ వద్ద బాటసారులకు అన్నదాన కార్య క్రమం నిర్వ హించా రు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవి కుమా ర్ గౌడ్ మాట్లాడుతూ సమాజంలో అవసర మైన వారికి అండగా నిలగ్ వడం, సామాజిక బాధ్యత గా భావిస్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొనసాగిస్తున్నామని తెలి పారు. ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ శ్రీనివాస్ లాహోటి,కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఫోటోరైట్అప్:11.అన్నదానం చేస్తున్న లైన్స్ క్లబ్ సభ్యులు

## రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థుల ఎంపిక

### అభినందించిన ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (లోకల్ గైడ్) :** రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా ఖోఖో పోటీలకు ఆల్ఫోర్స్ విద్యార్థులు ఎంపిక అయ్యారని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని రంగాల్లో విద్యార్థులకు నిష్ణాతులైన అధ్యాపకులచే నిత్య శిక్షణ ఇస్తున్నామని దీంతో విద్యార్థులు రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభను కనబరుస్తున్నారని తెలిపారు. పెద్దపల్లి జిల్లా అప్పన్నపేట గ్రామంలో జరిగిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో జి. సాయి కీర్తన, పి. హర్షితలిద్దరూ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. నేటి నుంచి హైదరాబాదులోని సరూర్ నగర్ స్టేడియంలో జరగనున్న రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో ఈ విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపీక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# భూ రీ-సర్వేకు క్షేత్రస్థాయి భూమే ప్రమాణికం... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూ రీ-సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

రైతుల సమక్షంలో పారదర్శకంగా సర్వే నిర్వహించి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

రీ-సర్వే సమయంలో రైతులు అందుబాటులో ఉండి అధికారులకు సహకరించాలి

ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న భూ రీ సర్వే ను క్షేత్రస్థాయిలో తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం, సెప్టెంబరు- 16: లోకల్ గైడ్: :** భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపడంతో పాటు ఖచ్చితమైన భూ రికార్డులను రూపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన భూ రీ-సర్వేకు క్షేత్రస్థాయిలో ఉన్న భూమే ప్రామాణికమని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామంలో కొనసాగుతున్న భూ రీ-సర్వే పనులను బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. రైతులు, భూ యజమానుల సమక్షంలో రోవర్, ట్యాబ్ తదితర ఆధునిక సాంకేతిక పరికరాలతో నిర్వహిస్తున్న డిజిటల్ సర్వే ప్రక్రియను పరిశీలించారు. సర్వే విధానం, ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ రైతులతో నేరుగా మాట్లాడి భూ రీ-సర్వే ఉద్దేశ్యం, చేపడుతున్న ప్రక్రియపై అవగాహన కల్పించారు. రైతుల సందేహాలు, అనుమానాలను అడిగి తెలుసుకుని, వాటిని నివృత్తి చేశారు. సర్వే ప్రక్రియలో ఎలాంటి అపోహలకు తావులేకుండా రైతుల సమక్షంలోనే ప్రతి అంశాన్ని పరిశీలించి నమోదు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ, భూమి ఉండి పట్టాదారు పాస్‌బుక్‌లు లేని వారు, పట్టాదారు పాస్‌బుక్‌లు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయి వివరాలకు రికార్డుల్లోని వివరాలకు పొంతన లేని వారు, అలాగే రికార్డుల్లో భూమి వివరాలు నమోదు కాని సందర్భాలను రీ-సర్వే ద్వారా గుర్తించి, నిబంధనల ప్రకారం పరిష్కరించే అవకాశం ఉంటుందని తెలిపారు. భూ రీ-సర్వేలో ప్రస్తుతం క్షేత్రస్థాయిలో ఎవరు భూమిని సాగు చేస్తున్నారు, వారి పేరుపై ఎంత విస్తీర్ణం నమోదై ఉంది, పట్టాదారు పాస్‌బుక్ ఉందా లేదా, రికార్డుల్లో నమోదైన వివరాలు క్షేత్రస్థాయి పరిస్థితులతో సరిపోతున్నాయా అనే అంశాలను సమగ్రంగా పరిశీలించాలని అన్నారు. పట్టాదారు పాస్‌బుక్‌లో నమోదైన విస్తీర్ణం, క్షేత్రస్థాయిలో ఉన్న విస్తీర్ణం మధ్య తేడా ఉందా లేదా అనే విషయాన్ని చుట్టుపక్కల రైతుల సమక్షంలో కొలతలు నిర్వహించి నిర్ధారించాలని సూచించారు. అవసరమైన సందర్భాల్లో పంచనామా నిర్వహించి వివరాలను నమోదు చేయాలని, విస్తీర్ణంలో ఎక్కువ లేదా తక్కువ ఉన్నట్లయితే అందుకు గల కారణాలను పూర్తిగా పరిశీలించి, సంబంధిత భూ యజమానికి వివరాలను తెలియజేసి, నిబంధనల ప్రకారం వారి సమ్మతిని నమోదు చేయాలని అన్నారు. ప్రతి భూ రీ-సర్వే సమయంలో సంబంధిత రైతుల వద్ద ఉన్న పట్టాదారు పాస్‌బుక్‌లు, పాత పహాణీలు, రిజిస్ట్రేషన్ పత్రాలు, సాగుకు సంబంధించిన ఇతర ఆధారాలను పరిశీలించి అవసరమైన వివరాలను సేకరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సర్వే నోటీసు అందించినట్లు రసీదు తీసుకోవడం, ఫోటోలతో కూడిన పంచనామా రూపొందించడం, ఆధార్, మొబైల్ నంబర్ వంటి వివరాలను నమోదు చేయడం వంటి ప్రక్రియలను తప్పనిసరిగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. భూముల వాస్తవ విస్తీర్ణం, హద్దులు, సర్వే నంబర్లు, పట్టాదారు వివరాలను పాత రికార్డులతో సరిపోల్చి ఖచ్చితంగా నమోదు చేయాలని అన్నారు. ఏ ఒక్క అర్హుడి భూమి వివరాలు కూడా రీ-సర్వేలో తప్పిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధి కారులను ఆదేశించారు. రికార్డుల్లో ఉన్న వివరాలకు, క్షేత్రస్థాయిలో కనిపిస్తున్న పరిస్థితులకు మధ్య ఉన్న విస్తీర్ణ తేడాలను సాంకేతికంగా పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. మ్యాప్‌లు, సర్వే నంబర్లు, క్షేత్రస్థాయి కొలతలను సమన్వయం చేసి భవిష్యత్‌లో భూ వివాదాలకు అవకాశం లేకుండా పక్కా రికార్డులను రూపొందించాలని అన్నారు. ఆధునిక రోవర్, ట్యాబ్ తదితర సర్వే పరికరాలను సమర్థవంతంగా వినియోగించి ప్రతి భూమిని క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా పరిశీలించాలని తెలిపారు. అర్హులైన భూ యజమానులు, సాగుదారులకు భూ హక్కులపై స్పష్టత కల్పించే విధంగా రీ-సర్వే ప్రక్రియను పూర్తి చేసి, అర్హులకు పట్టాదారు పాస్‌బుక్‌లు అందేలా రికార్డులను క్రమబద్ధీకరించాలని ఆదేశించారు. రీ-సర్వే సమయంలో రైతులు తమ భూముల వద్ద అందుబాటులో ఉండి సంబంధిత పత్రాలను అధికారులకు అందజేస్తూ పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ వినేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్, సంబంధిత అధికారులు, రైతులు, భూ యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలి

### రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమీ షన్ చైర్మన్ బక్కి వెంక టయ్య.



**నారాయణపేట సెప్టెంబర్ 16 :** ఎస్సీ, ఎస్టీలకు సంబం ధించిన సామాజిక, న్యాయ పరమైన సమస్యల పరి ష్కారానికి జిల్లా అధికారు లు సమన్వయంతో పనిచేయాలని ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. బుధవారంనారాయణపేటకు విచ్చేసిన ఆయనకు కలెక్టరేట్ ఆవరణలో జిల్లా కలెక్టర్ ప్రియాంక , ఎస్పీ డాక్టర్ వినీత్ పూల మొక్క లు ఇచ్చి స్వాగతం పలక గా, పోలీసులు గౌరవ వంద నం చేశారు. అనంతర కలెక్టరేట్ సమావేశ మంది రంలో ల్యాండ్, సర్వీస్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు, జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సమస్యలు, న్యాయపరమైన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ డాక్టర్ వినీత్, ఎస్సీ కమిషన్ సభ్యులు కే. లక్ష్మీనారాయణ, రాంబాబు నాయక్, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, డీ ఆర్వో రాజేశ్వరి, ఆర్డీఓ రమేష్, ట్రైనీ కలెక్టర్లు శ్రీరామ్ ప్రణీత్ ఫణి కుమార్ డీఎస్పీ నల్లపు లింగయ్య తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీ ఓలు, తహసీల్దార్లు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూప్రజలు తమ సమస్యలపై అధికారులను ఆశ్రయించినప్పుడు వారితో మర్యాదగా మాట్లాడి, సమ స్యను పూర్తిగా తెలుసుకుని తగిన మార్గనిర్దేశం చేయా లని, ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో గౌరవప్ర దమైన సేవలు అందించడం ద్వారా వారి సమస్యలను చాలా వరకు అక్కడికక్కడే పరిష్కరించవచ్చన్నారు. ప్రతి నెలా చివరి వారంలో నిర్వహించే సివిల్ రైట్ డే సమావేశాలలో పోలీస్, రెవెన్యూ అధికారులు తప్ప నిసరిగా పాల్గొనాలన్నారు. ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిం చే సమావేశాలకు సంబం ధిత పోలీస్ స్టేషన్ ఎస్ఐ లు, తహసీల్దార్లు తప్పనిస రిగా హాజరయ్యేలా జిల్లా స్థాయిలో చర్యలు తీసుకో వాలని సూచించారు. సంబంధిత అధికారుల స్థానంలో ఇతర సిబ్బందిని పంపకుండా బాధ్యత కలిగి న అధికారులు స్వయంగా సమావేశాలకు హాజరై సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి నెల చివరి వారంలో సంబం ధిత స్థాయిలో సమీక్షా సమావేశాలు నిర్వహించ డంతో పాటు, ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా స్థాయి సమావేశం నిర్వ హించి ఎస్సీ, ఎస్టీల సమ స్యలపై పురోగతిని సమీక్షిం చాలని ఆయన సూచించా రు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

ఎస్సీ, ఎస్టీల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, విద్యా, ఉపాధి పథకాలపై గ్రామస్థాయిలో విస్తృతంగా అవగాహన కల్పించాలని చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు. విద్యార్థులకు అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలు, పబ్లిక్ స్కూళ్లలో సీట్లు, ఉన్నత విద్య, విదేశీ విద్యకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం, భూమి ఆధారిత పథకాలు, ఇతర సంక్షేమ పథకాల వివరాలను అర్హులైన వారికి తెలియ జేసి వాటిని సద్వినియోగం చేసుకునేలా అధికారులు సహకరించాలని సూచించా రు.

రిజర్వేషన్లు, రోస్టర్ విధానం పక్కాగా అమలు చేయాలి

జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధిం చిన రిజర్వేషన్ నిబంధ నలు, రోస్టర్ విధానం, రిజర్వేషన్ రిజిస్టర్లను నిబంధనల ప్రకారం నిర్వహించాలని చైర్మన్ ఆదేశించారు. రిజర్వేషన్ల అమలులో ఎలాంటి అవకతవకలకు, అన్యాయానికి అవకాశం లేకుండా జిల్లా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు పక్కదారి పట్టకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలి

ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికకు సంబంధించిన నిధులు ఆయా వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం మాత్రమే వినియోగించేలా అధికా రులు ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని ఆయన కోరారు. ఆయా నిధులను ఇతర సాధారణ అవసరాలకు లేదా సంబంధం లేని కార్యక్రమాలకు మళ్లించి ఖర్చు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన నిధులు పక్కదారి పడితే సంబంధిత అధికారులు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉంటుందని, నిధుల వినియోగంపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ప్రభుత్వం నుంచి కేటాయించబడే నిధులు, పథకాల ద్వారా లబ్ధిదా రులకు అందాల్సిన ప్రయోజనాలు పూర్తిస్థా యిలో చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. కేటాయిం చిన బడ్జెట్‌కు అనుగుణం గా నిధులను సక్రమంగా వినియోగిస్తూ, అర్హులైన ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ప్రయోజ నాలు అందేలా చూడాలని కోరారు. ప్రభుత్వం కేటా యించిన నిధులు, పథకాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యంచోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికా రులు సమన్వయంతో పనిచేయాలని సూచించా రు. ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధికి అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్అండ్‌బీ తదితర శాఖల అధికారు లకు సూచించారు. అవసర మైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపా లని తెలిపారు.

పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి

ఎస్సీ, ఎస్టీలపై నమోదైన కేసుల్లో బాధితులకు న్యాయం జరిగేలా పోలీస్ అధికారులు చట్ట ప్రకారం వేగంగా దర్యాప్తు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా తీవ్రమైన నేరాలకు సంబంధించిన కేసులను పెండింగ్‌లో ఉంచకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఎస్పీని కోరారు.

మానవతా దృక్పథంతో సేవలందించాలి

ప్రభుత్వ ఉద్యోగం ప్రజలకు సేవ చేసే మంచి అవకాశమని, అధికారులు తమ విధులను మానవతా దృక్పథంతో నిర్వహించాలని ఎస్సీ ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సూచించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి దరఖాస్తును సానుకూలంగా పరిశీలించి, వారికి సరైన మార్గనిర్దేశం చేయాలని తెలిపారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు చెందిన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు సున్నితంగా అర్థం చేసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా స్థాయిలోనే సాధ్యమైన సమస్యలను పరిష్కరిస్తే ప్రజలు రాష్ట్ర స్థాయి కమీషన్‌ను ఆశ్రయించాల్సిన అవసరం తగ్గుతుందని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రియాంక, ఎస్పీ వినీత్ నాయకత్వంలో జిల్లాలో ఎస్సీ, ఎస్టీల సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు. అంతకు ముందు సమావేశంలో ఎస్సీ, ఎస్టీ కేసుల్లో పరిహారం, కులాంతర వివాహాల పరిహారం, పెండింగ్ నిధుల వివరాలను సమర్పించాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న వసతి గృహాల వివరాలను కూడా అందించాలని కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అధికారులను ఆదేశించగా, జిల్లాలో సుమారు 26 వేల మంది ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. రెండు మోడల్ స్కూల్స్, 11 కేజీబీవీలు ఉన్నట్లు వివరించారు. గురుకులాలు, జ్యోతిరావు పూలే పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆయన ఆరా తీశారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ప్రతి నెల 1వ తేదీన తప్పనిసరి గా చెల్లించాలని చైర్మన్ స్పష్టం చేశారు. పీఎఫ్, బీమా సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో 90,832 మంది ఎస్సీలు, 28,843 మంది ఎస్టీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ రైతులకు అందుతున్న ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు, ఉపాధి హామీ పనులు, ఉచిత విద్యుత్ కనెక్షన్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాల భవనాల నిర్మాణంపై కూడా ఆయన సమీక్షించారు. అవసరమైన ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావే శంలో ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి శత్రు నాయక్, డిఆర్డిఓ వెంకట్ రాములు, డీఈవో గోవింద రాజులు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియ నాయక్, హౌసింగ్ పీడీ శంకర్ నాయక్, ఉద్యాన శాఖ అధికారి సాయిబాబా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, సీ పీ వో ఖాఫువాహన్, డీపిఆర్వో రషీద్, విద్యుత్ శాఖ ఎస్ ఈ నవీన్, అబ్కారీ శాఖ ఈఎస్, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్ లు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్:12.సమావేశంలో మాట్లాడుతున్న బక్కి వెంకటయ్య

# కలెక్టర్ గారు అటెన్షన్ ప్లీజ్!

అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేటు 'రిఫరల్' దందా!

సర్కారు దవాఖానా ముసుగులో దమ్మపేట ప్రైవేటు ఆసుపత్రికి అమాయకుల బదిలీ

ఉన్నతాధికారి అండదండలతోనే కమీషన్ల కక్కుర్తి?

డెలివరీ పేరిట గిరిజన మహిళ మెడలోని బంగారం తాకట్టు

సాధారణ గ్యాస్ నొప్పికీ రూ. 50 వేల బిల్లు ఎత్తుగడ.. అడ్డంగా దొరికిన సిబ్బంది చర్యలు శూన్యం

ఉన్నతాధికారుల తక్షణ విచారణకు సర్వత్రా డిమాండ్







**లోకల్ గైడ్ : అశ్వారావుపేట :** ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేదలు, బడుగు బలహీన వర్గాలు, అమాయక గిరిజనులకు ఉచిత వైద్యం అందించి ప్రాణాలు నిలపాల్సిన అశ్వారావుపేట సామాజిక ఆరోగ్య కేంద్రం (ప్రభుత్వ ఆసుపత్రి) కొందరు స్వార్థపరులైన వైద్యులు, సిబ్బంది స్వలాభానికి అడ్డాగా మారుతోంది. గతంలో ఎప్పుడైనా వైద్యులు లేకపోవడం, అత్యవసర చికిత్సలకు సాంకేతిక పరికరాలు కొరవడటం వంటి సమస్యలు ఎదురైనప్పుడు కొత్తగూడెం, భద్రాచలం లేదంటే ఖమ్మం ప్రభుత్వాసుపత్రులకు నిబంధనల ప్రకారం రోగులను రిఫర్ చేసేవారు. కానీ ఇటీవల కాలంలో ఇక్కడి సర్కారు దవాఖానా వేదికగా ప్రక్క మండలంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి రోగులను మళ్లించే పక్కా ప్రైవేటు రాకెట్ జోరుగా సాగుతోందన్న తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.



డాక్టరమ్మ ప్రైవేటు సామ్రాజ్యం.. సిబ్బంది కమీషన్ల దందా!

ఈ దందా వెనుక ఉన్న అసలు కారణాలు పరిశీలిస్తే విస్మయకర విషయాలు వెలుగుచూస్తున్నాయి. ప్రక్కనే ఉన్న దమ్మపేట మండల కేంద్రంలోని ఓ ప్రముఖ ప్రైవేటు ఆసుపత్రి (గాయత్రి హాస్పిటల్) నిర్వహణలో అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో కీలక, ఉన్నత హోదాలో పనిచేస్తున్న ఓ మహిళా వైద్యురాలే ప్రధాన భాగస్వామిగా ఉన్నట్లు సమాచారం. దీంతో సదరు డాక్టరమ్మ మెప్పు పొందడానికో, లేక ప్రతి కేసుకు అందే ముడుపులు, కమీషన్ల ఆశతోనో ఆసుపత్రిలోని కొందరు ప్రధాన నర్సులు, కిందిస్థాయి సిబ్బంది ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే నిరుపేద రోగులను తీవ్రంగా భయభ్రాంతులకు గురిచేస్తున్నారు. వారికి లేనిపోని అపోహలు సృష్టించి, బ్రెయిన్ వాష్ చేసి మరీ దమ్మపేటలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలిస్తున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానికంగా ఉండే ప్రైవేటు ఆసుపత్రులకు వెళ్తేనైనా పరిచయాలతో సర్దుబాటు చేసుకుంటామన్న రోగులను సైతం బెదిరించి, మా డాక్టరమ్మే అక్కడుంటారు మీకేం కాకుండా చూసుకుంటారు అంటూ బలవంతంగా దమ్మపేటకు తరలిస్తుండటం గమనార్హం.

తాకట్టు పడ్డ పుస్తుల తాడు.. రూ. 71,000 దోపిడీ!

ఈ రిఫరల్ దోపిడీకి నిలువెత్తు నిదర్శనంగా ఇటీవల రాచన్నగూడెం గ్రామానికి చెందిన ఓ నిరుపేద గిరిజన గర్భిణీ స్త్రీ విషయంలో జరిగిన సంఘటనే సాక్ష్యంగా నిలుస్తోంది. ప్రసవం కోసం సదరు గర్భిణీని కుటుంబ సభ్యులు అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా, విధుల్లో ఉన్న ఓ ప్రధాన నర్స్ వారిని అడ్డగించింది. ప్రస్తుతం ఆసుపత్రిలో మత్తు అనస్థీషియా డాక్టర్ లేరు ఇక్కడ కాన్పు చేయడం అస్సలు సాధ్యం కాదు, వెంటనే దమ్మపేట ఆసుపత్రికి వెళ్లండి, అక్కడ మన మేడంగారే ఉంటారు, అంతా ఆమే చూసుకుంటారు, మీ మంచి కోసమే చెబుతున్నాం అని నమ్మబలికి బలవంతంగా దమ్మపేట ప్రైవేటు ఆసుపత్రికి పంపించినట్లు తెలుస్తుంది. ?తీరా అక్కడికి వెళ్లిన తర్వాత ఆ అమాయకులకు చుక్కలు కనిపించాయి. చేరిన వెంటనే రూ. 10,000 అడ్వాన్స్ వసూలు చేసిన సదరు ప్రైవేటు యాజమాన్యం, డిశ్చార్జ్ సమయానికి ఏకంగా రూ. 71,000 బిల్లు చేతిలో పెట్టింది. అంత భారీ మొత్తం కట్టే స్తోమత లేక, ముక్కుమొహం తెలియని పరాయి మండలంలో గిరిజన కుటుంబం తీవ్ర వేదనకు గురైంది. చివరకు తమ వద్ద ఉన్న బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టి, బతిమిలాడి రూ. 42,000కు సెటిల్ చేసుకుని బాధితులు బయటపడ్డారు. పేదలకు ఆసరాగా నిలవాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది చర్య వల్ల ఓ నిరుపేద కుటుంబం అప్పులపాలై బంగారాన్ని సైతం పోగొట్టుకోవాల్సి వచ్చింది.

గ్యాస్ నొప్పికీ రూ. 50 వేల వల.. నిలదీసిన మహిళ!

ఈ దోపిడీ ఒక్క గర్భిణీలతోనే ఆగడం లేదు. ఇటీవల నందమూరి నగర్‌కు చెందిన ఓ సాధారణ మహిళ స్వల్ప గ్యాస్ కడుపునొప్పితో అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రికి రాగా.. అక్కడి సిబ్బంది ఆమెను కూడా దమ్మపేట ఆసుపత్రికి వెళ్లాలని ఒత్తిడి చేశారు. తన వద్ద చిల్లిగవ్వ లేదని ఆ మహిళ మొరపెట్టుకోగా, అక్కడైతే రూ. 50 వేలు ఖర్చవుతుంది.. మాట్లాడి రూ. 30 వేలకే చేయిస్తాం అంటూ సిబ్బందే దళారుల్లా బేరసారాలు ఆడటం పరాకాష్ట. అనుమానం వచ్చిన ఆ మహిళ వేరే సాధారణ ప్రైవేటు వైద్యుడిని సంప్రదించగా, ఆమెకు ఎటువంటి సీరియస్ సమస్య లేదని, కేవలం చిన్నపాటి మందులతోనే నయమవుతుందని తేల్చారు. దీంతో తీవ్ర ఆగ్రహానికి గురైన సదరు మహిళ తిరిగి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి, తనను తప్పుదోవ పట్టించిన సిబ్బందిపై విరుచుకుపడి నిలదీసిన వైనం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది.

ఉన్నతాధికారుల సమాధానంపై అనుమానాలు!

ఈ వరుస అరాచకాలపై స్పష్టమైన కాల్ రికార్డులు, ఆధారాలతో సహా అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ రాధా రుక్మిణి దృష్టికి తీసుకెళ్లగా, తొలుత ఆమె ఆసుపత్రిలో ఇలాంటి వాటికి తావులేదు.. విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. అయితే ఆ తర్వాత జరిగిన పురోగతిపై ప్రశ్నించగా, మా ఆసుపత్రికి, దమ్మపేట ఆసుపత్రికి ఎలాంటి సంబంధం లేదు. మా సిబ్బంది ఎవరినీ రిఫర్ చేయలేదు. రోగులే స్వచ్ఛందంగా వెళ్లారు అంటూ సమస్యను పక్కదారి పట్టించేలా సమాధానం ఇవ్వడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఉన్నత బాధ్యతల్లో ఉన్నవారే ఈ అక్రమాలకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారనే ఆరోపణలకు ఈ వైఖరి మరింత బలం చేకూరుస్తోంది.

కఠిన చర్యలు తీసుకోకుంటే ప్రజాక్షేత్రంలో ఆందోళనలు!

ఏజెన్సీ గిరిజన ప్రజల అమాయకత్వాన్ని, ప్రాణభయాన్ని ఆసరాగా చేసుకుని ప్రైవేటు వ్యాపారానికి బాటలు వేస్తున్న సిబ్బంది, వారి వెనుక ఉన్న కీలక అధికారులపై జిల్లా ఉన్నతాధికారులు, వైద్యారోగ్య శాఖ ఉన్నత వర్గాలు వెంటనే సమగ్ర విచారణ జరపాలని ప్రజలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ ఆసుపత్రిని కాపాడుకునేందుకు, పేదల హక్కుల కోసం పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలకు దిగుతామని ఏజెన్సీ ప్రజలు హెచ్చరిస్తున్నారు.

RNI NO. APBIL/2013/50718
LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్
ద్విభాషా దినపత్రిక
www.localguidenews.com



# రక్తంలో షుగర్ పెరిగితే డయాబెటిస్ ఉన్నట్టేనా?.. వాస్తవాలేంటి?

**డయాబెటిస్ లేనివారిలోనూ రక్తంలో చక్కెర తాత్కాలికంగా పెరిగే ఛాన్స్**

**ఆహారం, ఒత్తిడి, నిద్రలేమి దీనికి కారణం కావచ్చంటున్న వైద్య నిపుణులు**

**కఠినమైన వ్యాయామం తర్వాత కూడా షుగర్ లెవల్స్ తాత్కాలికంగా పెరుగుతాయని వెల్లడి**

**పదేపదే రీడింగ్స్ ఎక్కువగా వస్తేనే వైద్యుడిని సంప్రదించాలని సూచన**



తరచూ షుగర్ పెరగడం ప్రీడయాబెటిస్‌కు తొలి సంకేతం కావొచ్చని వ్యాఖ్య

రక్తంలో చక్కెర (గ్లూకోజ్) స్థాయిలు అకస్మాత్తుగా పెరగడాన్ని చాలామంది డయాబెటిస్‌గా భావిస్తుంటారు. కానీ, డయాబెటిస్ లేని ఆరోగ్యవంతులలో కూడా షుగర్ లెవల్స్ తాత్కాలికంగా పెరగడం సాధారణమేనని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుంది? ఎంత తరచుగా పెరుగుతుంది? తిరిగి సాధారణ స్థాయికి వస్తుందా లేదా? అనేదే ముఖ్యమైన విషయం. మనం తినే ఆహారం, చేసే వ్యాయామం, నిద్రపోయే సమయం, అనుభవించే ఒత్తిడి వంటి అనేక అంశాల ఆధారంగా మన శరీరం గ్లూకోజ్ స్థాయిలను నిరంతరం సర్దుబాటు చేసుకుంటుంది. అందుకే ఒక్కసారి రీడింగ్ ఎక్కువగా వచ్చినంత మాత్రాన డయాబెటిస్ ఉందని నిర్ధారించుకోలేం.

ఆహారం, ఒత్తిడి కీలక పాత్ర

మనం పిండిపదార్థాలు (కార్బోహైడ్రేట్లు) ఉన్న ఆహారం తీసుకున్నప్పుడు, జీర్ణవ్యవస్థ వాటిని గ్లూకోజ్‌గా విడగొడుతుంది. ఈ గ్లూకోజ్ రక్తంలో కలిసి షుగర్ స్థాయిలను పెంచుతుంది. దీనికి ప్రతిస్పందనగా క్లోమం ఇన్సులిన్‌ను విడుదల చేస్తుంది. ఈ ఇన్సులిన్ రక్తంలోని గ్లూకోజ్‌ను కండరాలు, ఇతర కణజాలాల్లోకి చేరవేసి శక్తిగా మార్చడంలో సహాయపడుతుంది. తెల్ల అన్నం, బంగాళాదుంపలు, తీపి పానీయాలు వంటివి షుగర్ లెవల్స్‌ను వేగంగా పెంచుతాయి. అదే సమయంలో ఫైబర్ ఎక్కువగా ఉండే కూరగాయలు, ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులతో కూడిన ఆహారం తీసుకుంటే గ్లూకోజ్ నెమ్మదిగా రక్తంలో కలుస్తుంది.

అంతేగాక తీవ్రమైన ఒత్తిడికి గురైనప్పుడు కూడా షుగర్ రీడింగ్స్ ఎక్కువగా ఉండొచ్చు. ఒత్తిడి సమయంలో కార్టిసాల్, అడ్రినలిన్ వంటి హార్మోన్లు విడుదలవుతాయి. ఇవి కాలేయంలో నిల్వ ఉన్న గ్లూకోజ్‌ను రక్తంలోకి విడుదల చేయమని సంకేతాలిస్తాయి. ఇది శరీర సహజ ప్రతిస్పందన అయినప్పటికీ, తాత్కాలికంగా షుగర్ లెవల్స్ పెరుగుతాయి. అనారోగ్యం, జ్వరం, నిద్రలేమి వంటివి కూడా ఇన్సులిన్ పనితీరును ప్రభావితం చేసి గ్లూకోజ్ స్థాయిలను పెంచుతాయి.

వ్యాయామం, మందుల ప్రభావం

ఏరోబిక్స్ వంటి వ్యాయామాలు సాధారణంగా రక్తంలో చక్కెరను తగ్గించడానికి సహాయపడతాయి. అయితే, కఠినమైన వ్యాయామం చేసినప్పుడు శరీరం శక్తి కోసం అడ్రినలిన్‌ను విడుదల చేస్తుంది. ఇది కాలేయం నుండి ఎక్కువ గ్లూకోజ్‌ను రక్తంలోకి పంపేలా చేస్తుంది. ఫలితంగా వ్యాయామం తర్వాత కొంతసేపు షుగర్ లెవల్స్ పెరిగినట్టు కనిపించవచ్చు. అయితే, క్రమం తప్పని వ్యాయామం దీర్ఘకాలంలో ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుంది. కొన్ని రకాల మందులు, ముఖ్యంగా స్టెరాయిడ్స్ వంటివి కూడా గ్లూకోజ్ స్థాయిలను పెంచుతాయి. కొత్త మందులు వాడిన తర్వాత రీడింగ్స్ తరచుగా ఎక్కువగా ఉంటే, మీరే మందులు ఆపకుండా వైద్యుడిని సంప్రదించడం ముఖ్యం.

ఎప్పుడు తీవ్రంగా పరిగణించాలి?

ఒక్కసారి రీడింగ్ ఎక్కువగా వచ్చినంత మాత్రాన కంగారు పడాల్సిన పనిలేదు. కానీ, తరచుగా రీడింగ్స్ ఎక్కువగా వస్తుంటే, దానికి తోడు అధిక దాహం, తరచుగా మూత్రవిసర్జన, కారణం లేకుండా బరువు తగ్గడం, తీవ్రమైన అలసట, దృష్టి మసకబారడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యుడిని సంప్రదించాలి. పదేపదే గ్లూకోజ్ స్థాయిలు పెరగడం అనేది శరీరం ఇన్సులిన్‌కు తక్కువగా స్పందిస్తుందనడానికి సంకేతం. దీన్నే 'ప్రీడయాబెటిస్' అంటారు. ఈ దశలో లక్షణాలు కనిపించకపోవచ్చు.

అందుకే అధిక బరువు, కుటుంబంలో డయాబెటిస్ చరిత్ర, అధిక రక్తపోటు వంటి ప్రమాద కారకాలు ఉన్నవారు పరీక్షలు చేయించుకోవడం మంచిది. వైద్యులు ఫాస్టింగ్ బ్లడ్ గ్లూకోజ్, ఎహెచ్1ఎ వంటి పరీక్షలు చేసి గత 2-3 నెలల సగటు గ్లూకోజ్ స్థాయిలను అంచనా వేస్తారు. అంతిమంగా ఒక షుగర్ రీడింగ్ అనేది కేవలం ఒక కొలమానం మాత్రమే, అదే వ్యాధి నిర్ధారణ కాదు. తరచుగా రీడింగ్స్ ఎక్కువగా ఉంటేనే దాన్ని తీవ్రంగా పరిగణించాలని వైద్య నిపుణులు చెబుతున్నారు.

# సూక్ష్మ పోషకాలు: ఏవి ఎందుకు అవసరమో తెలుసుకోండి!

**శరీరానికి తక్కువ మోతాదులో అవసరమయ్యే విటమిన్లు, ఖనిజాలే సూక్ష్మ పోషకాలు**

**రోగనిరోధక శక్తి, ఎముకల ఆరోగ్యం, శక్తి ఉత్పత్తికి ఇవి అత్యంత కీలకం**

**విటమిన్ ఎ కంటి చూపుకు, ఐరన్ రక్త వృద్ధికి, కాల్షియం ఎముకల పటిష్టతకు అవసరం**



సమతుల ఆహారం ద్వారానే ఈ పోషకాలను తగినంతగా పొందడం సాధ్యం

మన శరీరం ఒక సంక్లిష్టమైన యంత్రం లాంటిది. ఇది సక్రమంగా పనిచేయాలంటే కేవలం పిండిపదార్థాలు, ప్రోటీన్లు, కొవ్వులు వంటి స్థూల పోషకాలు మాత్రమే సరిపోవు. వాటితో పాటు చాలా తక్కువ పరిమాణంలో అవసరమయ్యే విటమిన్లు, ఖనిజ లవణాలు కూడా అత్యంత కీలకం. వీటినే సూక్ష్మ పోషకాలు అని పిలుస్తారు. ఇవి మన శరీరానికి నేరుగా శక్తిని ఇవ్వకపోయినా, జీవక్రియలు సజావుగా సాగడంలో, రోగనిరోధక శక్తిని పెంచడంలో, అవయవాల పనితీరులో కీలక పాత్ర పోషిస్తాయి. రోజువారీ ఆహారంలో మనం తీసుకునే పదార్థాల ద్వారానే వీటిని పొందగలం. మన ఆరోగ్యానికి అత్యవసరమైన కొన్ని ముఖ్యమైన సూక్ష్మ పోషకాలు, వాటి ఉపయోగాలు, అవి లభించే ఆహార పదార్థాల జాబితా ఇక్కడ ఉంది.

విటమిన్లు:

విటమిన్ ఎ: ఇది కంటి చూపును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. రేచీకటి వంటి సమస్యలను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడంతో పాటు చర్మ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. క్యారెట్లు, గుమ్మడికాయ, చిలగడదుంప, ఆకుకూరల్లో ఇది పుష్కలంగా లభిస్తుంది.

విటమిన్ బి12: శరీరంలో ఎర్ర రక్త కణాల తయారీకి, నరాల వ్యవస్థ పనితీరుకు ఇది చాలా అవసరం. డీఎన్‌ఏ సంశ్లేషణలోనూ దీనిది ముఖ్యమైన పాత్ర. శాకాహారులలో దీని లోపం ఎక్కువగా కనిపిస్తుంది. పాలు, గుడ్లు, చేపలు, మాంసం వంటి వాటిలో ఇది లభిస్తుంది.

ఫోలేట్ (విటమిన్ బి9): గర్భిణులకు ఇది అత్యంత ముఖ్యమైన విటమిన్. కణ విభజన, డీఎన్‌ఏ తయారీ, ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి ఫోలేట్ అవసరం. ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, శనగల్లో ఇది సమృద్ధిగా ఉంటుంది.

విటమిన్ సి: ఇది ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్. రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తుంది.



చర్మం, ఎముకలు, కండరాలను కలిపి ఉంచే కొల్లాజెన్ తయారీకి ఇది కీలకం. శరీరం ఐరన్‌ను గ్రహించడానికి కూడా సహాయపడుతుంది. ఉసిరి, జామ, నారింజ, నిమ్మ వంటి పండ్లలో ఇది అధికంగా ఉంటుంది.

విటమిన్ డి: 'సన్‌షైన్ విటమిన్' అని పిలిచే ఇది, శరీరం కాల్షియంను గ్రహించడానికి చాలా అవసరం. ఎముకలు, దంతాల పటిష్టతకు, కండరాల పనితీరుకు ఇది కీలకం. సూర్యరశ్మి ద్వారా శరీరం దీన్ని తయారు చేసుకుంటుంది. కొవ్వు ఉన్న చేపలు, గుడ్లలోనూ లభిస్తుంది.

విటమిన్ ఇ: ఇది కూడా ఒక యాంటీఆక్సిడెంట్. శరీర కణాలను ఫ్రీ రాడికల్స్ నష్టం నుంచి కాపాడుతుంది. చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది. బాదం, వేరుశనగ, పొద్దుతిరుగుడు విత్తనాలలో ఇది ఎక్కువగా ఉంటుంది.

విటమిన్ కె: రక్తం గడ్డకట్టే ప్రక్రియలో ఇది ప్రధాన పాత్ర పోషిస్తుంది. గాయాలు తగిలినప్పుడు అధిక రక్తస్రావాన్ని నివారిస్తుంది. ఎముకల ఆరోగ్యానికి కూడా ఇది చాలా అవసరం. ఆకుపచ్చని ఆకుకూరలు, బ్రోకలీలో విటమిన్ కె సమృద్ధిగా దొరుకుతుంది.

ఖనిజాల లవణాలు

ఐరన్: శరీరంలో హిమోగ్లోబిన్ తయారీకి ఐరన్ అత్యంత కీలకం. ఇది ఊపిరితిత్తుల నుంచి శరీరంలోని అన్ని భాగాలకు ఆక్సిజన్‌ను రవాణా చేస్తుంది. దీని లోపం వల్ల రక్తహీనత వస్తుంది. ఆకుకూరలు, పప్పులు, మాంసం, బెల్లంలో ఇది అధికంగా లభిస్తుంది.

కాల్షియం: ఎముకలు, దంతాల నిర్మాణానికి, వాటి పటిష్ఠతకు కాల్షియం ప్రధాన ఆధారం. కండరాల సంకోచ వ్యాకోచాలకు, నరాల పనితీరుకు కూడా ఇది అవసరం. పాలు, పెరుగు, నువ్వులు, రాగి వంటి వాటిలో కాల్షియం పుష్కలంగా దొరుకుతుంది.

మెగ్నీషియం: శరీరంలో జరిగే వందలాది జీవక్రియలకు మెగ్నీషియం అవసరం. శక్తి ఉత్పత్తి, కండరాలు, నరాల పనితీరును నియంత్రిస్తుంది. గింజలు, విత్తనాలు, ఆకుకూరలలో ఇది సమృద్ధిగా ఉంటుంది.

జింక్: రోగనిరోధక వ్యవస్థ సక్రమంగా పనిచేయడానికి జింక్ చాలా ముఖ్యం. గాయాలు త్వరగా మానడానికి, డీఎన్‌ఏ, ప్రోటీన్ల సంశ్లేషణకు సహాయపడుతుంది. పప్పులు, గింజలు, మాంసంలో జింక్ లభిస్తుంది.

అయోడిన్: థైరాయిడ్ గ్రంథి సరైన రీతిలో పనిచేయడానికి, థైరాయిడ్ హార్మోన్లను ఉత్పత్తి చేయడానికి అయోడిన్ అవసరం. అయోడైజ్డ్ ఉప్పు, సముద్రపు చేపలలో ఇది ఉంటుంది.

పొటాషియం: శరీరంలోని ద్రవాల సమతుల్యతను కాపాడటంలో, నరాల సంకేతాలను ప్రసారం చేయడంలో, కండరాల పనితీరులో ఇది సహాయపడుతుంది. అరటిపండు, బంగాళాదుంప, పప్పు ధాన్యాలలో ఇది ఎక్కువగా దొరుకుతుంది.

సెలీనియం: ఇది కూడా ఒక యాంటీఆక్సిడెంట్. థైరాయిడ్ పనితీరుకు, కణాలను నష్టం నుంచి కాపాడటానికి సహాయపడుతుంది. చేపలు, గుడ్లు, గింజలలో సెలీనియం లభిస్తుంది.

కాబట్టి, మన రోజువారీ ఆహారంలో రంగురంగుల పండ్లు, కూరగాయలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, గింజలు చేర్చుకోవడం ద్వారా ఈ సూక్ష్మ పోషకాలను తగినంతగా పొంది, సంపూర్ణ ఆరోగ్యంతో జీవించవచ్చు. ఆరోగ్యమే మహాభాగ్యం అని గుర్తుంచుకోవాలి.

# జిమ్ చేస్తున్నారా? హెల్తీగా తింటున్నారా? అయినా హార్ట్ ఎటాక్ రావొచ్చు.. కారణమేంటంటే!

జిమ్‌కు వెళ్తున్నారు.. క్రమం తప్పకుండా వ్యాయామం చేస్తున్నారు.. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటున్నారు.. బరువు కూడా అదుపులోనే ఉంది. మరి గుండెకు ఎలాంటి ప్రమాదం ఉండదని అనుకుంటున్నారా? అది పూర్తిగా నిజం కాదు. బయటికి ఎంతో ఫిట్‌గా కనిపించే వ్యక్తుల్లోనూ గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుంది. ఇందుకు ప్రధాన కారణాల్లో ఒకటి.. శరీరంలో నిశ్శబ్దంగా పెరిగే అధిక కొలెస్ట్రాల్!

భారత్‌లో ముఖ్యంగా యువతలో గుండెపోటు కేసులు పెరుగుతున్నాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. సాధారణంగా అధిక బరువు, వ్యాయామం లేకపోవడం, ధూమపానం వంటి వాటినే గుండెపోటుకు ప్రధాన కారణాలుగా భావిస్తాం. అయితే ఫిట్‌నెస్ ఒక్కటే గుండె ఆరోగ్యానికి పూర్తి రక్షణ ఇవ్వదని నిపుణులు చెబుతున్నారు.

ఫిట్‌గా ఉన్నా.. గుండెకు ముప్పు ఎలా?

ఓ 44 ఏళ్ల వ్యక్తిని ఉదాహరణగా తీసుకుంటే.. అతను క్రమం తప్పకుండా హాఫ్ మారథాన్‌లో పాల్గొనేవాడు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకునేవాడు. ధూమపానం చేసేవాడు కాదు. బరువు కూడా సాధారణంగానే ఉండేది. అయితే పరుగెత్తుతున్న సమయంలో ఛాతిలో అసౌకర్యం కలగడంతో వైద్యులను సంప్రదించాడు. సాధారణ పరీక్షల్లో పెద్దగా సమస్య కనిపించలేదు. కానీ రక్త పరీక్షలో ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్ 190 ఎమ్జి/డీఎల్‌గా తేలింది. తదుపరి పరీక్షల్లో గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనుల్లో ఏకంగా 90 శాతం బ్లాకేజీ ఉన్నట్లు గుర్తించారు. చివరకు అతనికి యాంజియోప్లాస్టీ చేయాల్సి వచ్చింది.


కొలెస్ట్రాల్ అంటే లావు మాత్రమే కాదు!

కొలెస్ట్రాల్ గురించి చాలామందిలో ఒక అపోహ ఉంది. శరీరంలో కొవ్వు ఎక్కువగా ఉంటేనే కొలెస్ట్రాల్ పెరుగుతుందని భావిస్తారు. కానీ అది నిజం కాదు. కొలెస్ట్రాల్‌లో ఎక్కువ భాగాన్ని మన శరీరమే, ముఖ్యంగా కాలేయం, ఉత్పత్తి చేస్తుంది. అందువల్ల సన్నగా ఉన్నవారిలోనూ కొలెస్ట్రాల్ స్థాయిలు ప్రమాదకరంగా పెరగవచ్చు.

ముఖ్యంగా ఫ్యామిలియల్ హైపర్‌కొలెస్టెరోలీమియా వంటి జన్యుపరమైన పరిస్థితులు ఉన్నవారిలో మంచి ఆహారం తీసుకున్నా, రోజూ వ్యాయామం చేసినా ఎల్‌డీఎల్ స్థాయిలు అధికంగా ఉండొచ్చు.

అసలు ప్రమాదం ఏంటంటే..

అధిక కొలెస్ట్రాల్‌ను 'సైలెంట్ కిల్లర్' అని ఎందుకు అంటారు. అది పెరుగుతున్నప్పుడు సాధారణంగా ఎలాంటి స్పష్టమైన లక్షణాలు కనిపించవు. రక్తంలో అధికంగా ఉన్న ఎల్‌డీఎల్ కొలెస్ట్రాల్ క్రమంగా ధమనుల గోడల్లో పేరుకుపోతుంది. కాలక్రమంలో అక్కడ ఫ్లాక్ ఏర్పడి రక్తనాళాలను ఇరుకుగా చేస్తుంది. గుండెకు రక్త సరఫరా తగ్గే వరకు చాలామందికి తమ శరీరంలో ఏం జరుగుతుందో తెలియకపోవచ్చు.



ఛాతినొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అసాధారణ అలసట వంటి లక్షణాలు కనిపించే సమయానికి సమస్య ఇప్పటికే ముదిరి ఉండొచ్చు. కొందరిలో అయితే హార్ట్ ఎటాక్ రావడమే మొదటి హెచ్చరికగా మారుతుంది.

భారతీయులకు మరింత జాగ్రత్త అవసరం

భారతీయుల్లో ఇతర పాశ్చాత్య జనాభాతో పోలిస్తే తక్కువ వయసులోనే కరోనరీ ఆర్టరీ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అందుకే చిన్న వయసులో ఉన్నాం, ఫిట్‌గా ఉన్నాం, జిమ్ చేస్తున్నాం కాబట్టి గుండె విషయంలో ఎలాంటి పరీక్షలు అవసరం లేదనుకోవడం సరికాదు. ముఖ్యంగా కుటుంబంలో చిన్న వయసులోనే గుండెజబ్బులు వచ్చిన చరిత్ర ఉంటే మరింత అప్రమత్తంగా ఉండాలి.

30 ఏళ్లకే కొలెస్ట్రాల్ పరీక్ష?

నిపుణుల సూచన ప్రకారం కొలెస్ట్రాల్ స్థాయిలను చిన్న వయసులోనే పరీక్షించుకోవడం మంచిది. సాధారణ లిపిడ్ ప్రొఫైల్ ద్వారా ఎల్‌డీఎల్, హెచ్‌డీఎల్, ట్రైగ్లిజరైడ్స్ వంటి ముఖ్యమైన వివరాలు తెలుసుకోవచ్చు. అవసరాన్ని బట్టి వైద్యులు లైపోప్రొటీన్(ఎ), ఎపోబీ, ఎల్‌డీఎల్ పార్టికల్ టెస్టింగ్, సీఏసీ స్కోరింగ్ వంటి అదనపు పరీక్షలను సూచించవచ్చు. ముఖ్యంగా కుటుంబ చరిత్ర, వయసు, ఇతర ఆరోగ్య పరిస్థితులను బట్టి ఏ పరీక్ష అవసరమో వైద్యుడే నిర్ణయించాలి.

వ్యాయామం ఆపేయాలా? అస్సలు కాదు!

అధిక కొలెస్ట్రాల్ ప్రమాదం ఉందని తెలుసుకున్నంత మాత్రాన వ్యాయామాన్ని ఆపేయాల్సిన అవసరం లేదు. వ్యాయామం, సమతుల ఆహారం, సరైన బరువు.. ఇవన్నీ గుండె ఆరోగ్యానికి ముఖ్యమైనవే. అయితే అవి మాత్రమే సరిపోవు. వాటితో పాటు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం కూడా అవసరం. బయటికి కనిపించే ఫిట్‌నెస్ మన ఆరోగ్యానికి ఒక భాగం మాత్రమే. రక్తంలో దాగి ఉన్న కొలెస్ట్రాల్ స్థాయిలు కూడా తెలుసుకోవాలి.

**గమనిక:** ఈ సమాచారం కేవలం అవగాహన కోసం మాత్రమే. వైద్య సలహాకు ప్రత్యామ్నాయంగా భావించొద్దు. ఎలాంటి ఆరోగ్య సమస్యలున్నా వైద్యులను సంప్రదించాలి.

# తిన్నది వంటపట్టడం లేదా?

**రోజూ ఇలా చేయండి!**

**ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ కోసం నిపుణులు సూచిస్తున్న సాధారణ అలవాట్లు**


**ఆహారాన్ని నెమ్మదిగా, బాగా నమిలి తినాలి**

**భోజనానికి, నిద్రకు మధ్య కనీసం రెండు గంటల విరామం అవసరం**

**తిన్న వెంటనే కాసేపు నెమ్మదిగా నడవడం జీర్ణక్రియకు మేలు**

**తగినంత నీరు తాగడం, మితంగా తినడం చాలా ముఖ్యం**

మనం తీసుకునే ఆహారం శరీరానికి శక్తినివ్వాలి. కానీ, ఆధునిక జీవనశైలిలో చాలామందికి తిన్నది సరిగ్గా జీర్ణం కాక గ్యాస్, అజీర్తి, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు సర్వసాధారణం అయ్యాయి. మనం తినే పద్ధతిలో కొన్ని చిన్న మార్పులు చేసుకోవడం ద్వారా ఈ ఇబ్బందులను సులభంగా అధిగమించవచ్చు. తిన్న ఆహారం సక్రమంగా వంటపట్టి, శరీరం ఆరోగ్యంగా ఉండటానికి సహాయపడే ముఖ్యమైన అలవాట్ల గురించి తెలుసుకుందాం.



1. నెమ్మదిగా నమిలి తినడం

జీర్ణప్రక్రియ కడుపులో కాదు, నోట్లోనే మొదలవుతుంది. ఆహారాన్ని ఎంత బాగా నమిలితే, లాలాజలంలోని ఎంజైమ్‌లతో అంత బాగా కలిసి చిన్న ముక్కలుగా మారుతుంది. దీనివల్ల కడుపుపై భారం తగ్గి, జీర్ణక్రియ సులభమవుతుంది. చాలామంది హడావుడిగా, సరిగ్గా నమలకుండా మింగేస్తుంటారు. దీనివల్ల పెద్ద ఆహార ముక్కలను అరిగించడానికి జీర్ణాశయం తీవ్రంగా శ్రమించాల్సి వస్తుంది. ఫలితంగా అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలు తలెత్తుతాయి. అందుకే ప్రతి ముద్దను కనీసం 20 నుంచి 30 సార్లు నమిలి తినడం అలవాటు చేసుకోవాలి. ఇది త్వరగా కడుపు నిండిన భావన కలిగించి, అతిగా తినడాన్ని కూడా నియంత్రిస్తుంది.

2. సమయపాలన పాటించడం

మన శరీరానికి ఒక జీవ గడియారం (బయోలాజికల్ క్లాక్) ఉంటుంది. రోజూ ఒకే సమయానికి భోజనం చేయడం వల్ల, ఆ సమయానికి జీర్ణరసాలు సక్రమంగా విడుదలై జీర్ణవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది. సమయం కాని సమయాల్లో తినడం, భోజనం మానేయడం జీర్ణవ్యవస్థను గందరగోళానికి గురిచేస్తుంది. ముఖ్యంగా, తిన్న వెంటనే నిద్రపోవడం లేదా వ్యాయామం చేయడం వంటివి అస్సలు మంచిది కాదు. భోజనం తర్వాత కనీసం 10-15 నిమిషాల పాటు నెమ్మదిగా నడవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. రాత్రిపూట వీలైనంత త్వరగా భోజనం చేయడం అత్యంత ముఖ్యమైన అలవాటు. దీనివల్ల జీర్ణవ్యవస్థకు రాత్రంతా దాదాపు 10 నుంచి 12 గంటల పాటు పూర్తి విశ్రాంతి లభిస్తుంది.

3. సరైన మోతాదులో ఆహారం, నీరు

శరీరానికి నీరు చాలా అవసరం. కానీ భోజనం చేసేటప్పుడు ఎక్కువగా నీరు తాగితే, జీర్ణరసాలు పలుచబడి జీర్ణక్రియ మందగిస్తుంది. అందుకే భోజనానికి అరగంట ముందు, తిన్న అరగంట తర్వాత నీళ్లు తాగడం ఉత్తమమైన పద్ధతి. అలాగే, కడుపు బిగిసేలా తినకుండా, కాస్త ఖాళీ ఉంచుకొని మితంగా తినాలి. ఒకేసారి ఎక్కువ ఆహారం తీసుకోవడం జీర్ణాశయంపై తీవ్ర ఒత్తిడిని పెంచి, అజీర్ణానికి దారితీస్తుంది.



ఈ మూడు సాధారణ అలవాట్లను మన దైనందిన జీవితంలో భాగం చేసుకుంటే, ఎలాంటి మందులు లేకుండానే జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేసుకోవచ్చు. తద్వారా సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చు.

# ఒక కొత్త రక్కసి.. ఇదొక మహా ప్రళయం!




మానవ మేధస్సుకు మరణశాసనం రాయడానికి ఒక కొత్త రక్కసి పుట్టుకొచ్చింది. దాని పేరు 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్'... క్లుప్తంగా 'ఏఐ'...కంప్యూటర్లు వచ్చాయి, ఇంటర్నెట్ వచ్చింది, స్మార్ట్‌ఫోన్లు వచ్చాయి... ప్రపంచం మారింది. కానీ ఇప్పుడు వస్తున్న ఏఐ ఆ మార్పు లాంటిది కాదు. ఇది మానవ జాతి ఉనికినే, శ్రమనే, ఉపాధినే నిలువునా మింగేసే ఒక మహా ప్రళయం. టెక్నాలజీ పెరుగుతోంది... కానీ మనుషులు తరిగిపోతున్నారు. లాభాలు కురుస్తున్నాయి... కానీ ఉపాధి మాయమవుతుంది. విశ్వవిఖ్యాత శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్ ఒక సందర్భంలో చాలా స్పష్టంగా హెచ్చరించారు: "పూర్తి స్థాయి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి చెందితే... అది మానవ జాతి అంతానికే నాంది కాగలదు. అది మనుషులను అధిగమించి, తనను తాను రీ-డిజైన్ చేసుకుంటూ వెళ్తుంది. మితమైన జీవ పరిణామం ఉన్న మనుషులు దానితో పోటీ పడలేరని" ఇవాళ హాకింగ్ అన్న మాటలు అక్షరసత్యం అవుతున్నాయి. యంత్రం మనిషికి సాయం చేయాలి... కానీ మనుషులనే నామరూపాలు లేకుండా తుడిచేస్తుంటే, ప్రపంచ దేశాల పాలకులు ఎందుకు గుడ్డివాళ్లుగా మిగిలిపోయారు? కోట్లాది మంది ఉద్యోగాలకు ముప్పు వాటిల్లుతుంటే ఆ కుటుంబాల పరిస్థితి ఏంటి? అసలు కొనుగోలు శక్తి లేని సమాజంలో ఏఐ కంపెనీలు లాభాలు ఎలా ఆర్జిస్తాయి? ఈ ప్రాథమిక ఆర్థిక సూత్రం కార్పొరేట్ శక్తులకు, పాలకులకు ఎందుకు అర్థం కావడం లేదు? ఏఐతో మానవ వనరులకు పెను ముప్పు వాటిల్లుతుందనేది ఇవాళ ఊహ కాదు... కళ్ల ముందు కనిపిస్తున్న పచ్చి నిజం. మరి ఈ నిజం మన కంటికి కనిపిస్తున్నప్పుడు, ప్రపంచ దేశాలను ఏలుతున్న పాలకుల కళ్లకు ఎందుకు కనిపించడం లేదు? అమెరికా అధ్యక్షుడి నుంచి భారత ప్రధాని వరకు, యూరప్ దేశాల నేతల నుంచి ఆసియా పాలకుల వరకు... అందరూ ఏఐ సదస్సుల్లో పాల్గొంటూ, టెక్నాలజీని పొగుడుతూ కాలం గడుపుతున్నారు తప్ప, దాని వల్ల రాబోయే సామాజిక వినాశనాన్ని ఎందుకు అడ్డుకోవడం లేదు? విఖ్యాత ఫ్రెంచ్ తత్వవేత్త జీన్-జాక్వెస్ రూసో ఒక మాట అన్నారు: "ప్రజలు శాసనాలు చేసే పాలకులను ఎన్నుకుంటారు... కానీ ఆ పాలకులు ప్రజలను కాక, ధనవంతుల ప్రయోజనాలను రక్షించడానికి చట్టాలు చేస్తారు. " ఇవాళ ప్రపంచ పాలకుల పరిస్థితి సరిగ్గా అలాగే ఉంది. ఏఐ వల్ల సమాజంలో నిరుద్యోగం పెరిగి, నేరాలు ఎక్కువై, అనేక దుష్పరిణామాలు సంభవిస్తాయని తెలిసి కూడా పాలకులు ఎందుకు మౌనంగా ఉన్నారు? ఎందుకంటే, పాలకులకు ఎన్నికల వెనుక, వారి అధికార పీఠాల వెనుక ఈ భారీ టెక్ కార్పొరేట్ కంపెనీల లాబీయింగ్ ఉంది. మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా, ఓపెన్ ఏఐ వంటి సంస్థల లాభాల కోసం ప్రపంచ జనాభాలో సగానికి పైగా ఉన్న శ్రమజీవుల జీవితాలను బలిపీఠం ఎక్కిస్తున్నారు. అంతర్జాతీయ నివేదికల ప్రకారం... ప్రపంచవ్యాప్తంగా దాదాపు 60 శాతం ఉద్యోగాలు ఏఐ వల్ల ప్రభావితం కానున్నాయి. అంటే సగానికి పైగా మానవ వనరులు పనికిరాకుండా పోతాయి. ఈ మానవ వనరులను తుడిచిపెట్టడానికి ప్రపంచ ప్రసిద్ధి చెందిన టెక్ కంపెనీలు ఎంతెంత మొత్తాన్ని పెట్టుబడులుగా తగలేస్తున్నాయో తెలిస్తే మనం విస్తుపోవాల్సిందే. మైక్రోసాఫ్ట్, గూగుల్, మెటా, అమెజాన్ వంటి సంస్థలు కేవలం ఏఐ డేటా సెంటర్లు, చిప్‌ల కోసమే ఏడాదికి వందల బిలియన్ డాలర్లను... అంటే భారతీయ కరెన్సీలో లక్షల కోట్ల రూపాయలను నీళ్లప్రాయంగా ఖర్చు చేస్తున్నాయి. ఒక్క మైక్రోసాఫ్ట్ సంస్థే ఓపెన్ ఏఐ భాగస్వామ్యంతో వంద బిలియన్ డాలర్ల వ్యయంతో 'స్టార్‌గేట్' అనే భారీ ఏఐ సూపర్ కంప్యూటర్ ప్రాజెక్ట్‌కు తెరలేపింది. గూగుల్, మెటా సంస్థలు తమ సంప్రదాయ వ్యాపారాలను పక్కనబెట్టి, కేవలం ఏఐ మౌలిక సదుపాయాల కోసమే తమ వార్షిక మూలధన వ్యయాన్ని 40 బిలియన్ డాలర్లకు పైగా పెంచేసాయి. మానవాళి ఆకలిని తీర్చడానికి, పేదరికాన్ని నిర్మూలించడానికి పైసా విదల్చని ఈ కార్పొరేట్ శక్తులు... మనుషుల ఉద్యోగాలను ఊడబీకడానికి మాత్రం అక్షరాలా లక్షల కోట్లను తగలేస్తున్నాయి. మరి ఒక దేశానికి అత్యంత కీలకమైన మానవ వనరులను ఈ విధంగా విచ్ఛిన్నం చేస్తుంటే, సమాజంలో శాంతిభద్రతల సమస్యలు తలెత్తుతాయి. ఆకలి కేకలు ఎక్కువైతే తిరుగుబాట్లు వస్తాయి. ఇంతటి భయానక దుష్పరిణామాలు పొంచి ఉన్నా, పాలకులు కేవలం టెక్నాలజీ భ్రమల్లో బతుకుతుండటం ఈ శతాబ్దపు అతిపెద్ద విషాదం. ఏఐ పేరుతో, ఆటోమేషన్ పేరుతో కంపెనీలు సింపుల్‌గా ఒక ప్రెస్ నోట్ వదులుతున్నాయి... "మేము ఖర్చులు తగ్గించుకుంటున్నాం... ఉద్యోగులను తొలగిస్తున్నాం" అని. కానీ, ఆ లే ఆఫ్ లేఖ వెనుక ఉన్న ఒక కుటుంబం ఏమైపోవాలి? ఆ ఉద్యోగి నమ్ముకున్న తల్లిదండ్రులు, చదువుకుంటున్న పిల్లలు, కట్టాల్సిన ఇళ్ల లోన్లు, కార్ లోన్లు, రేపటి పూట అహారం... వీటన్నిటికీ సమాధానం ఎవరు చెబుతారు? ఈ నేపథ్యంలోనే వాంచన నగరమైన వాటికన్ నుండి పోప్ లూథర్ ౹×ఎ తన చారిత్రాత్మక పత్రం "మాగ్నిఫికా హ్యూమానిటాస్" ద్వారా ప్రపంచాన్ని తీవ్రంగా హెచ్చరించారు. సాంకేతికత వేగాన్ని, సమర్థతను మాత్రమే కొలమానంగా తీసుకోకూడదని, కార్మికుడి గౌరవాన్ని, సమాజంలో పాల్గొనే హక్కును గౌరవించాలని స్పష్టం చేశారు. డిజిటల్ ఆర్థిక వ్యవస్థ పేరుతో జరుగుతున్న "నూతన బానిసత్వాన్ని" పోప్ తీవ్రంగా ఖండించారు. కేవలం టెక్నాలజీ ప్రవాహం నిరంతరాయంగా సాగడం కోసం దారుణమైన పరిస్థితుల్లో ఖనిజాలను వెలికితీస్తూ, డేటా లేబిలింగ్ చేస్తూ శ్రమిస్తున్న అట్టడుగు వర్గాల శారీరక శ్రమను, వారి గాయాలను ప్రపంచ కార్పొరేట్ శక్తులు విస్మరిస్తున్నాయని నిలదీశారు. ప్రముఖ సామాజిక తత్వవేత్త, రచయిత యువల్ నోవా హరారి తన హెచ్చరికలో ఒక భయంకరమైన పదాన్ని వాడారు. ఏఐ వల్ల భవిష్యత్తులో సమాజంలో "యూస్‌లెస్ క్లాస్" అంటే 'అనవసరమైన శ్రమ జీవుల వర్గం' ఒకటి తయారవుతుందని అన్నారు. అంటే మనుషులకు ఉద్యోగాలే లేకపోవడమే కాదు, అసలు వారు ఆర్థిక వ్యవస్థకు 'అనవసరమైన వారిగా' మారిపోయే ప్రమాదం ఉంది. కానీ ఇవాళ కార్పొరేట్ శక్తులకు సమాజం అంటే మనుషులు కాదు... వారి లాభాల బ్యాలెన్స్ షీట్లు మాత్రమే! సొంత లాభం కోసం పొరుగువాని పొట్ట కొట్టడమే ఏఐ కంపెనీల ఏకైక లక్ష్యంగా మారింది. ఒక్కో ఉద్యోగం పోయినప్పుడు కేవలం ఒక వ్యక్తి మాత్రమే రోడ్డున పడటం లేదు, ఆ వ్యక్తిని నమ్ముకున్న ఒక కుటుంబం నిలువునా కూలిపోతోంది. విద్యావంతులైన యువత, రాత్రి పగలు కష్టపడి చదివి నైపుణ్యాలు సంపాదించుకున్న టెక్ నిపుణులు... ఇవాళ ఏఐ టూల్స్ కారణంగా క్షణాల్లో ఉద్యోగాలు కోల్పోతున్నారు. ఆ కుటుంబాల ఆక్రందనలు, ఆ తల్లిదండ్రుల కన్నీళ్లు పాలకులకు వినిపించడం లేదా? ఏఐ తీసుకొచ్చిన ఈ కృత్రిమ మేధస్సు వల్ల మనుషుల జీవితాల్లో సహజమైన ఆనందం కరువైపోతోంది. నిరాశ, నిస్పృహలతో యువత ప్రాణాలు తీసుకుంటుంటే, ఈ టెక్నాలజీ ప్రగతి సాధించినట్లు ఎలా అనుకుంటాం? ఇప్పుడు ఒక ప్రాథమిక ఆర్థిక శాస్త్ర ప్రశ్నను మనం పాలకుల ముందు, ఏఐ కంపెనీల ముందు ఉంచాలి. మానవ వనరులే సర్వస్వం అనుకుంటే... ఏఐ కారణంగా ఆ మానవ వనరుల ఉపాధి దెబ్బతిని, వారి ఆదాయాలు పడిపోతే, సమాజంలో కొనుగోలు శక్తి ఏమైపోవాలి? ఆర్థిక శాస్త్ర పితామహుడు ఆడమ్ స్మిత్ తన 'వెల్త్ ఆఫ్ నేషన్స్'లో స్పష్టంగా చెప్పారు. "ఏ సమాజంలోనైనా మెజారిటీ ప్రజలు పేదరికంలో, బాధల్లో ఉంటే ఆ సమాజం ఎప్పటికీ వర్ధిల్లదు. వినియోగదారుడి డిమాండ్ మాత్రమే మార్కెట్‌ను నడిపిస్తుంది అని" పెట్టుబడిదారీ విధానంలో ఒక పెద్ద లోపం ఉంది... దాన్ని ఈ ఏఐ కంపెనీలు పూర్తిగా మర్చిపోయాయి. మనుషులకు ఉద్యోగాలు లేకపోతే వారికి జీతాలు రావు. జీతాలు రాకపోతే వారి ఆదాయం సున్నా అవుతుంది. ఆదాయం లేనప్పుడు మనుషులు కేవలం తినడానికి తిండి మాత్రమే కొనుక్కుంటారు తప్ప... కార్లు, బైకులు, బట్టలు, ఫోన్లు, విలాసవంతమైన వస్తువులు ఏవీ కొనలేరు. అంటే అన్ని రంగాలు తిరోగమనంలో పడతాయి. రియల్ ఎస్టేట్ కూలిపోతుంది, ఆటోమొబైల్ రంగం దెబ్బతింటుంది, మాన్యుఫ్యాక్చరింగ్ సెక్టార్ పడిపోతుంది. మరి సమాజంలో వినియోగమే లేనప్పుడు, మార్కెట్ మొత్తం తిరోగమనంలో పడినప్పుడు... ఈ ఏఐ కంపెనీలకి ఆదాయం ఎక్కడి నుంచి వస్తుంది? వందల బిలియన్ డాలర్లు తగలేసి వారు తయారు చేసిన సాఫ్ట్‌వేర్లను, టూల్స్‌ను కొనే నాథుడు ఎవరు ఉంటారు? మనుషుల పొట్ట కొట్టి, వారి ఆదాయాన్ని లాగేసుకుని... కార్పొరేట్ సంస్థలు ఎవరికి తమ ఉత్పత్తులను అమ్ముకుంటాయి? రోబోలు రోబోలకి అమ్ముకుంటాయా? సాఫ్ట్‌వేర్లు సాఫ్ట్‌వేర్లతో వ్యాపారం చేస్తాయా? ఎంతటి మూర్ఖత్వం! మానవ వనరుల వినాశనం అంటే అది చివరకు ఏఐ కంపెనీల వినాశనానికే దారితీస్తుందనే కనీస లాజిక్‌ను ఇటు కంపెనీలు, అటు పాలకులు ఎలా మర్చిపోయారు? సరే... అంతా ఏఐ అనుకుందాం. పొద్దున లేచింది మొదలు రాత్రి పడుకునే వరకు ప్రతి పనికీ ఏఐ టూల్స్ వాడదాం. కానీ ఉచితంగా ఏదీ రాదు కదా! ప్రతి ఏఐ సాఫ్ట్‌వేర్‌కు, ప్రతి యాప్‌కు సబ్‌స్క్రిప్షన్ ఫీజు కట్టాలి, డబ్బు చెల్లించాలి. మరి సాధారణ ప్రజల దగ్గర వ్యాపారాలు లేనప్పుడు, ఉద్యోగాలు లేనప్పుడు... వినియోగదారులు ఆ ఏఐ కంపెనీలకి డబ్బు ఎలా చెల్లిస్తారు? ప్రముఖ ఆర్థికవేత్త జాన్ మేనార్డ్ కీన్స్ ఆర్థిక మాంద్యం సమయంలో ఒక అద్భుతమైన సూత్రాన్ని ప్రతిపాదించారు. ప్రభుత్వాలు ప్రజల చేతుల్లో డబ్బు పెట్టాలి, అప్పుడే మార్కెట్లో డిమాండ్ పెరుగుతుంది, ఆర్థిక వ్యవస్థ బతుకుతుంది. కానీ ఇవాళ ఏఐ చేస్తున్నది దీనికి రివర్స్. ప్రజల చేతుల్లో ఉన్న డబ్బును లాగేసుకుంటోంది. చిన్న చిన్న వ్యాపారాలు, స్వయం ఉపాధి రంగాలు ఏఐ చేతుల్లోకి వెళ్ళిపోతున్నాయి. ఒక చిన్న డిజైనర్, ఒక చిన్న అకౌంటెంట్, ఒక చిన్న లీగల్ అడ్వైజర్... వీరంతా ఇవాళ ఉపాధి కోల్పోతున్నారు. మరి సమాజంలో చలామణీ అయ్యే డబ్బు మొత్తం నలుగురైదుగురు టెక్ బిలియనీర్ల అకౌంట్లలోకి వెళ్ళిపోతే... మార్కెట్లో లిక్విడిటీ ఏమైపోవాలి? వ్యాపారాలు లేని సమాజంలో వినియోగదారుడు ఏఐ సేవలను వాడుకోవడానికి డబ్బులు ఎక్కడి నుంచి తెస్తాడు? ఇది కేవలం ఆర్థిక సంక్షోభం కాదు... సమాజాన్ని ఆత్మహత్యల వైపు నడిపించే ఒక దుర్మార్గపు వ్యూహం. ఇప్పటికే ఏఐ పేరుతో ప్రపంచవ్యాప్తంగా వేలాది మందిని, భారతదేశంలో కూడా లక్షలాది మంది టెక్ నిపుణులను కంపెనీలు లే ఆఫ్స్ పేరుతో నికృష్టంగా రోడ్డున పడేశారు. ఏ తప్పు చేయని టెక్ నిపుణులు ఇవాళ నిరాశలో మునిగిపోయారు. మరి ఈ విద్యావంతులు, బుద్ధిజీవులు, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న యువత... ఉద్యోగాలు లేక, వేరే వ్యాపకాలకు దిగితే సమాజానికి ఎంత పెద్ద నష్టం జరుగుతుందో పాలకులు ఎందుకు గ్రహించడం లేదు? మహాత్మా గాంధీ ఒక అద్భుతమైన మాట చెప్పారు. "పని లేని మేధస్సు... సాతాను కర్మాగారం. నైతికత లేని విజ్ఞానం సమాజానికి తీవ్రమైన హాని చేస్తుందని" ఒక మేధావికి, ఒక సాంకేతిక నిపుణుడికి సరైన పని కల్పించకపోతే... ఆ మేధస్సు వినాశనానికి దారితీసే అవకాశం ఉంది. సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, సమాజంలో అశాంతి పెరగడానికి ఈ నిరుద్యోగమే కారణం కాదా? చదువుకున్న యువత సమాజంపై కక్ష పెంచుకునేలా పాలకులు ఎందుకు ప్రవర్తిస్తున్నారు? వారు వేరే అసాంఘిక వ్యాపకాలకు దిగితే, సమాజంలో శాంతిభద్రతలు క్షీణిస్తే... ఆ నష్టాన్ని ప్రభుత్వాలు భరించగలవా? లే ఆఫ్స్ అనేవి కేవలం కంపెనీల అంతర్గత విషయం కాదు... అవి సమాజ పునాదులను కదిలించే సామాజిక విపత్తులు. దీనిని పాలకులు గుర్తించకపోవడం వారి మేధో దివాలాకోరుతనానికి నిదర్శనం. ఇక అన్నిటికంటే భయంకరమైన అంశం... భవిష్యత్తు తరాల పరిస్థితి ఏంటి? ప్రతి చిన్న విషయానికి, హోంవర్క్ దగ్గర నుంచి రీసెర్చ్ వరకు అన్నిటికీ ఏఐ టూల్స్ వాడేస్తుంటే... భవిష్యత్తు తరాలు పూర్తిగా తమ సొంత ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను కోల్పోయి, టెక్నాలజీకి బానిసలయ్యే ప్రమాదం ఉంది కదా! ఆ విషయం ఈ పాలకులకు ఎందుకు పట్టడం లేదు? సిలికాన్ వ్యాలీ సృష్టించిన ఈ సాంకేతిక ఏకరూపత వెనుక బైబిల్ లోని "టవర్ ఆఫ్ బాబెల్" నాటి అహంకారం దాగి ఉందని పోప్ లూథర్ హెచ్చరించారు. మానవాళి ఒకే సాంకేతిక భాషతో దైవత్వాన్ని సవాలు చేయాలని చూస్తే అది తీవ్రమైన విచ్ఛిన్నానికే దారితీస్తుంది. పైగా, బాల్య దశలో సాంకేతిక పరిజ్ఞానానికి మితిమీరి గురికావడం వల్ల నిద్రలేమి, ఏకాగ్రత లోపించడం, మానసిక బంధాలు తెగిపోవడం వంటి భయంకరమైన మానసిక రుగ్మతలు ఉత్పన్నమవుతున్నాయని వైద్య పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒకచోట హెచ్చరించారు. సాంకేతికత మన మానవ సంబంధాలను, మానవ మేధస్సును దాటి వెళ్ళిపోయిన రోజు... ప్రపంచం కేవలం మూర్ఖుల తరంతో నిండిపోతుందని. ఇవాళ ఐన్‌స్టీన్ అన్న ఆ మూర్ఖుల తరం కళ్లముందే తయారవుతోంది. మనుషులు ఆలోచించడం మానేస్తున్నారు. మెదడుకు పని పెట్టడం లేదు. కంపెనీలు కేవలం ప్రస్తుత లాభాలను చూసుకుని మురిసిపోతున్నాయి... కానీ రేపు పొద్దున, భవిష్యత్ తరాల నుంచి సరికొత్త మానవ మేధస్సు, సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలు రాకపోతే... టెక్నాలజీ అక్కడితో ఆగిపోదా? ఏఐ అనేది మనిషి సృష్టించిన డేటా ఆధారంగానే పనిచేస్తుంది. మరి మనుషులే కొత్తగా ఆలోచించడం మానేస్తే... ఏఐకి కొత్త డేటా ఎక్కడి నుంచి వస్తుంది? టెక్నాలజీ అక్కడితో స్తంభించిపోదా? మానవ మేధస్సు లేని రోజున ఏ సాంకేతికత అయినా ఒక జడపదార్థం మాత్రమే అవుతుంది. అసలు సమాజ శ్రేయస్సును కాంక్షించని ఈ ఏఐ కార్పొరేట్ కంపెనీల కూటమికి ప్రభుత్వాలు ఎందుకు అంతగా ప్రాధాన్యత ఇస్తున్నాయి? దేశంలో పేదరికం ఉంది, తాగునీటి కొరత ఉంది, వైద్య సదుపాయాలు లేవు... వీటన్నిటినీ వదిలేసి, ఏఐ రీసెర్చ్ సెంటర్ల కోసం, గ్లోబల్ టెక్ సదస్సుల కోసం వందల కోట్ల ప్రజా ధనాన్ని ప్రభుత్వాలు ఎందుకు తగలేస్తున్నాయి? ప్రముఖ ఆర్థికవేత్త నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ ఒక అద్భుతమైన సందేశాన్ని ఇచ్చారు. "అభివృద్ధి అంటే కేవలం సాంకేతికత లేదా మార్కెట్ విస్తరణ కాదు... మానవ సామర్థ్యాలను, వారి జీవన ప్రమాణాలను పెంపొందించడమే అసలైన అభివృద్ధి అని" కానీ ఇవాళ ప్రభుత్వాలు అమర్త్యసేన్ మాటలను తుంగలో తొక్కాయి. సామాన్య ప్రజల శ్రేయస్సును కాదని, కేవలం కొద్దిమంది టెక్ దిగ్గజాల ప్రయోజనాల కోసమే పాలసీలు మారుస్తున్నాయి. నైపుణ్యం ఉన్న టెక్ నిపుణుల అభిప్రాయాలను, వారి ఆందోళనలను కనీసం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వాల ఈ కార్పొరేట్ అనుకూల విధానాలు మారకపోతే... చరిత్ర పాలకులను క్షమించదు. టెక్నాలజీ అనేది మనిషి జీవితాన్ని సుఖమయం చేయడానికి రావాలి కానీ... మనిషి జీవితాన్నే శూన్యం చేయడానికి కాదు. పోప్ లూథర్ తన సందేశం ముగింపులో అన్నట్లు, మనుషులు ఎంత బలహీనులైనా, పరిమితులు ఉన్నవారైనా... మనిషి స్థానాన్ని, వారి సామర్థ్యాన్ని, ముఖ్యంగా ప్రేమానురాగాలను ఏ యంత్రమూ భర్తీ చేయలేదు, భర్తీ చేయకూడదు. నైపుణ్యం ఉన్న మానవ వనరులే ఏ దేశానికైనా అసలైన బలం. ఆ బలాన్ని బలహీనతగా మార్చే ఏ సాంకేతికత అయినా సమాజానికి ప్రమాదకరమే. ఇప్పటికైనా ప్రపంచ పాలకులు, మన దేశ పాలకులు కళ్ళు తెరవాలి. ఏఐ పేరుతో జరుగుతున్న ఈ మానవ వనరుల వినాశనాన్ని, కార్పొరేట్ అత్యాశను అడ్డుకోవడానికి కఠినమైన నియంత్రణ చట్టాలు తీసుకురావాలి. లేకపోతే... రేపు పొద్దున రోబోలు రాజ్యమేలుతుంటాయి, మనుషులు ఆకలితో అలమటిస్తుంటారు. ఆ రోజున పాలకులారా... చరిత్ర మిమ్మల్ని క్షమించదు!

ఇప్పటికే ఏఐ పేరుతో ప్రపంచవ్యాప్తంగా వేలాది మందిని, భారతదేశంలో కూడా లక్షలాది మంది టెక్ నిపుణులను కంపెనీలు లే ఆఫ్స్ పేరుతో నికృష్టంగా రోడ్డున పడేశారు. ఏ తప్పు చేయని టెక్ నిపుణులు ఇవాళ నిరాశలో మునిగిపోయారు. మరి ఈ విద్యావంతులు, బుద్ధిజీవులు, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న యువత... ఉద్యోగాలు లేక, వేరే వ్యాపకాలకు దిగితే సమాజానికి ఎంత పెద్ద నష్టం జరుగుతుందో పాలకులు ఎందుకు గ్రహించడం లేదు? మహాత్మా గాంధీ ఒక అద్భుతమైన మాట చెప్పారు. "పని లేని మేధస్సు... సాతాను కర్మాగారం. నైతికత లేని విజ్ఞానం సమాజానికి తీవ్రమైన హాని చేస్తుందని" ఒక మేధావికి, ఒక సాంకేతిక నిపుణుడికి సరైన పని కల్పించకపోతే... ఆ మేధస్సు వినాశనానికి దారితీసే అవకాశం ఉంది. సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, సమాజంలో అశాంతి పెరగడానికి ఈ నిరుద్యోగమే కారణం కాదా? చదువుకున్న యువత సమాజంపై కక్ష పెంచుకునేలా పాలకులు ఎందుకు ప్రవర్తిస్తున్నారు? వారు వేరే అసాంఘిక వ్యాపకాలకు దిగితే, సమాజంలో శాంతిభద్రతలు క్షీణిస్తే... ఆ నష్టాన్ని ప్రభుత్వాలు భరించగలవా? లే ఆఫ్స్ అనేవి కేవలం కంపెనీల అంతర్గత విషయం కాదు... అవి సమాజ పునాదులను కదిలించే సామాజిక విపత్తులు. దీనిని పాలకులు గుర్తించకపోవడం వారి మేధో దివాలాకోరుతనానికి నిదర్శనం. ఇక అన్నిటికంటే భయంకరమైన అంశం... భవిష్యత్తు తరాల పరిస్థితి ఏంటి? ప్రతి చిన్న విషయానికి, హోంవర్క్ దగ్గర నుంచి రీసెర్చ్ వరకు అన్నిటికీ ఏఐ టూల్స్ వాడేస్తుంటే... భవిష్యత్తు తరాలు పూర్తిగా తమ సొంత ఆలోచనా శక్తిని, సృజనాత్మకతను కోల్పోయి, టెక్నాలజీకి బానిసలయ్యే ప్రమాదం ఉంది కదా! ఆ విషయం ఈ పాలకులకు ఎందుకు పట్టడం లేదు? సిలికాన్ వ్యాలీ సృష్టించిన ఈ సాంకేతిక ఏకరూపత వెనుక బైబిల్ లోని "టవర్ ఆఫ్ బాబెల్" నాటి అహంకారం దాగి ఉందని పోప్ లూథర్ హెచ్చరించారు. మానవాళి ఒకే సాంకేతిక భాషతో దైవత్వాన్ని సవాలు చేయాలని చూస్తే అది తీవ్రమైన విచ్ఛిన్నానికే దారితీస్తుంది. పైగా, బాల్య దశలో సాంకేతిక పరిజ్ఞానానికి మితిమీరి గురికావడం వల్ల నిద్రలేమి, ఏకాగ్రత లోపించడం, మానసిక బంధాలు తెగిపోవడం వంటి భయంకరమైన మానసిక రుగ్మతలు ఉత్పన్నమవుతున్నాయని వైద్య పరిశోధనలు స్పష్టం చేస్తున్నాయి. ప్రఖ్యాత శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ఒకచోట హెచ్చరించారు. సాంకేతికత మన మానవ సంబంధాలను, మానవ మేధస్సును దాటి వెళ్ళిపోయిన రోజు... ప్రపంచం కేవలం మూర్ఖుల తరంతో నిండిపోతుందని. ఇవాళ ఐన్‌స్టీన్ అన్న ఆ మూర్ఖుల తరం కళ్లముందే తయారవుతోంది. మనుషులు ఆలోచించడం మానేస్తున్నారు. మెదడుకు పని పెట్టడం లేదు. కంపెనీలు కేవలం ప్రస్తుత లాభాలను చూసుకుని మురిసిపోతున్నాయి. కానీ రేపు పొద్దున, భవిష్యత్ తరాల నుంచి సరికొత్త మానవ మేధస్సు, సరికొత్త సాంకేతిక ఆవిష్కరణలు రాకపోతే... టెక్నాలజీ అక్కడితో ఆగిపోదా? ఏఐ అనేది మనిషి సృష్టించిన డేటా ఆధారంగానే పనిచేస్తుంది. మరి మనుషులే కొత్తగా ఆలోచించడం మానేస్తే... ఏఐకి కొత్త డేటా ఎక్కడి నుంచి వస్తుంది? టెక్నాలజీ అక్కడితో స్తంభించిపోదా? మానవ మేధస్సు లేని రోజున ఏ సాంకేతికత అయినా ఒక జడపదార్థం మాత్రమే అవుతుంది. అసలు సమాజ శ్రేయస్సును కాంక్షించని ఈ ఏఐ కార్పొరేట్ కంపెనీల కూటమికి ప్రభుత్వాలు ఎందుకు అంతగా ప్రాధాన్యత ఇస్తున్నాయి? దేశంలో పేదరికం ఉంది, తాగునీటి కొరత ఉంది, వైద్య సదుపాయాలు లేవు... వీటన్నిటినీ వదిలేసి, ఏఐ రీసెర్చ్ సెంటర్ల కోసం, గ్లోబల్ టెక్ సదస్సుల కోసం వందల కోట్ల ప్రజా ధనాన్ని ప్రభుత్వాలు ఎందుకు తగలేస్తున్నాయి? ప్రముఖ ఆర్థికవేత్త నోబెల్ బహుమతి గ్రహీత అమర్త్యసేన్ ఒక అద్భుతమైన సందేశాన్ని ఇచ్చారు. "అభివృద్ధి అంటే కేవలం సాంకేతికత లేదా మార్కెట్ విస్తరణ కాదు... మానవ సామర్థ్యాలను, వారి జీవన ప్రమాణాలను పెంపొందించడమే అసలైన అభివృద్ధి అని" కానీ ఇవాళ ప్రభుత్వాలు అమర్త్యసేన్ మాటలను తుంగలో తొక్కాయి. సామాన్య ప్రజల శ్రేయస్సును కాదని, కేవలం కొద్దిమంది టెక్ దిగ్గజాల ప్రయోజనాల కోసమే పాలసీలు మారుస్తున్నాయి. నైపుణ్యం ఉన్న టెక్ నిపుణుల అభిప్రాయాలను, వారి ఆందోళనలను కనీసం పట్టించుకోవడం లేదు. ప్రభుత్వాల ఈ కార్పొరేట్ అనుకూల విధానాలు మారకపోతే... చరిత్ర పాలకులను క్షమించదు.

# సెమీకండక్టర్ దిగ్గజంగా భారత్!

- పదేళ్లలోరూ. 14.25 లక్షల కోట్ల విలువే లక్ష్యం
- రూ. 17.5 లక్షల కోట్ల పెట్టుబడులు కావాలి
- మూడో వంతు ప్రభుత్వమే సమకూర్చాలి
- నీతి ఆయోగ్ నివేదిక సూచన



న్యూఢిల్లీ: సెమీకండక్టర్ రంగంలో భారత్ కేవలం భాగస్వామ్యానికే పరిమితం కాకుండా దిగ్గజంగా ఎదగాలని, 2035 నాటికి 120--150 బిలియన్ డాలర్ల (రూ. 14.25 లక్షల కోట్లు సుమారు) విలువైన సెమీకండక్టర్ వ్యాల్యూచైన్ నిర్మించుకోవడాన్ని లక్ష్యంగా పెట్టుకోవాలని నీతి ఆయోగ్ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి సూచించింది. ఇందుకు అవసరమైన పెట్టుబడుల్లో మూడింట ఒక వంతును ప్రభుత్వమే సమకూర్చడం ద్వారా యాంకర్ పాత్రను పోషించాలంటూ, తద్వారా ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని కల్పించొచ్చని పేర్కొంది. 'భారత్ దేశ సెమీకండక్టర్ పరిశ్రమ భవిష్యత్' పేరుతో ఒక నివేదికను నీతి ఆయోగ్ రూపొందించింది. అంతర్జాతీయంగా పోటీనివ్వగలిగిన సెమీకండక్టర్ వ్యవస్థను దేశీయంగా నిర్మించుకునేందుకు 135--180 బిలియన్ డాలర్ల (రూ. 17.10 లక్షల కోట్లు) పెట్టుబడులు వచ్చే దశాబ్ద కాలంలో అవసరమవుతాయని తెలిపింది. ముఖ్యంగా డిజైన్, ఫ్యాబ్రికేషన్, అత్యాధునిక ప్యాకేజింగ్, మెటీరియల్స్, అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఈ మేరకు పెట్టుబడులు కావాల్సి ఉంటుందని పేర్కొంది.


### దిగుమతులను తగ్గించుకోవాలి..

ప్రస్తుతం భారత్‌లో సెమీకండక్టర్ల డిమాండ్ వేగంగా పెరుగుతుండగా, ఇందులో 90 నుంచి 95 శాతం వరకు దిగుమతుల ద్వారానే తీర్చుకుంటున్నట్టు నీతి ఆయోగ్ నివేదిక తెలిపింది. దీనివల్ల భారీగా విదేశీ మారకద్రవ్యం తరలిపోవడమే కాకుండా, అంతర్జాతీయ సరఫరా వ్యవస్థలో అడ్డంకులు ఏర్పడినప్పుడు దేశ రక్షణ, డిజిటల్ రంగాలు ప్రమాదంలో పడే అవకాశం ఉంటుందని హెచ్చరించింది. 2035 నాటికి దేశీయ సెమీకండక్టర్ మార్కెట్ 200 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్న అంచనా వ్యక్తం చేస్తూ.. ఈ డిమాండ్‌ను దేశీయంగానే తీర్చుకునే విధంగా పరిశ్రమను నిర్మించుకోవాల్సిన అవసరాన్ని ప్రస్తావించింది. దేశీయంగా డిమాండ్ స్థాయిలో ఉత్పాదకత లేకపోవడాన్ని గొప్ప అవకాశంగా మలుచుకోవాలని సూచించింది.

### టెక్నాలజీలో స్వావలంబనతోనే వికసిత్ భారత్

బ్లాక్‌బాక్స్ సాంకేతికతల దిగుమతులపై ఆధారపడడం వికసిత్ భారత్ లక్ష్య సాధనకు పెద్ద అవరోధమని నీతి ఆయోగ్ వైస్‌చ ఐర్మన్ అశోక లాహిరి పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరించేందుకు సాంకేతిక సౌర్వభౌమత్వం పునాది కావాలన్నారు. అది మౌలిక వసతుల నుంచే ఆరంభం కావాలన్నారు. సరికొత్త పరిశోధనలు, సొంత డిజైన్ల సృష్టి, దీర్ఘకాలిక పెట్టుబడులను ఆకర్షించే స్థిరమైన విధానాలు, అధునాతన ప్యాకేజింగ్ మరియు కాంపౌండ్ సెమీకండక్టర్ల ఉత్పత్తి, నైపుణ్యం కలిగిన మానవ వనరుల అభివృద్ధి అవసరమని ఈ నివేదిక సూచించింది. భారతదేశం కేవలం చిప్స్ వినియోగించే దేశంగా కాకుండా, ప్రపంచ సెమీకండక్టర్ సరఫరా వ్యవస్థలో ఒక తప్పనిసరి భాగస్వామిగా మారాలనే తమ సంకల్పాన్ని ఈ నివేదిక చాటిచెబుతున్నట్టు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నివేదిక విడుదల సందర్భంగా పేర్కొన్నారు. సెమీ కండక్టర్లకు సంబంధించి పూర్తి స్థాయి ఎకోసిస్టమ్‌ను (డిజైన్, నైపుణ్య వనరులు, మెటీరియల్స్, ఎక్విప్‌మెంట్, ఫ్యాబ్, ప్యాకేజింగ్) నిర్మించడంపై తాము దృష్టి పెట్టినట్టు కేంద్ర ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు.

# స్మార్ట్ గార్డెన్.. మట్టిలేకుండానే మినీ తోట!








మొక్కలకు నీళ్లు పోయడం నుంచి, పక్షులకు ఆహారం పెట్టడం వరకు... ఇప్పుడు ప్రకృతి పరిరక్షణ కూడా హైటెక్ అయిపోయింది! ఇంట్లోనే ఉంటూ తక్కువ కష్టంతో ఎక్కువ గ్రీనరీని ఎంజాయ్ చేయాలనుకునేవారి కోసం వచ్చేసిన సూపర్ నేచర్ గ్యాడ్జెట్స్ ఇవీ! రోబోటిక్ తోటమాలిఈ వేసవి ఎండల్లో మీరు మాత్రం హాయిగా రూమ్‌లోనో కూర్చుంటే, ఎవరైనా పైపు పట్టుకుని తోటలో నిలబడితే బాగుండు! అని అనుకుంటున్నారా! అందుకే మీ మొక్కలకు నీళ్లు పోసే బాధ్యతను మోయడానికి వచ్చేసింది ఈ సోలార్ స్మార్ట్ వైఫై స్ప్రింక్లర్ టైమర్! ఇది మీ గార్డెన్‌కు ఒక చిన్న డిజిటల్ తోటమాలి లాంటిది. దీనికి జీతం అక్కర్లేదు, కరెంట్ బిల్లుల తలనొప్పి లేదు, ఇందులోని సోలార్ ప్యానెల్‌తో ఎండలోనే ఆటోమేటిక్‌గా రీచార్జ్ అవుతుంది. పైగా మొబైల్ యాప్‌తో కనెక్ట్ చేసి ఎక్కడి నుంచైనా నీళ్లు ఎప్పుడు పట్టాలో కంట్రోల్ చేయొచ్చు. లేదంటే వాయిస్ కంట్రోల్‌తో సోఫాలో కూర్చునే 'అలెక్సా.. మొక్కలకు నీళ్లు పోయ్!' అని చెప్పేస్తే సరిపోతుంది. 'రెయిన్ డిలే' ఫీచర్‌తో 'వర్షం పడుతోంది కదా.. ఎందుకు మళ్లీ నీళ్లు!' అన్నట్టుగా ఆగిపోతుంది. ఐపీ65 వాటర్‌ప్రూఫ్ బాడీ, బలమైన బ్రాస్ ఇన్లెట్‌తో ఎండా వానలకు తట్టుకునే ఈ రోబోటిక్ తోటమాలి ధర రూ. 10,180 మాత్రమే!

### పక్షుల కోసం స్మార్ట్ హోటల్!

ఉదయం కిటికీ దగ్గరకు వచ్చే పిచ్చుకలు, చిన్న చిన్న పక్షులను దగ్గరగా చూడాలని అనిపిస్తుందా? అయితే మీ ఇంటికే చిన్న బర్డ్ థియేటర్‌లా మారిపోయే ఈ సోలార్ ఏఐ బర్డ్ ఫీడర్ మీ కోసం! ఇది కేవలం గింజలు పెట్టే పాత్ర మాత్రమే కాదు, పక్షుల ప్రపంచాన్ని మీ కళ్ల ముందుకు తీసుకొచ్చే స్మార్ట్ గాడ్జెట్. దీనిలో ఉన్న కెమెరా పక్షులు వచ్చి గింజలు తింటున్న ప్రతి క్యూట్ మూమెంట్‌ను క్యాప్చర్ చేస్తుంది. పైగా ఇందులో ఉన్న ఏఐ టెక్నాలజీ ఏ పక్షి వచ్చిందో కూడా గుర్తించగలదు. సోలార్ పవర్‌తో పనిచేయడం వల్ల బ్యాటరీల తలనొప్పి ఉండదు. వర్షం, ఎండలకు తట్టుకునే వెదర్‌ప్రూఫ్ మెటల్ బాడీతో తయారైన ఈ స్మార్ట్ ఫీడర్ ధర రూ. 7,000 మాత్రమే!

### మట్టిలేకుండానే మినీ తోట!

ఇంట్లోనే తాజా పుదీనా, తులసి లేదా చిన్న చిన్న కూరగాయలు పెంచుకోవాలని ఉందా? కానీ మట్టి, కుండీలు, రోజూ నీళ్లు పోసే టెన్షన్ వద్దనుకుంటున్నారా? అయితే ఈ హైడ్రోపోనిక్ గ్రోయింగ్ సిస్టమ్ మీ కోసం! ఇది మీ ఇంట్లోనే ఒక చిన్న స్మార్ట్ ఫార్మ్‌లా పనిచేస్తుంది. ఇందులో మొత్తం 12 ప్లాంటింగ్ స్టేషన్స్ ఉంటాయి. మట్టికి బదులుగా నీరు, పోషకాలు, ఎల్ఈడీ కాంతితో మొక్కలు వేగంగా పెరిగేలా చేస్తుంది. ఇందులో ఉన్న స్మార్ట్ ఎల్ఈడీ లైట్లు సూర్యరశ్మిలా పనిచేసి మొక్కలకు అవసరమైన కాంతిని ఇస్తాయి. 4.2 లీటర్ల పెద్ద వాటర్ ట్యాంక్, ఆటోమేటిక్ వాటర్ సర్క్యులేషన్ సిస్టమ్‌తో మొక్కలకు కావాల్సిన నీరు, ఆక్సిజన్ నిరంతరం అందుతాయి. లైట్ స్టాండ్ ఎత్తును కూడా మొక్కల పెరుగుదలకు తగ్గట్టు మార్చుకోవచ్చు. ధర రూ. 14,000 మాత్రమే!

# యూపీలో జడ్జి సంచలనం.. 4 నెలల్లో 22 మందికి మరణశిక్ష!

యూపీలో ఓ జడ్జి నాలుగు నెలల్లో 22 మందికి ఉరిశిక్ష విధించిన జడ్జి

ముజఫర్‌నగర్ అదనపు సెషన్స్ జడ్జి రవికుమార్ దివాకర్ తీర్పులు

న్యాయవాది హత్య, దోపిడీ వంటి 10 తీవ్రమైన కేసుల్లో ఈ శిక్షలు ఖరారు



ఢిల్లీ: ఉత్తరప్రదేశ్‌లోని ముజఫర్‌నగర్‌కు చెందిన అదనపు జిల్లా, సెషన్స్ జడ్జి కేవలం నాలుగు నెలల కాలంలోనే 10 వేర్వేరు కేసుల్లో 22 మందికి మరణశిక్ష విధించి దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించారు. ఈ వరుస తీర్పుల నేపథ్యంలో దేశంలో మరణశిక్షల అమలుపై మరోసారి విస్తృత చర్చ ప్రారంభమైంది. ప్రభుత్వ న్యాయవాది వెల్లడించిన వివరాల ప్రకారం, జడ్జి రవికుమార్ దివాకర్ ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు మధ్య కాలంలో ఈ కీలక తీర్పులను వెలువరించారు. న్యాయవాది సమీర్ సఫీ హత్య కేసు, హోంగార్డు హత్య, హైవే దోపిడీ, ఆర్థిక లాభం కోసం కిడ్నాప్ చేసి హత్య చేయడం వంటి అత్యంత క్రూరమైన నేరాల్లో నిందితులకు ఈ కఠిన శిక్షలు ఖరారు చేశారు. ఇందులో భాగంగా ఏప్రిల్‌లో ఏడుగురికి, మే నెలలో ఒకరికి, జూన్‌లో ఇద్దరికి, జూలైలో ఏడుగురికి, ఆగస్టు 13 నాటికి మరో ఐదుగురికి మరణశిక్ష విధించారు. ఇటీవల ఆగస్టు 12న, 1999 నాటి కిడ్నాప్, హత్య కేసులో షానవాజ్‌కు, ఆగస్టు 13న షామ్లీ జిల్లాలో జరిగిన పవన్ కుమార్ హత్య కేసులో నలుగురికి ఉరిశిక్ష విధిస్తూ ఆయన తీర్పునిచ్చారు. జడ్జి దివాకర్ గతంలో బరేలీలో పనిచేస్తున్న సమయంలోనూ 13 మందికి మరణశిక్ష విధించిన చరిత్ర ఉంది. దీంతో ఆయన ఇప్పటివరకు తన పదవీ కాలంలో మొత్తం 35 మందికి మరణశిక్ష విధించినట్లయింది. 2022లో వారణాసిలోని జ్ఞానవాపి మసీదులో వీడియోగ్రాఫిక్ సర్వేకు ఆదేశాలు జారీ చేసి జడ్జి రవికుమార్ దివాకర్ దేశవ్యాప్త గుర్తింపు పొందారు. అయితే, సెషన్స్ కోర్టు విధించిన మరణశిక్షలు అమలు కావాలంటే నిబంధనల ప్రకారం హైకోర్టు వాటిని ధ్రువీకరించాల్సి ఉంటుంది. అలాగే, ఈ తీర్పులను సవాలు చేస్తూ నిందితులకు సుప్రీంకోర్టులో అప్పీల్ చేసుకునే చట్టపరమైన అవకాశం కూడా ఉంటుంది.

# ఇల్లు, పిల్లల చదువుకే రూ.7 లక్షలు.. చైనాలో భారతీయ కుటుంబం ఖర్చు వైరల్!

షాంఘైలో నెలకు రూ.9.81 లక్షల ఖర్చు

ఇంటి అద్దెకే నెలకు రూ.3.5 లక్షలు

పిల్లల స్కూల్ ఫీజు రూ.3.5 లక్షలు

కిరాణాకు నెలకు రూ.70,750 ఖర్చు

ఇంటి పనివాళ్లకు రూ.లక్షకుపైగా చెల్లిస్తున్న వైనం



చైనాలో జీవితం అంటే తక్కువ ఖర్చుతోనే సాగిపోతుందని చాలామంది అనుకుంటారు. కానీ షాంఘైలో ఉంటున్న ఓ భారతీయ కుటుంబం నెలవారీ ఖర్చులు మాత్రం అందుకు భిన్నమైన చిత్రాన్ని చూపిస్తున్నాయి. నలుగురు సభ్యులున్న ఆ కుటుంబం నెలకు దాదాపు రూ.9.81 లక్షలు ఖర్చు చేస్తోంది. అద్దె, పిల్లల చదువు, కిరాణా, ఇంటి పనివాళ్లు, వినోదం ఇలా పలు ఖర్చులను ఆ కుటుంబానికి చెందిన అదితి శర్మ సోషల్ మీడియాలో వివరించారు. అదితి శర్మ కుటుంబం షాంఘైలోని ఇంటి అద్దెకు నెలకు 25,000 యువాన్లు చెల్లిస్తోంది. మన కరెన్సీలో ఇది దాదాపు రూ.3.5 లక్షలు. పిల్లలు అంతర్జాతీయ పాఠశాలలో చదువుతున్నారు. వారి చదువుకు కూడా నెలకు మరో 25,000 యువాన్లు, అంటే సుమారు రూ.3.5 లక్షలు ఖర్చవుతున్నాయి. కుటుంబం నెలవారీ బడ్జెట్‌లో ఎక్కువ భాగం ఈ రెండు ఖర్చులకే వెళ్తోంది. కిరాణా సరుకులకు నెలకు దాదాపు 5,000 యువాన్లు ఖర్చవుతున్నాయి. అంటే సుమారు రూ.70,750. ఇంటి పనుల కోసం పెట్టుకున్న సిబ్బందికి నెలకు రూ.లక్షకుపైగా చెల్లిస్తున్నారు. విద్యుత్, నీరు, ఇతర యుటిలిటీ ఖర్చులకు సుమారు రూ.21,230 వెచ్చిస్తున్నారు. ప్రజా రవాణాకు మరో రూ.10 వేల వరకు ఖర్చవుతోంది. పిల్లల వినోదం, అదనపు కార్యక్రమాల కోసం నెలకు మరో 1,500 యువాన్లు ఖర్చు చేస్తున్నారు. బయట తినడం, షాపింగ్‌కు సుమారు 4,000 యువాన్లు, అంటే రూ.56,650 వరకు వెచ్చిస్తున్నారు. ఇలా అన్ని ఖర్చులు కలిపితే నెలకు దాదాపు రూ.9,81,860 అవుతున్నాయని అదితి తెలిపారు. అయితే ఈ మొత్తాన్ని షాంఘైలో ప్రతి కుటుంబానికి వర్తించే ఖర్చుగా చూడొద్దని ఆమె స్పష్టం చేశారు. తమ జీవనశైలి, పిల్లలు చదివే స్కూల్, ఉండే ప్రాంతం, ఇంటి అద్దె ఆధారంగా ఖర్చులు మారుతాయని చెప్పారు. తమకు ఎలాంటి ప్రవాస భత్యం రావడం లేదని, వైద్య బీమా మాత్రం 100 శాతం వైద్య ఖర్చులను కవర్ చేస్తుందని తెలిపారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పలువురు స్పందించారు. షాంఘై, బీజింగ్ వంటి పెద్ద నగరాల్లో అద్దెలు, అంతర్జాతీయ పాఠశాలల ఫీజులు భారీగా ఉంటాయని కొందరు పేర్కొన్నారు. చైనాలోని చిన్న నగరాలతో పోలిస్తే ఈ నగరాల్లో జీవన వ్యయం చాలా ఎక్కువగా ఉంటుందని మరికొందరు తెలిపారు.

# 72 ఏళ్ల వయసులో సాహసం.. యూరప్‌లో ఎత్తైన మంచు శిఖరాన్ని అధిరోహించిన విజయవాడ తాత!

విజయవాడకు చెందిన 72 ఏళ్ల రవీంద్రరావు సాహస యాత్ర

యూరప్‌లో ఎత్తైన ఎల్‌బ్రస్ శిఖరాన్ని అధిరోహించిన వైనం

17 ఏళ్ల మనవడు అనురాగ్‌తో కలిసి ఈ ఘనత సాధించిన తాత

వయసు కేవలం అంకె మాత్రమేనని నిరూపించిన వృద్ధుడు



వయసు కేవలం ఒక అంకె మాత్రమేనని నిరూపిస్తూ, విజయవాడకు చెందిన 72 ఏళ్ల వృద్ధుడు అరుదైన ఘనత సాధించారు. తన 17 ఏళ్ల మనవడితో కలిసి యూరప్‌లోనే అత్యంత ఎత్తైన పర్వత శిఖరాన్ని అధిరోహించి అందరినీ ఆశ్చర్యపరిచారు. పట్టుదల ఉంటే ఏ వయసులోనైనా అసాధ్యాన్ని సుసాధ్యం చేయవచ్చని ఆయన చాటిచెప్పారు. విజయవాడకు చెందిన లింగం రవీంద్రరావు (72), ఆయన మనవడు అనురాగ్ పోకూరి (17) కలిసి యూరప్‌లోని మౌంట్ ఎల్‌బ్రస్ వెస్ట్ పీక్‌ను అధిరోహించాలని నిర్ణయించుకున్నారు. 5,642 మీటర్ల (18,510 అడుగుల) ఎత్తు ఉండే ఈ మంచు శిఖరాన్ని ఈ నెల 14వ తేదీన విజయవంతంగా అధిరోహించారు. తాతా-మనవళ్లు కలిసి సాధించిన ఈ సాహస యాత్ర ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అనురాగ్ పోకూరి, ప్రముఖ సినీ నిర్మాత, 'ఈతరం ఫిల్మ్స్' అధినేత పోకూరి బాబూరావుకు కూడా మనవడు కావడం విశేషం. ఏడు పదుల వయసు దాటినప్పటికీ, సరైన ఆరోగ్య సూత్రాలు, మంచి ఆహారం పాటిస్తే ఇలాంటి సాహసాలు చేయడం సాధ్యమేనని రవీంద్రరావు నిరూపించారు.

# తాతయ్య, నాన్నమ్మ కథలు చెబితే పిల్లలకు ఇన్ని ప్రయోజనాలా? సైన్స్ చెబుతున్న 3 విషయాలు

ఇంట్లో తాతాయ్య, నాన్నమ్మలు చెప్పే కథలతో పిల్లలకు ఎన్నో ప్రయోజనాలు

కుటుంబ నేపథ్యం, పెద్దల అనుభవాలు తెలుసుకునే అవకాశం

కొత్త పదాలు, వాక్య నిర్మాణాలు, వివరణలు, సంభాషణలు నేర్చుకునే ఛాన్స్

సామాజిక, భావోద్వేగ నైపుణ్యాలు అభివృద్ధి అవకాశం



తాతయ్య, నాన్నమ్మల దగ్గర కూర్చొని వాళ్ల చిన్ననాటి కథలు వినడం పిల్లలకు ఓ మధురమైన జ్ఞాపకం. కుటుంబంలో జరిగిన సంఘటనలు, తల్లిదండ్రుల చిన్ననాటి అనుభవాలు, కష్టాలను ఎలా ఎదుర్కొన్నారనే విషయాలు పిల్లల ఆలోచనా విధానంపై కూడా ప్రభావం చూపుతాయని పరిశోధనలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా కుటుంబ కథలు పిల్లల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచడం, భాషా నైపుణ్యాలను మెరుగుపరచడం, ఇతరులతో అనుబంధాన్ని బలోపేతం చేయడంలో ఉపయోగపడతాయి.

1. 'నేను ఎవరు?' అనే భావన బలపడుతుంది

పిల్లలు తమ గురించి తెలుసుకునే క్రమంలో కుటుంబ కథలకు కూడా ప్రాధాన్యం ఉంటుంది. కుటుంబంలో జరిగిన విషయాలను పిల్లలకు పెద్దలు చెప్పినప్పుడు తమ కుటుంబ నేపథ్యం, తమ తల్లిదండ్రుల అనుభవాలు, ఎదుర్కొన్న కష్టాల గురించి పిల్లలకు తెలుస్తుంది. ఉదాహరణకు.. 'మీ అమ్మ కూడా చిన్నప్పుడు స్కూల్‌కి వెళ్లడానికి భయపడేది' అని అమ్మమ్మ చెబితే.. తనకే ఎదురవుతున్న సమస్య కాదని పిల్లలకు అర్థమవుతుంది. ఇలాంటి కథలు కష్టాలను ఎదుర్కొనే ధైర్యాన్ని, నేను అనే ఆత్మవిశ్వాసాన్ని పెంచే అవకాశం ఉంటుంది.

2. భాషా నైపుణ్యాలు

కథలు వినేటప్పుడు పిల్లలు కొత్త పదాలు, వాక్య నిర్మాణాలు, వివరణలు, సంభాషణలు వింటారు. ఒక సంఘటన మొదలై.. దాని తర్వాత ఏం జరిగిందో అర్థం చేసుకోవడానికి వారు శ్రద్ధగా వినాలి. ముఖ్యంగా చిన్న పిల్లల్లో కథలను అర్థం చేసుకునే సామర్థ్యానికి పదజాలం, వ్యాకరణ పరిజ్ఞానం కీలకమని పరిశోధనలు సూచిస్తున్నాయి. తాతయ్య, నాన్నమ్మలు చెప్పే భిన్నమైన కథలు పిల్లలకు కొత్త పదాలు, కొత్త అనుభవాలను పరిచయం చేయగలవు.

3. భావోద్వేగాలను అర్థం చేసుకోవడం

తాతయ్య లేదా నాన్నమ్మ ఒకప్పుడు తాము ఎదుర్కొన్న భయం, నిరాశ, సంతోషం లేదా వైఫల్యం గురించి చెప్పినప్పుడు పిల్లలు కేవలం కథ వినడం మాత్రమే చేయరు. 'అప్పుడు మీకు ఎలా అనిపించింది?', 'తర్వాత ఏం చేశారు?' అంటూ ప్రశ్నలు అడుగుతారు. దీంతో ఇతరుల భావాలను అర్థం చేసుకోవడం, తమ అనుభవాలతో పోల్చుకోవడం వంటి సామాజిక, భావోద్వేగ నైపుణ్యాలు అభివృద్ధి చెందుతాయి. తాతయ్య, నాన్నమ్మలతో ఏర్పడే ఆప్యాయమైన అనుబంధం కూడా పిల్లల సామాజిక నైపుణ్యాలకు మేలు చేస్తుందని పరిశోధనలు సూచిస్తున్నాయి.

అసలు కథలో ఉన్న మ్యాజిక్ ఇదే..

తాతయ్య, నాన్నమ్మ కథలు పిల్లలకు పెద్ద జీవిత పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదు. వాళ్లు చిన్నప్పుడు చేసిన అల్లరి, ఎదుర్కొన్న కష్టం, మొదటి ఉద్యోగం, స్కూల్ అనుభవం.. ఇలా ఏ చిన్న జ్ఞాపకమైనా పిల్లలకు విలువైనదే. అందుకే వాళ్లు కథ చెబుతున్నప్పుడు ఫోన్ పక్కన పెట్టి పిల్లలను కాసేపు విననివ్వండి. ఏళ్ల తర్వాత పిల్లల మనసులో నిలిచిపోయేది పెద్దలు చెప్పిన ఉపదేశం కాకపోవచ్చు.. తమ పక్కనే కూర్చొని తాతయ్య, నాన్నమ్మ చెప్పిన ఆ చిన్న కథే కావచ్చు.

# 2026లో సోషల్ మీడియా ఇలా మారిపోతోంది.. మీరు చూస్తున్నదంతా మునుపటిలా ఉండదు!

పర్ఫెక్ట్ కంటే సహజమైన కంటెంట్‌కు ఆదరణ

చిన్న క్రియేటర్లకూ వైరల్ అయ్యే అవకాశం

సోషల్ మీడియాలోనే సమాచారం వెతుకుతున్న యూజర్లు

ఏఐ కంటే హ్యూమన్ టచ్‌కు పెరుగుతున్న విలువ

షాపింగ్ నిర్ణయాలపై సోషల్ మీడియా ప్రభావం



సోషల్ మీడియా ప్రతి ఏడాది కొత్తగా మారుతోంది. ఒకప్పుడు అందమైన ఫొటోలు, ట్రెండింగ్ పాటలు, భారీ ఫాలోయింగ్ ఉన్న సెలబ్రిటీలే ఎక్కువగా కనిపించేవారు. ఇప్పుడు పరిస్థితి క్రమంగా మారుతోంది. సాధారణంగా తీసిన వీడియోలు కూడా వైరల్ అవుతున్నాయి. లక్షలాది మంది ఫాలోవర్లు లేకపోయినా చిన్న క్రియేటర్లు పెద్ద ఆడియన్స్‌ను సంపాదించుకుంటున్నారు. అంతేకాదు.. సోషల్ మీడియా ఇప్పుడు కేవలం టైమ్‌పాస్ కోసం చూసే వేదికగా కాకుండా సమాచారం వెతకడానికి, వస్తువులు కొనడానికి, కొత్త ప్రదేశాలు తెలుసుకోవడానికి కూడా ఉపయోగపడుతోంది. 2026లో సోషల్ మీడియాను మార్చుతున్న ఐదు ముఖ్యమైన ట్రెండ్స్ ఇవే.

రియల్ లైఫ్‌కు ప్రాధాన్యం

ప్రతి ఫొటోను పర్ఫెక్ట్‌గా చూపించాలనే ఆలోచన క్రమంగా తగ్గుతోంది. కొంచెం బ్లర్‌గా ఉన్న ఫొటో, ఒక్క టేక్‌లో తీసిన వీడియో, సహజంగా మాట్లాడిన మాటలు కూడా ఇప్పుడు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. మరీ ఎక్కువగా ప్లాన్ చేసిన కంటెంట్ కంటే నిజ జీవితానికి దగ్గరగా కనిపించే పోస్టులకు ఆదరణ పెరుగుతోంది. క్రియేటర్లు తమ జీవితంలోని చిన్న చిన్న లోపాలను కూడా చూపిస్తున్నారు. అంటే సోషల్ మీడియాలో 'పర్ఫెక్ట్ లైఫ్' కంటే 'రియల్ లైఫ్'కు ప్రాధాన్యం పెరుగుతోంది.

లక్షల ఫాలోవర్లు లేకపోయినా..

గతంలో సోషల్ మీడియాలో గుర్తింపు రావాలంటే భారీ ఫాలోయింగ్ ఉండాలి. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. రికమెండేషన్ ఆధారిత ఫీడ్స్ వల్ల చిన్న క్రియేటర్లు కూడా ఒక్క పోస్టుతో వేలాది మందికి చేరుతున్నారు. ఇప్పటికే ఫేమస్ అయిన వ్యక్తుల కంటే కొత్తగా వచ్చినవారికీ వైరల్ అయ్యే అవకాశం పెరిగింది. కొన్నిసార్లు రోజుల తరబడి కష్టపడి తయారు చేసిన వీడియో కంటే సరదాగా తీసిన చిన్న క్లిప్ ఎక్కువగా వైరల్ అవుతోంది.

సోషల్ మీడియాలోనే సమాధానాలు!

రెస్టారెంట్ ఎలా ఉంది? ఏ హోటల్ బాగుంటుంది? ఏ స్కిన్‌కేర్ ప్రొడక్ట్ కొనాలి? జైపూర్‌లో రెండు రోజుల్లో ఏం చూడాలి? ఇలాంటి ప్రశ్నలకు ఇప్పుడు చాలామంది సోషల్ మీడియాలోనే సమాధానాలు వెతుకుతున్నారు. ముఖ్యంగా వీడియోల ద్వారా నిజమైన అనుభవాలు తెలుసుకోవడం ప్రజలకు ఆసక్తిగా మారింది. ఒక రెస్టారెంట్ పేరు తెలుసుకోవడం మాత్రమే కాదు.. అక్కడి వాతావరణం, ఫుడ్, ధరలు ఎలా ఉన్నాయో కూడా వీడియోల్లో చూసి నిర్ణయం తీసుకుంటున్నారు. దీంతో సోషల్ మీడియా క్రమంగా సెర్చ్ ఇంజిన్‌లా మారుతోంది.

ఏఐ కంటెంట్ పెరిగే కొద్దీ..

ఏఐతో ఫొటోలు, వీడియోలు, క్యాప్షన్లు, స్క్రిప్టులు క్షణాల్లో తయారవుతున్నాయి. దీంతో కంటెంట్ తయారు చేయడం చాలా సులభమైంది. కానీ అందరూ ఒకే రకమైన ఏఐ టూల్స్ ఉపయోగిస్తుండటంతో కేవలం అందంగా కనిపించే కంటెంట్ ప్రేక్షకులను ఎక్కువగా ఆకట్టుకోకపోవచ్చు. వ్యక్తిగత అనుభవం, ప్రత్యేకమైన హాస్యం, సహజమైన మాటతీరు, చిన్న చిన్న పొరపాట్లు కంటెంట్‌కు ప్రత్యేకతను ఇస్తున్నాయి. ఏఐ పోస్టును తయారు చేయగలదు.. కానీ దానిపై ఆసక్తి కలిగించే వ్యక్తిత్వాన్ని మాత్రం ఇవ్వలేదు.

## సోషల్ మీడియా నుంచి షాపింగ్ వరకు..

సోషల్ మీడియాలో చూసిన వస్తువును కొనడం ఇప్పుడు చాలా సాధారణంగా మారుతోంది. ఒకరు వేసుకున్న షూస్ నచ్చితే అవి ఎక్కడ దొరుకుతాయో తెలుసుకుంటున్నారు. ఒక మేకప్ ప్రొడక్ట్ లేదా గ్యాడ్జెట్ ఎలా పనిచేస్తుందో క్రియేటర్ వీడియోలో చూసి కొనుగోలు చేస్తున్నారు. అందుకే క్రియేటర్లు ఇప్పుడు వినోదం అందించడంతో పాటు కొనుగోలు నిర్ణయాలపై కూడా ప్రభావం చూపుతున్నారు. అయితే ప్రతి సిఫార్సు నిజాయతీగా ఉంటుందని భావించకూడదు. వినోదం, ప్రచారం, షాపింగ్.. ఈ మూడింటి మధ్య ఉన్న గీతలు మరింత చెరిగిపోతున్నాయి.

# హాస్పిటల్‌కు వెళుతున్నారా?.. మీరు తాకే ఈ వస్తువులతో తస్మాత్ జాగ్రత్త!

ఆసుపత్రులలో తరచూ తాకే వస్తువులపై సూక్ష్మక్రిములు అధికం

డోర్ హ్యాండిల్స్, కుర్చీలు, పెన్నుల ద్వారా ఇన్ఫెక్షన్ల ప్రమాదం

ఎలివేటర్ బటన్లు, వాటర్ డిస్పెన్సర్లు కూడా క్రిములకు నిలయాలు

ముఖాన్ని తాకకపోవడం, చేతులు శుభ్రం చేసుకోవడం వంటివి తప్పనిసరి

ఆసుపత్రులలో వ్యక్తిగత జాగ్రత్తలతో ముప్పును తగ్గించుకునే వీలు




ఆసుపత్రులు, క్లినిక్‌లలో పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారు. నిరంతరం శుభ్రపరిచే కార్యక్రమాలు జరుగుతున్నప్పటికీ, కొన్ని ప్రదేశాలు, వస్తువులు సూక్ష్మక్రిములకు నిలయాలుగా మారే ప్రమాదం ఉంది. రోగులు, వారి సహాయకులు, సిబ్బంది తరచూ తాకడం వల్ల ఈ వస్తువులపై కంటికి కనిపించని క్రిములు పేరుకుపోతాయి. అందుకే.. వైద్యశాలలకు వెళ్లినప్పుడు కొన్ని విషయాలలో అప్రమత్తంగా ఉండటం చాలా అవసరం. హాస్పిటల్‌లోకి అడుగుపెట్టినప్పటి నుంచి మనం ఎన్నో వస్తువులను తాకుతూ ఉంటాం. ముఖ్యంగా గదుల డోర్ హ్యాండిల్స్, లోపలికి నెట్టే ప్లేట్లను ప్రతి ఒక్కరూ ఉపయోగిస్తారు. అలాగే, వెయిటింగ్ రూమ్‌లోని కుర్చీలు, వాటి హ్యాండిల్స్‌ను ఎంతోమంది పట్టుకుంటారు. కూర్చోవడానికి, లేవడానికి వాటిపై చేతులు ఆనించడం సర్వసాధారణం. రిసెప్షన్ కౌంటర్ల వద్ద చేతులు, ఫోన్లు, పర్సులు, డాక్యుమెంట్లు వంటివి పదేపదే తాకుతూ ఉంటారు. ఇవన్నీ సూక్ష్మక్రిములు ఒకరి నుంచి మరొకరికి వ్యాపించడానికి కారణమవుతాయి. రిజిస్ట్రేషన్ కౌంటర్ల వద్ద అందరూ పంచుకునే పెన్నులు కూడా ఇన్ఫెక్షన్ల వ్యాప్తికి ఒక ముఖ్య కారణం. అదేవిధంగా, లిఫ్ట్‌లలోని బటన్లను వందల మంది వేర్వేరు వ్యక్తులు నొక్కుతారు. వాటిని ఎప్పుడు శుభ్రం చేశారో కూడా తెలియదు. మంచినీటి కోసం ఉపయోగించే వాటర్ కూలర్ ట్యాపులు లేదా డిస్పెన్సర్ బటన్లు కూడా క్రిములకు నిలయాలుగా ఉంటాయి. ఈ మధ్యకాలంలో రిజిస్ట్రేషన్, ఫీడ్‌బ్యాక్ కోసం ఉపయోగిస్తున్న ట్యాబ్లెట్ స్క్రీన్లు, డిజిటల్ పరికరాలను కూడా చాలామంది తాకడం వల్ల ముప్పు పొంచి ఉంది. వీటన్నిటితో పాటు బాత్‌రూమ్ డోర్ హ్యాండిల్స్, ట్యాపుల విషయంలో మరింత శ్రద్ధ అవసరం. అయితే, ఈ ముప్పు నుంచి మనల్ని మనం కాపాడుకోవడానికి కొన్ని సులభమైన మార్గాలున్నాయి. వీలైనంత వరకు డోర్లను మోచేతితో తెరవడం, వస్తువులను తాకాల్సి వస్తే టిష్యూ పేపర్ వాడటం మంచిది. ముఖ్యంగా హాస్పిటల్ ప్రాంగణంలో ఉన్నప్పుడు చేతులను పదేపదే ముఖం, ముక్కు, కళ్ల దగ్గరకు తీసుకువెళ్లకూడదు. పని పూర్తికాగానే చేతులను శానిటైజర్‌తో లేదా సబ్బుతో శుభ్రం చేసుకోవడం తప్పనిసరి. ఈ చిన్నపాటి జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా ఆసుపత్రులలో ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా మనల్ని మనం కాపాడుకోవచ్చు.

# అందానికి అదృష్టం తోడైతే ఇలాగే ఉంటుంది మరి!



**'మిరాయ్'తో మెప్పించిన రితికా**

**బలమైన కథ కోసమే తీసుకున్న గ్యాప్**

**'కొరియన్ కనకరాజు'తో భారీ హిట్**

**మరిన్ని అవకాశాలతో దూసుకుపోయే ఛాన్స్**

ఒకప్పుడు మీనా .. రంభ .. నగ్మా వంటి బొద్దుగా ఉన్న బ్యూటీలు తెలుగు తెరను ఒక ఊపు ఊపేశారు. స్టార్ హీరోలతో కలిసి వరుస విజయాలను అందుకుంటూ, తమ కెరియర్ ను పరుగులు తీయించారు. అలా కాస్త బొద్దుగా కనిపిస్తూ .. క్యూట్ ఎక్స్ ప్రెషన్స్ తో ఈ మధ్య కాలంలో యూత్ ను ఆకట్టుకున్న బ్యూటీగా రితికా నాయక్ కనిపిస్తుంది. 'మిరాయ్' సినిమాలో ఈ సుందరిని చూసిన కుర్రాళ్లు, థియేటర్స్ దగ్గరే మనసులు పోగొట్టుకున్నారు. ఈ ముద్దుగుమ్మ నెలకో సినిమా చేస్తే బాగుండునే అనుకున్నారు. కానీ 'మిరాయ్' మాదిరిగానే తనకి బాగా నచ్చే కంటెంట్ కోసం రితికా ఎదురుచూస్తూ వచ్చిందనే విషయం, 'కొరియన్ కనకరాజు' రిలీజ్ తరువాతనే అర్థమవుతోంది. రీసెంటుగా విడుదలైన ఈ సినిమా, అనూహ్యమైన రెస్పాన్స్ ను అందుకుంది. కొంత కాలంగా అసంతృప్తిగా ఉన్న వరుణ్ తేజ్ కి ఈ సినిమా ఫలితం ఊరటను ఇచ్చింది .. కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది.



ఈ సినిమాలోను నటన పరంగా .. గ్లామర్ పరంగా రితికా మంచి మార్కులు కొట్టేసింది. అందానికి అదృష్టం తోడైతే ఇలాగే ఉంటుందని అనిపించింది. కొంత కాలంగా టాలీవుడ్ లో హీరోయిన్స్ వైపు నుంచి సందడి తగ్గిందనే చెప్పాలి. ఒకటి రెండు సినిమాలు చేసుకుపోతున్నారే తప్ప, నిలకడగా ఎవరూ సక్సెస్ లు సాధించలేకపోతున్నారు. టాప్ త్రీ .. టాప్ 5 అంటూ గతంలో మాదిరిగా ఒక జాబితా చూసుకుంటే, ఎవరూ కనిపించని ఒక గందరగోళం ఉంది. అలాంటి పరిస్థితుల్లో మరో భారీ హిట్ ను అందుకున్న రితికా, మరిన్ని అవకాశాలతో బిజీ అవుతుందేమో చూడాలి.



# ప్రళయ్.. ధురంధర్ తర్వాత రణ్‌వీర్ సింగ్ కొత్త ప్రాజెక్టు ఇదే..



## సెట్స్‌పైకి భారీ సర్వైవల్ థ్రిల్లర్

**'ప్రళయ్' అనే కొత్త సినిమా షూటింగ్‌ను ప్రారంభించిన రణ్‌వీర్ సింగ్**

**ముంబై నేపథ్యంలో భారీ స్థాయిలో పోస్ట్-అపోకలిప్టిక్ సర్వైవల్ థ్రిల్లర్**

**'స్కామ్ 1992' ఫేమ్ జై మెహతా దర్శకత్వం, కీలక పాత్రలో కళ్యాణి ప్రియదర్శన్**

**సుమారు రూ.300 కోట్ల బడ్జెట్‌తో బిర్లా, హన్సల్ మెహతా, రణ్‌వీర్ సంయుక్త నిర్మాణం**

**'ధురంధర్' సిరీస్ బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత రణ్‌వీర్ నటిస్తున్న చిత్రం**

భారత సినీ చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన 'ధురంధర్: ది రివెంజ్' తర్వాత బాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ రణ్‌వీర్ సింగ్ తన తదుపరి భారీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించారు. 'ప్రళయ్' పేరుతో తెరకెక్కుతున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రం షూటింగ్ ఆదివారం ముంబైలో ప్రారంభమైంది. పోస్ట్-అపోకలిప్టిక్ సర్వైవల్ థ్రిల్లర్‌గా రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణను ముంబై పరిసర ప్రాంతాల్లోని లైవ్ లొకేషన్లలో నిర్వహిస్తున్నారు. 'స్కామ్ 1992: ది హర్షద్ మెహతా స్టోరీ', 'లూటేరే' వంటి విమర్శకుల ప్రశంసలు పొందిన సిరీస్‌లకు దర్శకత్వం వహించిన జై మెహతా ఈ చిత్రానికి దర్శకుడు. ప్రముఖ దర్శకుడు హన్సల్ మెహతా కుమారుడైన జై, చాలాకాలంగా ఈ కథపై పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ఈ చిత్రంలో రణ్‌వీర్ సింగ్‌కు జోడీగా కాకుండా, ఓ కీలక పాత్రలో 'లోకా' ఫేమ్, మలయాళ నటి కల్యాణి ప్రియదర్శన్ నటిస్తున్నారు. కుప్పకూలుతున్న ప్రపంచంలో మనుగడ, ధైర్యం, విలువైన వాటి కోసం సాగే పోరాటమే ఈ చిత్ర కథాంశం. సుమారు రూ.300 కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నట్లు సమాచారం. భారతదేశంలో ఇంత భారీ స్థాయిలో ఇలాంటి కథాంశంతో సినిమా రావడం ఇదే తొలిసారని దర్శకుడు హన్సల్ మెహతా పేర్కొన్నారు. రణ్‌వీర్ సింగ్ ఈ ప్రాజెక్ట్‌పై చూపిన ఆసక్తి, నిబద్ధత వల్లే ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు. ఈ చిత్రాన్ని ప్రముఖ పారిశ్రామికవేత్త అనన్య బిర్లాకు చెందిన బిర్లా స్టూడియోస్, హన్సల్ మెహతా-సాహిల్ సైగల్‌కు చెందిన ట్రూ స్టోరీ ఫిలింస్, రణ్‌వీర్ సింగ్ సొంత నిర్మాణ సంస్థ మా కసమ్ ఫిలింస్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. జై మెహతా, విశాల్ కపూర్ కలిసి రాసిన ఈ ఒరిజినల్ కథపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రస్తుతం చిత్రీకరణ




# పవర్ స్టార్ 'OG2' పై బిగ్ అప్‌డేట్..

**ఏర్పాట్లు పూర్తి కాగానే రెగ్యులర్ అప్‌డేట్స్!**



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులకు పండుగలాంటి వార్త బయటకు వచ్చింది. టాలీవుడ్‌లో ఎంతోమంది ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'దే కాల్ హిమ్ 'OG' సీక్వెల్ ''OG 2'పై ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాను ఊపేస్తోంది. ఇక పవన్ కల్యాణ్ ఈ ప్రాజెక్ట్ కోసం డేట్స్ కేటాయించినట్లు వార్తలు వస్తుండటంతో అభిమానుల ఆనందానికి అవధులు లేవు. ప్రాజెక్ట్‌కి సంబంధించిన కొన్ని ముఖ్యమైన పనులు పూర్తయిన వెంటనే వరుస అప్‌డేట్స్ ఇచ్చేందుకు చిత్రబృందం సమాయత్తమవుతోంది. ఆ విశేషాలు చూద్దాం.. ~ాశ్రీంశీ =ముఃం - రామ్ చరణ్ తర్వాత బుచ్చిబాబు కథ ఎవరికి? హీరోల లిస్ట్‌లో ఎవరెవరు ఉన్నారంటే? డేట్స్ ఇచ్చేసిన పవన్ కల్యాణ్: దర్శకుడు సుజీత్ రూపొందించిన ''OG' ప్రపంచంలో పవన్ కల్యాణ్ 'ఓజస్ గంభీర' అలియాస్ ''OG'గా చూపించిన స్టైల్, పవర్‌ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ అభిమానులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇక ఇప్పుడు పార్ట్ 2 కోసం పవన్ కల్యాణ్ డేట్స్ కేటాయించారని తెలుస్తుండటంతో షూటింగ్ పనులు త్వరలోనే ఊపందుకోనున్నాయి. మేకర్స్ ప్రాథమిక ఏర్పాట్లలో నిమగ్నమై ఉన్నారు. సెప్టెంబర్ 2న బర్త్‌డే స్పెషల్ ప్రోమో?: ఇప్పటికే ఫిల్మ్ నగర్‌లో వినిపిస్తున్న సమాచారం ప్రకారం.. ''OG 2' కోసం ఒక ప్రత్యేకమైన యానిమేషన్ ప్రోమోను సిద్ధం చేయాలని చిత్రయూనిట్ ప్లాన్ చేస్తోంది. ఇక పవన్ కల్యాణ్ పుట్టినరోజైన సెప్టెంబర్ 2న ఈ స్పెషల్ ప్రోమోను విడుదల చేసే ఆలోచనలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ప్రస్తుతం సినిమాకు సంబంధించి కొన్ని కీలకమైన ప్రీ-ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇవి పూర్తి కాగానే అభిమానుల కోసం రెగ్యులర్ అప్‌డేట్స్ ఇవ్వడం ప్రారంభించాలని ప్రొడక్షన్ టీమ్ భావిస్తోంది. ఇక పవన్ క్యారెక్టరైజేషన్, యాక్షన్ ఎపిసోడ్స్ ఈ సీక్వెల్‌లో మరింత పవర్‌ఫుల్‌గా ఉండబోతున్నట్లు టాక్. మరింత వినూత్నంగా సుజీత్ మేకింగ్: మొదటి భాగంలో పవన్ కల్యాణ్‌ను ఒక రేంజ్‌లో చూపించిన సుజీత్, ''OG 2'ని అంతకుమించి తీర్చిదిద్దేందుకు పక్కా స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారు. ఇక యాక్షన్, ఎమోషన్ కలగలిపి గ్లోబల్ స్థాయిలో ఈ చిత్రాన్ని తెరకెక్కించేందుకు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. పవర్ స్టార్ అభిమానులకు ''OG 2' ఒక గ్రాండ్ విజువల్ ట్రీట్‌లా ఉండబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదు. పవన్ కల్యాణ్ గ్రాండ్ ఎంట్రీ, సుజీత్ విజన్ కలగలిసి థియేటర్లలో ఏ స్థాయి సంచలనం సృష్టిస్తాయో వేచి చూడాలి.

# 'స్పిరిట్' లో ప్రభాస్ ఇంట్రోపై భారీ హైప్.. వంగా కొత్త ప్లాన్ ఇదేనా?



: టాలీవుడ్ రెబల్ స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో వస్తున్న 'స్పిరిట్' సినిమాపై అంచనాలు ఆకాశాన్ని తాకుతున్నాయి. పాన్-ఇండియా స్థాయిలో హైప్ వున్నా మూవీస్ స్పిరిట్ కూడా ఒకటి. ఇందులో ప్రభాస్ ఒక శక్తివంతమైన పోలీస్ ఆఫీసర్‌గా కనిపిస్తున్నారు. ముఖ్యంగా ఇందులో ఆయన పాత్రను ఎలా పరిచయం చేయబోతున్నారనే దానిపై రోజుకో ఆసక్తికరమైన వార్త బయటకు వస్తూ, అభిమానుల్లో క్యూరియాసిటీని రెట్టింపు చేస్తోంది. సెంట్రల్ జైల్లో అసలైన విధ్వంసం: తాజా సమాచారం ప్రకారం, 'స్పిరిట్' సినిమా ఒక సెంట్రల్ జైలు వాతావరణంలో ప్రారంభమవుతుందట. జైల్లో ఉన్నట్టుండి పెద్ద గందరగోళం చెలరేగడం, నేరస్థులు నియంత్రణ కోల్పోవడం, అక్కడున్న పోలీసులు కూడా ఆ పరిస్థితిని అదుపు చేయలేక చేతులెత్తేయడం వంటి సన్నివేశంతో కథ మొదలవుతుంది. ఇక ఈ రచ్చ జరుగుతున్న సమయంలోనే ప్రభాస్ క్యారెక్టర్ ఎంట్రీకి వేదిక సిద్ధమవుతుందని తెలుస్తోంది. భయంతో వణికించే పేరు: అయితే ఈ సీన్‌లో ప్రభాస్‌ను వెంటనే చూపించకుండా, అక్కడి నేరస్థుల భయం ద్వారా ఆయన పవర్‌ను చూపిస్తారట. ఆ పోలీస్ ఆఫీసర్ పేరు వినగానే ఖైదీల ముఖాల్లో స్పష్టమైన భయం కనిపిస్తుందట. ఇక ఎటువంటి డిజైన్డ్ ఫైట్స్ లేదా భారీ డైలాగులు లేకుండా, కేవలం ఆయన పేరుతోనే ఆ పాత్ర ఎంత ప్రమాదకరమైనదో దర్శకుడు సందీప్ వంగా చాలా పవర్‌ఫుల్‌గా ఎస్టాబ్లిష్ చేయబోతున్నారట. పాత హిందీ పాటతో వినూత్నంగా ఇంట్రో: ప్రభాస్ ఎంట్రీ ఎంతో సైలెంట్‌గా, సైకోటిక్ రేంజ్‌లో ఉండబోతోందని టాక్. ఖాకీ యూనిఫామ్‌లో ఉన్న ప్రభాస్ చాలా ప్రశాంతంగా, పాత హిందీ పాటలు వింటూ కేజువల్‌గా జైల్లోకి అడుగుపెడతారట. ఇక చుట్టూ ఉన్న నేరస్థులు భయంతో వణుకుతుంటే, ప్రభాస్ మాత్రం క్లాసిక్ సాంగ్ వింటూ కూల్‌గా కనిపించే ఈ కాంట్రాస్ట్ షాట్ సినిమాలోనే అతిపెద్ద హైలైట్‌గా నిలుస్తుందని అంటున్నారు.




# మంత మరో స్టార్ కి నో చెప్పిందా?



టాలీవుడ్ - కోలీవుడ్ పరిశ్రమల్లో తనకంటూ ప్రత్యేకమైన స్థానాన్ని ఏర్పరచుకున్న స్టార్ హీరోయిన్ సమంత గురించి ప్రస్తుతం ఫిల్మ్ నగర్ సర్కిల్స్‌లో ఓ వార్త చర్చనీయాంశమవుతోంది. అగ్ర నిర్మాణ సంస్థ నిర్మిస్తున్న ఓ ప్రతిష్ఠాత్మక చిత్రంలో నటించే అవకాశాన్ని సామ్ సున్నితంగా తిరస్కరించినట్లు తెలుస్తోంది. టాలీవుడ్ కు చెందిన ఓ స్టార్ హీరో సరసన నటించాల్సిన ఈ భారీ ప్రాజెక్ట్‌కు సమంత నో చెప్పడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. హీరోల లిస్ట్‌లో ఎవరెవరు ఉన్నారంటే? విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఈ ప్రాజెక్ట్ ఇప్పుడే పట్టాలెక్కేది కాదని, సరిగ్గా ఏడాది తర్వాత ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. సుదీర్ఘ కాలం పాటు సెట్స్‌లో ఉండాల్సిన ఈ ప్రాజెక్ట్ షెడ్యూల్స్ ... భవిష్యత్ ప్రణాళికలు తన ప్రస్తుత వ్యక్తిగత, వృత్తిపరమైన ఆలోచనలకు సరిపడకపోవడంతోనే సమంత ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ భారీ బడ్జెట్ చిత్రానికి సామ్ డేట్స్ కేటాయించలేనని స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా సమంత సినిమాల ఎంపికలో ఆచితూచి వ్యవహరిస్తున్న సంగతి తెలిసిందే. గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా నటనకు ఆస్కారం ఉన్న బలమైన పాత్రలను మాత్రమే ఎంచుకుంటున్నారు. అలాగే సమంత ఆరోగ్యం, మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యతనిస్తూ ప్రాజెక్ట్‌లను అంగీకరిస్తున్నారు. ఏడాది తర్వాత ప్రారంభమయ్యే ఈ ప్రాజెక్ట్ కోసం ఇప్పుడే కమిట్ అయితే ఇతర ప్రణాళికలకు ఆటంకం ఏర్పడుతుందనే ఉద్దేశంతోనే సమంత ఈ ఆఫర్‌ను వదులుకుంటుంది అన్నది మరో వెర్షన్. మరోవైపు అగ్ర నిర్మాణ సంస్థ - స్టార్ హీరో సినిమా కావడంతో సమంత ఈ ఆఫర్‌ను తిరస్కరించడం పలువురిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. సాధారణంగా ఇలాంటి పెద్ద ప్రాజెక్ట్‌లను నటీనటులు వదులుకోవడానికి సాహసించరు. కానీ సమంత మాత్రం తాను తీసుకునే నిర్ణయాలపై ఎంతో స్పష్టతతో ఉంటానని మరోసారి నిరూపించారు. కథలో కొత్తదనం .. పాత్ర ప్రాధాన్యతను బట్టే అడుగులు వేస్తున్నారని ఈ ఘటన ద్వారా స్పష్టమవుతోంది. ప్రస్తుతం సమంత దృష్టిని వెబ్ సిరీస్‌లు, పాన్-ఇండియా ప్రాజెక్ట్‌లు , సొంత ప్రొడక్షన్ వెంచర్లపై ఎక్కువగా కేంద్రీకరిస్తున్నారు. సినిమాల ఎంపికలో సామ్ అనుసరిస్తున్న సెలెక్టివ్ అప్రోచ్ ఆమె కెరీర్‌ను మరింత భిన్నమైన మార్గంలో నడిపిస్తోంది. భారీ ఆఫర్లను సైతం వ్యక్తిగత ప్రాధాన్యతల కోసం పక్కన పెట్టే సమంత తెగింపు ఇండస్ట్రీలో ప్రత్యేక చర్చకు దారితీస్తోంది.



# నాకు అండగా ఆ ఇద్దరు హీరోలు

**తన కష్టకాలంలో ఇద్దరు హీరోలు అండగా నిలుస్తారన్న అనుపమ**

**బాధలో ఉన్నప్పుడు దుల్కర్ సల్మాన్ నుంచి మెసేజ్ వస్తుందని వెల్లడి**

**దుల్కర్ తర్వాత రామ్ పోతినేనిని ఎక్కువగా విశ్వసిస్తానని స్పష్టం**

**మాజీ ప్రియుడి నుంచి ఎదుర్కొన్న మానసిక వేధింపుల గురించి ప్రస్తావన**

**దుల్కర్‌తో కలిసి గతంలో మలయాళ చిత్రంలో నటించిన అనుపమ**



ప్రముఖ నటి అనుపమ పరమేశ్వరన్ తన సినీ జీవితంలో తనకు అండగా నిలిచే ఇద్దరు హీరోల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, తాను మనసు బాగోలేనప్పుడు, కష్టకాలంలో ఉన్నప్పుడు తనను ఓదార్చే స్నేహితులు ఇండస్ట్రీలో ఉన్నారని తెలిపారు. వారిలో మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్, టాలీవుడ్ హీరో రామ్ పోతినేని ఉన్నారని వెల్లడించారు. తాను బాధలో ఉన్నప్పుడు గుర్తుకొచ్చే మొదటి పేరు దుల్కర్ సల్మాన్‌దేనని అనుపమ అన్నారు. "నేను ఎప్పుడు డల్‌గా ఉన్నా, దుల్కర్ నుంచి నాకు ఒక మెసేజ్ వస్తుంది. నేను బాధలో ఉన్న విషయం ఆయనకు ఎలా తెలుస్తుందో అని ఆశ్చర్యపోతాను. ఆయనతో కాసేపు మాట్లాడితే నా బాధ అంతా మాయమైపోతుంది" అని ఆమె వివరించారు. దుల్కర్ తర్వాత, తాను ఎక్కువగా విశ్వసించే మరో వ్యక్తి టాలీవుడ్ హీరో రామ్ అని అనుపమ తెలిపారు. వీరిద్దరితో ఉన్న స్నేహబంధం తనకెంతో విలువైందని ఆమె పేర్కొన్నారు. గతంలో అనుపమ, దుల్కర్ కలిసి మలయాళ చిత్రం 'జోమోంటే సువిశేషంగళ్'లో నటించిన విషయం తెలిసిందే. ఇదే సందర్భంగా, తన గత ప్రేమ సంబంధంలో ఎదుర్కొన్న మానసిక వేధింపుల (నార్సిసిస్టిక్ అబ్యూజ్) గురించి కూడా ఆమె ప్రస్తావించారు. అలాంటి వ్యక్తులు ఇతరులను ఎప్పుడూ తమ నియంత్రణలో ఉంచుకోవాలని ప్రయత్నిస్తారని, ఇది చాలా నిశ్శబ్దంగా జరిగే వేధింపు అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499